ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

## ఆదివారం, డిసెంబర్ 30, 2001

**11శా. స. VI స. వాల్యూం -- IV నంబరు --4**

**శకసంవత్సరము - 1923, పుష్యం -9**

***SUNDAY, THE 30th DECEMBER, 2001***

11 L.A. VI S. VOL-- IV No.4

**9 - PAUSH , 1923 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT

PUBLIC GARDENS

HYDERABAD

**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ సి. ముత్యంరెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-----

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( ఆరవ సమావేశము : పదవరోజు )**
**ఆదివారము, డిసెంబర్ 30, 2001**
**సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

**విషయ సూచిక**


1. సంతాప ప్రతిపాదన

శాసన సభ్యులు శ్రీ జి. రాగ్యానాయక్ మృతి పట్ల సంతాపము

2. ప్రకటన

ఉపసభాపతి ఎన్నిక గురించి

----------

## సంతాపతీర్మాన ప్రతిపాదన

## శాసన సభ్యులు శ్రీ జి. రాగ్యానాయక్ మృతి పట్ల

MADAM SPEAKER: The Leader of the House will move the Condolence Motion on the demise of Sri D. Raghya Naik.

SRI N. CHANDRABABU NAIDU: Madam, I beg to move:

"That this House places on record its deep sense of sorrow on the demise of Sri D.Raghya Naik, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

MADAM SPEAKER: Motion moved.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, మనం ఎవరమూ కూడా ఊహించుకుని ఉండము. నిన్న మధ్యాహ్నం వరకూ ఇదే హౌస్‌లో అందరమూ ఉన్నాము. అదే మాదిరిగా మనం ఎవరం ఊహించుకోని విధంగా నిన్నటివరకు మనతో ఉన్నటువంటి రాగ్యానాయక్ ఈ రోజు మనతో లేని పరిస్థితి వచ్చింది. ఇవన్నీ చూస్తుంటే ఎంతో బాధాకరం. హృదయం కదిలించే పరిస్థితి. రాగ్యానాయక్ నల్గొండ జిల్లా దేవరకొండ అసెంబ్లీ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ, కాంగ్రెస్ శాసన సభ్యుడుగా ఉన్నారు. నిన్న నక్సలైట్లు అత్యంత దారుణంగా ఆయనను హతమార్చడం చాలా బాధాకరమైన విషయం. అంతే కాకుండా ఈ సంఘటన ఒకసారి చూస్తే ఇక్కడ ఉండే శాసన సభ్యులకు కాని, ఎమ్‌పిపి లకు కాని, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు ఎవరికైనా రక్షణ ఉంటుందా అని ప్రతి ఒక్కరికీ అనుమానం వచ్చే పరిస్థితి. మనం అందరం కూడా మన జీవితాల్లో ప్రజలకు శాంతిభద్రతలు అందించాలనుకునే పరిస్థితిలో ఈ రోజు మనకు కూడా సెక్యూరిటీ లేని పరిస్థితి వచ్చింది. ఈ రోజు నక్సలైట్ల చర్య చూస్తే చాలా బాధాకరం. అంతే కాకుండా ఇది ఒక అన్యాయం, అమానుషం, దారుణం అని కూడా తెలియజేసుకుంటున్నాను. ఈ అసెంబ్లీలో మనం అందరమూ చూస్తున్నాము, రాగ్యానాయక్ గారు ఎప్పుడూ వివాదాలకు పోలేదు, చాలా పెద్ద మనిషి , సౌమ్యుడు, నిరాడంబర వ్యక్తి. అంతే కాకుండా గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తి. గిరిజనుడిగా పుట్టి ఆయన అంచలంచెలుగా రాజకీయాలలో ఎదిగి ఎమ్‌ఎల్‌ఏ అయ్యారు.

వారు దామంచర్ల మండలం రాళ్లవాగు తండాలో జన్మించి, బిఎస్‌సి వరకు చదివారు. ఆయనకు అయిదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 1970 లో కాంగ్రెస్‌లో చేరి 1997 నుంచి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు. 1999 లో దేవరకొండ నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎమ్‌ఎల్‌ఏగా గెలిచారు. అంతకు ముందు 1981 లో కొండప్రోలు గ్రామ సర్పంచ్‌గా పని చేశారు. 1981-86 వరకు మిర్యాలగూడ సమితి అధ్యక్షుడిగా పని చేశారు. 1992-94 వరకు దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పని చేశారు. అదే విధంగా సర్పంచ్ నుంచి వారు జీవితాన్ని ప్రారంభించి ప్రజాప్రతినిధిగా పార్టీలో ఉంటూ అంచెలంచెలుగా ఎదిగారు. ఈ రోజు ఎమ్‌ఎల్‌ఏగా ఉన్నారు.

రాగ్యానాయక్ గారు ప్రాతినిధ్యం వహిస్తున్న దేవరకొండ ప్రాంతం తీవ్రవాదానికి గురి అయింది. అందుకోసం ఆయన రక్షణ కోసం ప్రభుత్వం వారికి నలుగురు గన్‌మ్యాన్‌లను ఇచ్చింది. గన్‌మ్యాన్‌లకు 9 ఎమ్‌ఎమ్ స్టెన్, కార్బైన్స్ కూడా ఇవ్వడం జరిగింది. ఆయన ఎక్కడకు వెళ్లినా ఎట్ ఎ టైమ్ ముగ్గురు గన్‌మ్యాన్‌లను పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఆ విధంగా గన్‌మ్యాన్‌లను ఇవ్వడం జరిగింది. ఇటీవల ఎమ్‌పిటిసి, జడ్‌పిసిల ఎన్నికల సందర్భంగా మారుమూల ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఇబ్బంది వస్తుందని అదనంగా ఒక గన్‌మ్యాన్‌ను ఇచ్చారు. ఎన్నిసార్లు మాట్లాడుకున్నా ఎంత అప్రమత్తంగా ఉండాలనుకున్నా ఒకోసారి ఈ మాదిరిగా ఇబ్బందులు వస్తాయి. నిన్న ఆద్రాబాద్ మండలంలో మద్దిమడుగులో ఆంజనేయస్వామి దేవాలయం ఉంటే అక్కడ పూజ చేయడం కోసం ఆయన భార్యతో, బంధువులతో కలసి ప్రైవేట్ వెహికల్ టాటా సుమో తీసుకుని బయలుదేరారు. ఒక గన్‌మ్యాన్ సురేందర్‌ను తీసుకు వెళ్లడం జరిగింది. ఈ యొక్క జాతర కూడా ప్రతి సంవత్సరం మూడు రోజులు జరుగుతుంది. అక్కడకు ఒంగోలు, గుంటూరు, మహబూబ్‌నగర్, గుంటూరు, నల్గొండ జిల్లాల నుంచి 10 వేల మంది వరకు అక్కడకు వచ్చే పరిస్థితి ఉంది. అందులో కూడా శనివారం నిన్న కడపటి రోజు. ఆ విధంగా రాగ్యానాయక్ గారు భార్య భారతి, దేవరకొండ జడ్‌పిటిసి బాబూనాయక్, పి.ఎస్. గిరి, శేఖర్, మల్లేపల్లి జడ్‌పిటి మాధవ రెడ్డి ఇంకా ఇతరులతో కలసి వెళ్లారు. ఇంకో టాటా సుమోలో ఎమ్‌పిపి సబిత, భర్త సుక్కు వెళ్లారు. ఆయన మొన్న తెల్లవారు జామున మూడు గంటలకు మిర్యాలగూడ నుంచి బయలుదేరి 9 గంటలకు దేవాలయానికి చేరి పూజలు నిర్వహించారు. అదే మాదిరిగా ఈ సంఘటన జరిగే ముందు ఒంటి గంట సమయంలో స్థానిక విలేఖరులతో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టిన తరువాత అక్కడ చిన్న హోటల్‌లో భోజనానికి లోపలకు వెళ్లారు. ఆ సమయంలో 5 మంది నకలైట్లుగా అనుమానితులు రావడం, వచ్చిన వెంటనే బయట ఉన్న ఆయన గన్‌మ్యాన్ పైన దాడి చేసి వారి వద్ద ఉన్న స్టెన్‌గన్ లాక్కున్నారు. ఆ పైన అక్కడ నుంచి గట్టిగా అరుస్తూ ఇక్కడ ఎమ్‌ఎల్‌ఏ ఎవరూ అని గట్టిగా

అరెస్టే, రాగ్యానాయక్ అయితే ఆయన ఊహించి ఉండరు ఇలాంటిది జరుగుతుందని, అందుకని ఆయన బయటకు వచ్చి నేనే ఎమ్ ఎల్ ఏ ని ఏమిటి అన్నారు. ఇమీడియటగా ఏమాత్రం ఆలోచించకుండా అక్కడికక్కడ షూట్ చేశారు అని కూడా మీకు తెలియ జేసుకుంటున్నాను. ఇది ఎంత బాధాకరం అంటే నిన్నటి వరకూ చూసిన వ్యక్తిని ఈ రోజు చూడలేకపోతున్నాము. చాలా దారుణం, చాలా బాధాకరం అని తెలియజేసుకుంటున్నాను.

నేను ఎన్నోసార్లు రాగ్యానాయక్ గారితో మాట్లాడినప్పుడు ఎప్పుడు ఆయన మాట్లాడినా గిరిజనుల శ్రేయస్సు కోసం దేవర కొండ బ్యాక్వర్డ్ కాన్స్టిట్యుయన్సీ, దీనిని అభివృద్ధి చేయాలి కృష్ణా వాటర్ రావాలి అని ఎన్నో సందర్భాలలో నా దృష్టికి తెచ్చారు. ఇలాంటి వ్యక్తికి ఈ రోజు ఈ విధంగా జరిగింది. అదే మాదిరిగా ఈరోజున మనం అందరం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఈ రోజు చూస్తే మంచి మంచి వ్యక్తులను, ఒక గిరిజన శాసన సభ్యుని కాని, లేకపోతే వెనుకబడిన వర్గాల వారిని కాని, ప్రజాప్రతినిధులను కాని అదే మాదిరిగా బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన వ్యక్తులను చంపితే ఎక్స్ట్రీమిస్టులకు ఏమి వస్తుందొ నాకు అర్థం కావడం లేదు. దీనిని బట్టి చూస్తే తీవ్రవాదుల సిద్ధాంతం అర్థం కావడం లేదు. తీవ్ర వాదులు మాట్లాడుతున్నారు. పేదల కోసం పోరాడుతున్నాము, ప్రజల సమస్యల కోసం పోరాడుతున్నాము అని చెబుతున్న వారు ఈ రోజు ఇలాంటి సంఘటనలు చేస్తున్నారు. ఎవరి కోసం పోరాడుతున్నారో మనం అందరం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. ఇటీవల ఒక ట్రెండ్ చూశాము. రాష్ట్రం మొత్తం మీద ముగ్గురు, నలుగురు యాక్షన్ కమిటీ పెట్టడం, ఆ యాక్షన్ కమిటీ వెళ్లి జడ్పిటిసిలను, ఎమ్పిపి లను కాని లేకపోతే నిన్న జరిగిన ఎమ్ఎల్ఏను కాని ఆ వ్యక్తి ఎవరో కూడా తెలియకుండా అక్కడకు వెళ్లి మీరు జడ్పిటిసినా, ఎమ్పిపి నా అని అడగడం నేనే అని చెప్పగానే ఏమాత్రం ఆలోచించకుండా అప్పటికప్పుడు షూట్ చేయడం చేస్తున్నారు. ఆ విధంగా చాలా మందిని చంపుతున్నారు. మనం అందరమూ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజు రాష్ట్రంలో చూస్తే ఒకటి, రెండు కాదు. చాలా సంఘటనలు జరిగాయి. ఆ విధంగా రాష్ట్రంలో మనం చూస్తే ఆగస్టు 8, 1990 లో కర్షక పరిషత్తు మాజీ ఛైర్మన్ దుగ్గిరాల వెంకట్రావును చంపారు. ఆయన కూడా మీ అందరికీ తెలుసు. చాలా పెద్ద మనిషి, అలాంటి పెద్ద మనిషిని అతి దారుణంగా ఆ రోజు చంపారు. డిసెంబరు 6 న 1991 లో హయగ్రీవాచారి గారిని ఆయన వయసు మనకు తెలుసు. అంత పెద్ద మనిషిని ఆ వయసులో అతి దారుణంగా పొట్టన పెట్టుకున్నారు. 1.12.1997 లో మాగుంట సుబ్బరామి రెడ్డిని ఆయన వ్యాపారం చేసుకుంటూ రాజకీయాలలోకి వచ్చి , ఇన్ని సంవత్సరాలు డబ్బు సంపాదించాము, కనీసం ఇప్పుడైనా ప్రజలకు సేవ చేద్దాము అని వస్తే ఆయనను దారుణంగా ఆయన ఇంటిలో పొట్టన పెట్టుకున్నారు. నిజామాబాదులో 25.1.1998 లో మాజీ ఎమ్ఎల్ఏ కిషన్ రెడ్డిని చంపారు. 10.7.98 న ఆదిలాబాదులో డిసిసిబి ఛైర్మన్ రమేష్రెడ్డి చాలా యువకుడు అతి దారుణంగా అతని ఇంటిలొ పొట్టన పెట్టుకున్నారు. 16.12.98 లో కడియం నారాయణ రెడ్డి ఆయనను కుడా ఆదిలాబాదు జిల్లాలో అతి దారుణంగా చంపారు. 13.4.99 న మాజీ స్పీకర్ శ్రీపాదరావు గారిని చంపారు. ఆయన అందరికీ తెలుసు. అజాత శత్రువుగా ఉంటూ, స్పీకర్గా ఉండి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి. ఆయన ఇది ఎన్నోసార్లు చెబుతూ ఈ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేసిన వ్యక్తి ఆయనను అతి దారుణంగా చంపారు. 11.8.99 న బుడ్డా వెంగళ రెడ్డిని ఆత్మకూరులో అతి దారుణంగా చంపారు. సెప్టెంబరు 15, 1999 న పి. పురుషోత్తమ రావు, సిరిపూర్ ఎమ్ఎల్ఏను చంపారు. ఆయన అయితే చాలావరకు ఎన్నికలలో కాంటెస్ట్ చేసే సమయంలో ఆఫీసు అవన్నీ చూస్తే ఎప్పుడూ ప్రజలతో సన్నిహితంగా ఉంటూ, ప్రజల కోసం పని చేస్తుంటే అదే ఆఫీసులో పొట్టన పెట్టుకున్నారు. 7.3.2000 లో మాధవ రెడ్డిని. మాధవ రెడ్డి గారు ఆయన చేసిన పని ఏమి తప్పో నాకు అర్థం కాదు. ఆయన హోం మినిస్టర్గా ఈ రాష్ట్రంలో ప్రజలు శాంతిభద్రతలతో ఉండాలని, ప్రజల ఆస్థులను కాపాడాలని ఆయన ప్రయత్నం చేస్తే అతి దారుణంగా వారిని పొట్టన పెట్టుకున్నారు.
ఉ 8.40

ఇదే కాదు ఇంకా చాలా మందిని చంపారు. కరీంనగర్ మండలాధ్యక్షుడు మల్హరరావు హత్యతో ఇది స్టార్ట్ అయింది. అక్కడ నుంచి ఇవన్నీ జరిగాయి. నిన్నా, మొన్నా వరంగల్ జిల్లాలో టిడిపి సింగిల్ విండొ ఛైర్మన్ ఐలయ్యది, తిరుపతి రెడ్డి ఇంటిని పేల్చి వేశారు.

ఇతర కార్యకర్తలను దారుణంగా హింసించారు. ఎమ్‌పిపి వైస్ ప్రెసిడెంట్ సోమయ్య ఇంటికి వెళ్లి ఆయన కనపడకపోతే అమాయకురాలైన ఆయన భార్యను తీవ్రంగా కొట్టి ఇబ్బందుల పాలు చేశారు. వీరికి ఒక విచక్షణ లేదు. ఆదిలాబాదు జిల్లాలో, ఆసీఫాబాదు పట్టణంలో నిజాం కాలంలోకట్టిన కోర్టు బిల్డింగులను అది దారుణంగా పేల్చేశారు. 40 లక్షల ఆస్థిని పూర్తిగా పేల్చేశారు. ఇటీవల చూశాము. సిఐ ని విజయనగరంలో సాలూరులో కోర్టుకు వెళ్లి సాక్ష్యం ఇస్తుంటే కోర్టులోకి వెళ్లి అక్కడే చంపేయడం జరిగింది. డిసెంబరు 1, 2001 న విశాఖ జిల్లాలో ఏజెన్సీ ప్రాంతంలో కొత్తగూడెం వీధికి వెళ్లి కొయ్యూరు పోలీసు స్టేషన్ పై కాల్పులు జరిపారు. అక్కడ ఎమ్‌పిపి సత్యనారాయణ, ఎమ్ఎల్ఏ ఇద్దరి ఇళ్లను పేల్చేశారు. ఒక గిరిజన శాసన సభ్యుని ఇల్లు పేలిస్తే ఏమి వస్తుందో తెలియదు కాని దారుణంగా అది కూడా పేల్చేశారు. కరీంనగర్ జిల్లా మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామ సర్పంచ్ చెట్లంపల్లి చిన్న నర్సయ్య గౌడ్‌ను 29 నవంబర్‌లో నక్సలైట్లు కాల్చి చంపారు. ఇదీ కాకుండా మూడు రోజుల క్రిందట ఆదిలాబాదు జిల్లా తిర్యాణి జడ్‌పిటి సభ్యుడు హనుమాండ్ల మల్లయ్యను ఆయన అయితే వారికి భయపడి హైదరాబాదులో ఉంటూ ఎన్ని రోజులు హైదరాబాదులో ఉంటాము చనిపోతే చని పోతాము అనుకుని ప్రజలతో ఉండాలనుకుని ఆయన ఊరుకి వెళ్లిన రెండు రోజులకు ఆయన ఇంటికి వచ్చి అతి దారుణంగా ఇంటిలో చంపేశారు. మొన్ననే గోరంట్లలో చూస్తే యానిమల్ హజ్బెండరీ మినిస్టర్ గారి థియేటర్‌కు వెళ్లి థియేటర్‌ను పేల్చేయడం కోసం అన్ని విధాల ప్రయత్నం చేశారు. నవంబరు 27 న దొమ్మాట శాసన సభ్యులు ముత్యం రెడ్డి గారి ఇల్లును, పౌల్ట్రీ ఫారమ్‌ను ఒక్కసారి కాదు ఇంతకు మునుపు పేల్చారు. మళ్లీ మొన్న కూడా పేల్చారు. ఇవి కాకుండా ఎన్నో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్‌లను, ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ను, ఎమ్ ఆర్ఒ ఆఫీసులను పూర్తిగా ధ్వంసం చేశారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి విద్యాసాగరరావు గారి బావమరిది, ప్రముఖ కంట్రాక్టరు చెన్నాడి మార్తాండరావు ను అయితే ఎంత దారుణం అంటే పాపం వారు పండుగ రోజు ఇంటి దగ్గర ఉండే అలవాటుగా కుటుంబ సభ్యులతో హైదరాబాదులో ఉంటూ పండుగ వచ్చిందని మనకు ఎవరూ శత్రువులు లేరని ఊరికి వెళితే ఆయనను కిడ్‌నాప్ చేసి చిత్రహింసలు పెట్టారు. ఏ విధంగా చేశారో మనం చూశాము. ఒకటి, రెండు సంఘటనలు కాదు. ఇలాంటివి ఎన్నో చేసుకుంటూ పోతున్నారు. ఇటీవల తూర్పు గోదావరి జిల్లా అడ్డతీగలలో వెదురు నగరంలో ఎపి పేపర్ మిల్స్ ధ్వంసం చేశారు. మెదక్ జిల్లాలో నర్సాపూర్ మండలంలో కాజీపేట సాగునీటి పథకం ఛైర్మన్ బిక్షపతిని ఇన్‌ఫార్మర్ అనే నెపంతో కాల్చి చంపారు. మెదక్‌లో కృష్ణంరాజు గారికి చెందిన గోపీకృష్ణ గ్రానైట్ కంపెనీ ని పూర్తిగా ధ్వంసం చేశారు. ఏదైతే ప్రైవేటు సంస్థలు ఉన్నాయో, ఇండస్ట్రీస్ ఉన్నాయో వాటిపైన అటాక్ చేసి భయభ్రాంతులను చేయాలనే ఆలోచన చేస్తున్నారు. ఆ విధంగా ఎంతో బాధ కలిగిస్తున్నారు.

అధ్యక్షా, ఎన్ని రోజులు ఇదే అసెంబ్లీలో ఎన్ని తీర్మానాలు పెట్టుకుంటామో, ఎవరి కోసం పెట్టుకుంటామో, ఏ విధంగా ఉంటామో మనం అందరము ఆలోచించవలసిన అవసరం ఉంది. మన ప్రాణాలకు రక్షణ లేని పరిస్థితి. మనం ప్రజా కార్యక్రమాలు, ప్రజలకు ఏ విధంగా సేవ చేయగలమో ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. వీరికి సిద్ధాంతాలు లేవు. పార్టీలు లేవు. కులాలు లేవు. మతాలు లేవు. ప్రాంతాలు లేవు. వారికి కావలసింది ఏమిటి? నేను చాలా మందితో మాట్లాడాను. ఒకప్పుడు సిద్ధాంతాలతో ప్రారంభమయితే రాను రాను పక్కదోవలు పట్టాయి. చాలామంది గ్రామాలలో ఏ పనీ లేని వ్యక్తులను వీరు ఆ కార్యక్రమాలలో ఇన్వాల్వ్ చేస్తున్నారు. ఒకసారి క్రైమ్ చేయించి , నీవు క్రైమ్ చేశావు కాబట్టి పోలీసులు చంపేస్తారు కాబట్టి ఇది చేయమని వారితో 10 తప్పులు చేయిస్తున్నారు. అమాయకులు చెడు మార్గాలు పడుతున్నారు. ఎప్పటికప్పుడు వారే పరిస్థితులు మారుస్తున్నారో ఇటీవల మనం చూశాము. ఒక పోలీసు స్టేషన్ కు రెండు గ్రానైట్స్ తీసుకుని ట్రాక్టర్‌లో పెట్టి రిమోట్ కంట్రోల్‌తో పేల్చేయాలని ప్రయత్నం చేశారు.

వరంగల్ కలక్టర్ ట్రైబల్ ఏరియాలో ఐటిడిఏ మీటింగ్‌కు వెళ్లి ఫారెస్ట్ ఏరియాలో వస్తుంటే రిమోట్ కంట్రోల్ పెట్టి దారుణంగా బాంబులు వేసి ఎంతవరకు ఫైరింగ్ చేశారంటే అదృష్టవశాత్తు తప్పించుకున్నారు కాని లేకపోతే మొత్తం చనిపోయే పరిస్థితి. చాలా మందిని చూస్తున్నాను. చాలా మంది ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఇక్కడ ఉండే వారు గ్రామాలకు పోవాలంటే ఎవరికీ చెప్పకుండా దొంగతనంగా పోయి మళ్లీ వస్తున్నారు. ప్రజాస్వామ్యమా ఇది అనిపిస్తున్నది. ఎన్ని రోజులు చూస్తూ

బ్రతుకుతాము? లేకపోతే ఈ టెన్షన్‌తో ఎన్ని రోజులు బ్రతుకుతాము? మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఎస్‌సిలను 107 మందిని, ఎస్‌టి లను 194 మందిని, బిసిలను 983 మందిని, ఓసిలను 385 మందిని మొత్తం 1669 మందిని పొట్టన పెట్టుకున్నారు. మంచి నాయకులను బాగా ఎదుగుతున్న వారిని ప్రజా సేవ చేసే వారిని పొట్టన పెట్టుకున్నారు. ఎవరైతే అందుబాటులో లేకుండా ఒకసారి గెలిచి మళ్లీ దూరంగా ఉంటే వారికి ఫర్వాలేదు కాని ప్రజలకు నిజమైన సేవలు అందించాలి అనుకుంటున్న వారి ప్రాణాలకు ముప్పు ఉంది అని తెలియజేసుకుంటున్నాను. ఈ విధంగా చూసినప్పుడు మనం అందరమూ ఆలోచించవలసిన అవసరం ఉంది. చాలా మందిని చూశాను. చంపిన వ్యక్తులను చూస్తే చాలా అమాయకులు. భర్తను కోల్పోయి, తండ్రిని కోల్పోయిన పిల్లలు, జీవితాలను పూర్తిగా కోల్పోయిన వృద్ధులు వీరిని చూస్తుంటే ఎంతో బాధ వేస్తుంది. ఇటీవల కాలంలో ఎవరైతే సరెండర్ అయ్యారో వారిని చూశాను. నేను వారిని అడిగాను. మీకు మావో తెలుసా, నక్సలిజం గురించి తెలుసా, లెనిన్ గురించి తెలుసా అంటే మాకు తెలియదు, చేయమన్నారు చేశాము తప్ప ఇంకొకటి లేదు అని స్పష్టంగా చెప్పే పరిస్థితికి వచ్చారు. నేను చాలామందితో ఇంటరాక్ట్ అవుతున్నాను. నేను ఇంటరాక్ట్ అయినప్పుడు చాలామంది చెప్పిన విషయాలు – ఊరిలో ఎవరైనా సరే వేరే వారితో విరోధం ఉన్నా ఇబ్బంది ఉన్నా లేకపోతే పని లేక పోయినా తీసుకు వెళ్లి వారికి వెపన్స్ ఇస్తున్నారు. హింసను ప్రోత్సహించి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు. ఇలాంటివి చూసినప్పుడు చాలా బాధాకరంగా ఉంటుంది. జన్మభూమిని అడ్డగించారు. మేజర్ రోడ్స్‌ను వేయకుండా అడ్డుకున్నారు. ములుగు ప్రాంతంలో ఒక రోడ్ వేస్తుంటే మహారాష్ట్రకు వెళ్లే బోర్డర్ రోడ్ అడ్డుకుంటే బోర్డర్ ఫోర్స్‌తో రోడ్లు వేసే పరిస్థితి వచ్చింది. రోడ్లు వేస్తే అక్కడ ప్రజలు సంచరిస్తారు. పోలీసులు వస్తారు. అధికార యంత్రాంగం వస్తుంది అని ఆ రోడ్లు వేయకుండా ఆపే పరిస్థితి. ఇవన్నీ ఆలోచన చేసుకున్నప్పుడు ఇటీవలి కాలంలో ప్రతిపక్షాల వారిని కోరాను. మీరు అందరూ చెప్పండి. ప్రజాస్వామ్యంలో మనం రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ఈ అసెంబ్లీకి వచ్చాము. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని, రాజ్యాంగపరంగా మనం ముందుకు పోతామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని మనం అందరం వచ్చాము. అందుకు ప్రజాస్వామ్యం పైన ఎవరికైతే నమ్మకం ఉన్నదో వారు పార్టీలు పెట్టుకుని ఆ పార్టీల ద్వారా వోట్లకు పోతున్నాము. వోట్లు వేసిన తరువాత ఇక్కడకు వస్తున్నాము.

ఉ.8.50

ఈ రోజున ప్రజలకు ఇష్టం లేకపోతే, ఇక్కడ ఉన్న మనమెవరం గెలిచే పరిస్థితి లేదు. ఈ రోజు తీవ్రవాదం సిద్ధాంతం చూస్తే మేము తుపాకితో రాజ్యం ఏర్పాటు చేస్తామంటున్నారు. మనం ఆలోచించుకోవాలి. ఇంత పెద్ద భారతదేశంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ప్రజాస్వామ్య మనుగడ కొనసాగుతున్నది అంటే ఈ దేశం యొక్క గొప్పతనమే అని మీకు తెలియచేసుకొంటున్నాను. పాకిస్థాన్ మాదిరిగా, లేదా ఇతర దేశాల మాదిరిగా మిలిట్రీ రూల్ ఎప్పుడూ రాలేదు. వచ్చే సమస్యే లేదు. దానికి కారణం ఈ దేశంలో ప్రతి ఒక్కరు కూడ ప్రజాస్వామ్యం పట్ల నమ్మకాన్ని కలిగి ఉండటమే. ప్రజాస్వామ్య పద్ధతిలో మనకు స్వాతంత్ర్యం కావాలని పోరాడి వచ్చిన వాళ్లం . ఈ రోజున మనం ఎక్కడా కూడ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే పరిస్థితి లేదు, ఒప్పుకునే పరిస్థితి లేదు. కాని నక్సలైట్ల సిద్ధాంతం ఏమిటి--తుపాకీతో మేము రాజ్యం ఏర్పాటు చేస్తామని, ఒక ప్రాంతాన్ని మేము పరిపాలిస్తామని, ఆ విధంగా పరిపాలించి, రాబోయే రోజుల్లో న్యాయం చేస్తామని చెపుతున్నారు. మనమంతా చదువుకున్న వాళ్లం . వారు ఏ మాత్రం చదువులేని వాళ్లు . ప్రజాభిప్రాయం మేరకు , ప్రజాభీష్టం మేరకు మనమంతా ఇక్కడకు వచ్చాం . వారిని ప్రజలు హర్షించడం లేదు. సిద్ధాంతాల గురించి ఏ మాత్రం తెలియని వారు తీవ్రవాదంలో చేరిపోయి అక్కడ నుండి దేశాన్నే మార్చివేస్తామని చెపుతుంటే అది ఎంతవరకు ఆచరణ సాధ్యమో మనమంతా ఒకసారి ఆలోచించుకోవాలి అని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. చాల రోజులుగా ఓపికగా ఉన్నాం, బాధతో ఉన్నాం . మనుష్యులు చనిపోతే బాధతో ఉంటున్నాం . కనీసం ఈ రోజు అయినా ఈ అసెంబ్లీలో రాజకీయాలకతీతంగా అందరం కూడ ఆలోచించి ఏ విధంగా ఈ సమస్యను పరిష్కారం చేసేందుకు ఈ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు ఆలోచించుకోకపోతే ఇంకా ప్రమాద పరిస్థితులు రాబోతున్నాయి. వారి సిద్ధాంతాల వల్ల ఈ రాష్ట్రం ఎంత నష్టపోతున్నదో మీరు కూడ వారికి చెప్పండి. వారిని కూడ పిలిచి మాట్లాడుదాం . కాని ఇదే మాదిరిగా మర్డర్స్ చేసుకుంటే పోతే మాత్రం చాల బాధాకరం . నిన్న రాగ్యానాయక్ కొడుకు ఎంతో

బాధతో మాట్లాడుతూ, మా నాన్నగారు కాని, మేము కాని ఇంతవరకు ఎవరికీ చెడు చేయలేదు, ఈ రోజున వారు చేసిన పనికి నేను కూడ ఒక వంద మంది నక్సలైట్లను చంపడానికి సిద్ధంగా ఉన్నానని అని ఎంతో ఎమోషన్‌తో, ఎంతో బాధతో , ఎంతో డెస్పరేట్‌గా మాట్లాడటాన్ని మనం అర్థం చేసుకోవాలి.

అధ్యక్షా, రొటీన్‌గా సంతాప తీర్మానం పెట్టుకుని, మన పని అయిపోయిందని చేతులు దులుపుకోవడం కాకుండా ఈ సమస్య నుండి ఈ రాష్ట్రాన్ని ఎలా కాపాడుకోవాలో మనమందరం ఆలోచించుకోవాలి. దయచేసి ఆలోచించండి, మనం శాశ్వతం కాదు. నిన్నటి వరకు అక్కడ కూర్చొన్న రాగ్యానాయక్ అనుకొని ఉంటాడు నాకేమి ఇబ్బందులు లేవు అని. కాని వీళ్లు (నక్సలైట్లు) అలా అనుకోవడం లేదు. గతంలో శ్రీపాదరావుగారు కూడ అదే విధంగా అనుకున్నారు. నేను ఎవరికీ హాని చేయలేదు, అవసరమయితే తీవ్రవాదులను సరిగానే చూసుకున్నాను అనుకుంటే, ఎంతో దారుణంగా ఆయన్ని పొట్టన పెట్టుకున్నారు. నాకు బాగా గుర్తు -- ఆ రో జున కూడ ఆయన పోలీసులు వద్దని వారించినా, వర్కర్స్‌కు ఏదో ఇబ్బంది ఉంటే దాని గురించి మాట్లాడటానికి వెళ్లారు. అయితే వర్కర్స్ చెప్పారు ఆయనతో మీరు అనవసరంగా-ఈ గ్రామానికి వచ్చారు వారు, ఇక్కడే ఉన్నారు ఏదో చేస్తారు మీరు వెళ్లిపోండి అని అంటే, ఆయన తిరిగి వస్తూ ఉంటే దారిలో అతన్ని దారుణంగా చంపారు. వారికి మంచి, చెడులు అవసరం లేదు, రాజకీయ పార్టీలు అవసరం లేదు. ఏదో ఒక సంఘటనకు పాల్పడి ప్రజల్ని భయభ్రాంతుల్ని చేసి, వారి ఉనికిని చాటుకోవడానికి చేస్తు న్న ప్రయత్నం తప్ప ఇంకొకటి కాదని మీకు తెలియచేసుకుంటున్నాను. నిన్న, మొన్న కొంతమంది మా పార్లమెంట్ సభ్యులు కాని శాసనసభ్యులు కాని చెపుతున్నారు-- మేము వాళ్ల మీద ఏదైన స్టేట్‌మెంట్‌లు ఇస్తే, మా మీద పోస్టర్స్ వేస్తున్నారు మిమ్మల్ని చంపేస్తామని . ఇంటికి వచ్చినా ఇంట్లో కూడ టెన్షన్‌తోనే ఉండవలసి వస్తున్నది. ఇంట్లో ఆడవాళ్లు కూడ బయటకు వెళ్లొద్దు మనకు ఎందుకు ఈ రాజకీయాలు అని చెప్పి అంటున్నారు అని నాతో చెప్పడం జరిగింది. బయటకుపోతే తిరిగి వచ్చే పరిస్థితి లేదు. ఇంట్లో ఉండే కుటుంబ సభ్యులందరూ టెన్షన్‌తో ఉండవలసి వస్తున్నది. నా మీద కూడ వారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ రోజున నాకు వారితో ఏ మాత్రం విరోధం లేదు. చిత్తూరు జిల్లాలో అసలు ఎక్స్‌ట్రీమిజమే లేదు, తీవ్రవాదం లేదు. కేవలం ఒకటే ఒక కారణం నేను అధికారంలో ఉన్నాను. వారిని ఫ్రీ గా వదిలివేయాలి. వారి అరాచక పనులతో ఈ రాష్ట్రాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలనే ఏకైక తాపత్రయం తప్ప ఇంకొకటి కాదని తెలియచేసుకుంటున్నాను. నేను అందుకే మిమ్మల్ని కోరుతున్నాను అందరం ఆలోచించుకోవాలి. కొంత మంది అనుకోవచ్చు, మేము ప్రతిపక్షంలో ఉన్నాం మాకేమి సంబంధం లేదు, రూలింగ్ పార్టీకే సంబంధం ఉంది అని అనుకోవచ్చు. అన్ని పార్టీలకు చెందిన వారు చనిపోతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా బ్లాక్ మేయిల్ చేస్తున్నారు. అదే మాదిరిగా ఎలక్షన్స్ టైమ్‌లో వారికి వ్యతిరేకంగా ఉన్న పార్టీకి 'వ్యతిరేక ఓట్లు ' వేయమని పిలుపునిచ్చారు. ఆ విధంగా నక్సలైట్లకు ఏ వ్యక్తులైతే వారికి వ్యతిరేకంగా ఉంటారో, ఏ పార్టీ అయితే వ్యతిరేకంగా ఉంటుందో వారిని చంపుతున్నారు. ఈ రోజున గ్రామాల్ని చూస్తున్నాం . గ్రామాలన్నీ అభివృద్ధికి దూరమైపోతున్నాయి వీరి వల్ల . గ్రామాభివృద్ధికి పాడుపడే వారిని కూడ భయభ్రాంతులకు గురి చేస్తూ బెదిరిస్తున్నారు. అందుకనే ఈ రోజు మిమ్మల్ని కోరుతున్నాను, ఈరోజున రాగ్యానాయక్‌ను మనం పోగొట్టుకున్నారు, మనం ఇంకా ఈ విధంగా పోగొట్టుకొనక ముందే మనం అప్రమత్తం కావలసిన అవసరం ఉంది. మన ప్రాణాలు చాల క్షణికం . ఈ రోజు రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఈ రాష్ట్రానికి శాంతినివ్వడం కోసం ఏమి చేయాలో మనం ఆలోచించుకోవలసిన సమయం ఆసన్నమయింది అని మీకు తెలియచేసుకుంటున్నాను.

రాగ్యానాయక్ మృతికి నివాళులు అర్పిస్తూ, శోకార్తులైన కుటుంబ సభ్యులందరికీ ఈ సభ తరఫున, ప్రత్యేకంగా ప్రభుత్వం తరఫున నా ప్రగాఢ సానుభూతి తెలియచేసుకొంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని మన:స్పూర్తిగా భగవంతుని ప్రార్థిస్తూ, మీ దగ్గర నుండి సెలవు తీసుకొంటున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి (పులివెందల) : అధ్యక్షా, మా సహచర శాసనసభ్యుడు , దేవరకొండ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న రాగ్యానాయక్ మృతి పట్ల ప్రగాఢమైన సంతాపాన్ని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరఫున ప్రకటిస్తున్నాను.

అధ్యక్షా, నిజంగా మాట్లాడటానికి చాల బాధాకరంగా ఉంది. మొన్నటి వరకు మనతో కలసి మెలసినవాడు. మొన్న నాతో మాట్లాడుతూ, ఆంజనేయస్వామి మొక్కు ఉంది పోతున్నాను చెప్పి వెళ్లిన మనిషి ఈవేళ మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమైన విషయం . అధ్యక్షా, ఇదేదో మామూలు సాధారణ చావు కూడ కాదు. వయస్సు మళ్లి , ఆరోగ్యం బాగోక చనిపోయిన పరిస్థితి కాదు. లేదూ, పొరపాటున జరిగిన ప్రమాదంలో చనిపోయిన సంఘటన కాదు. కనీసం మరో పది, పదిహేను సంవత్సరాల పాటు ప్రజాసేవలో ఉండవలసిన వాడు . ఆయన వయస్సు కూడ కేవలం 52 సంవత్సరాలే. అధ్యక్షా, మనందరికీ తెలుసు గడిచిన రెండు సంవత్సరాలుగా ఈ శాసనసభలో మన సహచర సభ్యుడిగా ఉంటూ , ఏ ఒక్కనాడు అయినా, ఎప్పుడైనా పొరపాటున అయిన అసెంబ్లీలో గాని, బయట గాని ఒక్క పరుష పదజాలం వాడలేదు. పూర్తిగా అజాత శత్రువు. శాసనసభ్యుడు కాకముందు నాకు ఆయనతో బాగా సన్నిహిత సంబంధం ఉంది. అంతకు ముందు చాల సంవత్సరాలుగా తెలిసినా, నేను ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఆయన నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో నేను ఉన్నాను అంటూ ముందుండేవాడు . తనకు పెద్దగా ఆర్థిక స్థోమతు లేకపోయినా, స్థితిగతులు అంతగా బాగోకపోయినా, అనేక ఇబ్బందులు పడుతున్నా, షెడ్యూల్డు తరగతికి చెందిన వాడైనా జిల్లాలో ఎన్నో రకాలైన పరస్పర విభిన్న దృక్పథాలు పార్టీలో ఉన్నా, అందరినీ కలుపుకొనిపోగల్గిన నేత.

అధ్యక్షా, నిన్న మధ్యాహ్నం రెండున్నర, మూడు గంటలకు అసెంబ్లీ అయిపోయింది. ఇంటికి వెళ్లాం . భోజనం చేసిన తరువాత ఐ హేడ్ ఏ స్మాల్ న్యాప్. నాలుగు, నాలుగు పది నిమిషాలకు అనుకొంటా, నేను విజిటర్స్‌తో మాట్లాడుతున్నాను. The first group of visitors happened to be from Civil Liberties Organization. ఒక డెలిగేషన్ నా దగ్గరకు వచ్చింది. వరంగల్ జిల్లాలో నాలుగైదు రోజుల క్రితం నక్సలిజంతో ఏ మాత్రం సంబంధం లేని మామూలుగా జనజీవన స్రవంతిలో తిరుగుతున్న నల్గురిని ఫేక్ ఎన్‌కౌంటర్‌లో చంపివేశారని వారు ఒక ప్రక్క రిప్రజెంట్ చేస్తూ ఉన్నారు.
ఉ.9.00

వాళ్లు చెబుతున్నది, 65 మంది పోలీసులని తీసుకువెళ్లారని. వాళ్లేమి చేస్తారో తెలియని పరిస్థితి, మీ దృష్టికి తెస్తున్నాం, సభ ముందు ఉంచండి అన్నారు. ఇంతలో హోం మినిస్టరు గారి ఫోను వచ్చింది. విచారం వ్యక్తం చేస్తూ వారన్నారు, He broke the news of Ragya Naik's killing.

అధ్యక్షా, దయచేసి గమనించండని కోరుతున్నాను. ఇటు స్టేట్ లెవెల్ టెర్రరిజం తప్పే, అటు నక్సలిజం కార్యక్రమాలూ తప్పే. ఎవరేం చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఉంది. ఒక అవగాహన లేకుండా గడచిన 30 – 40 సంవత్సరాలుగా నక్సలైట్లను జనజీవనస్రవంతిలోకి తీసుకురావాలనే ప్రయత్నాలు జరిగినా ఆన్‌గోయింగ్ గవర్నమెంట్సు కంటిన్యూస్‌గా చేసినప్పటికీ ఈనాటికీ సఫలం కాలేదు. ఇంకోసారి ఎప్పుడైనా ఈ సమస్య గురించి చర్చించుకుందాం. ఇవాళ ఇది కండోలెన్సు మోషను. We will limit ourselves to the condolence of Sri Ragya Naik Garu.

నేను సివిల్ లిబర్టీస్ వారితో చెప్పడం జరిగింది. స్టేట్‌లెవెల్ టెర్రరిజం తప్పు అని. కాదనడం లేదు. But at the same time whatever the so-called Naxalites are doing also cannot be pardoned. ఈ విధంగా కొంచెం కూడా అవకాశం లేదని నిర్ద్వంద్వంగా చెప్పడం జరిగింది.

అధ్యక్షా, ఒక విషయం దయచేసి గమనించండి. హోం మినిస్టరు గారు ఫోను చేసిన తర్వాత 5 నిముషాలకి రాగ్యానాయక్ గారితో ఉన్న వంశీకృష్ణ, అచ్చంపేట అభ్యర్ధి ¦he also narrated how all these things happened. ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. I do not want to dwell upon that. దాని తర్వాత ఐజి,(ఇంటెలిజెన్స్), ముఖ్యమంత్రి గారు మాట్లాడేరు. నేను తమతో కూడా మాట్లాడేను. We all felt absolutely bad about that. I thank the people from the Government for expressing their immediate concern.

అధ్యక్షా, ఎమ్మెల్యే గారి ఇద్దరు కుమారులను మా ఇంటికి పిలిపించుకునే ప్రయత్నం చేశాం. మా శాసన సభ్యులు కూడా చాలా మంది వచ్చారు. వారితో కలిసి we all expressed our heart-felt grief. ఎమ్మెల్యే గారి పిల్ల లిద్దరూ వచ్చారు. వారితో మా బాధ పంచుకున్నాం. వాళ్లను ఏ విధంగా ఓదార్చాలో తెలియని పరిస్థితి. మా తండ్రిని వెనక్కి తీసుకురండి అని వారు బాధ పడుతూ కోరితే, అది మన చేతులలో లేదు. But we all share their grief.

దయచేసి గమనించాలి. నిన్న ఉదయం 3 గంటలకు లేచి, వారి బంధువులు, స్నేహితులతో రెండు కార్లలో ఐదారు గంటలు ప్రయాణం చేసి ఆ గుడికి వెళ్లారు. పోయేటప్పుడు ఎమ్మెల్యే గారు తనకున్న ముగ్గురు గన్‌మెన్ లను తీసుకుపోయే పరిస్థితి. కాని కారులో ఇబ్బందిగా ఉంటుందని, మిగిలిన ఇద్దరు గన్‌మెన్‌లను వదలిపెట్టి వెళ్లారు. నాకు తెలిసింది అది, వాళ్లు కూడా అదే చెప్పారు. మిగిలిన ఇద్దరు గన్‌మెన్‌లను తీసుకుపోకుండా వెళ్లారు. ఎందుకంటే మరొక్క వాహనం వారికి లేక. తనకున్న ఒక వాహనం కాకుండా జడ్‌పిటిసి వెహికిల్ బంధువులకు వీరికి చాల లేదు. తన ముగ్గురు గన్‌మెన్‌లను తనతో తీసుకువెళ్లి వుంటే ఇది జరగకపోయి వుండేదేమో. ఈ సందర్భంగా వీరి ఆర్థిక స్థితిగతులు గమనించాలని కోరుతున్నాను. ఒక షెడ్యూల్డు తెగలకు చెందిన శాసనసభ్యుడు, ఆయనతోబాటు ఆయన భార్య కూడా వుంది. పిల్లలు ఇక్కడ ఉన్నారు. వారి బాధలో పాలు పంచుకుంటున్నాం. వారు వెంటనే ఆ స్పాట్‌కి ఆమ్రాబాద్ పోతామని అన్నారు. మాకున్న ఇన్‌ఫర్మేషను ప్రకారం సాయంత్రం 4 గంటలకు పోలీసులు శవాన్ని తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడకు చేరడానికి కనీసం రెండు మూడు గంటలు పడుతుంది. మేము కూడా ఆమ్రాబాదు పోతామని పిల్లలు అంటే ఐజి, ఇంటెలిజెన్స్ గారితో మాట్లాడితే, వెళ్లడం అంత క్షేమం కాదని, దారిలో ఏదైనా జరగవచ్చునని అన్నారు. కాని మా శాసనసభ్యులు కోమటి వెంకటరెడ్డి గారు, గోపాల్_గారు, మా సిఎల్‌పి స్టాఫ్ ఇద్దరు రవిచంద్ అంతా కలిసి ఒక వెహికిల్‌లో పోవడం జరిగింది. తొమ్మిదిన్నర గంటలకు ఆమ్రాబాద్ వెడితే, అక్కడ పోస్టుమార్టం జరిగింది. అక్కడ నుండి దేవరకొండకు రాత్రి పన్నెండున్నర, ఒంటి గంటకు చేరారు. మా సిఎల్‌పి రవిచంద్ అక్కడ 4 గంటలకు బయల్దేరి పొద్దున్న ఏడున్నర గంటలకు డ్యూటీకి వచ్చాడు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే, చనిపోయినపుడు ఆయనతో బాటు ఆయన భార్య కూడా ఉంది. ఆమె తీవ్రమైన షాకుకు గురైంది. షాకు నుంచి బయటపడటానికి ఆమెకు సమయం పట్టింది. వారి కుమారులను అక్కడకు తీసుకుపోగలిగాము.

ఈవేళ వారి పరిస్థితి ఏమిటి? కుటుంబ పరిస్థితి ఏమిటి? మనం ఈ రోజు కండోలెన్సు మోషను కొసమే సభను ఏర్పాటు చేసుకున్నాం. గంటా రెండున్నర గంటలు మాట్లాడతాము, తర్వాత మరచిపోతాము. తర్వాత ఆయన కుటుంబ పరిస్థితి ఏమిటి? 20 – 25 సంవత్సరాలు రాజకీయాలలో ఉన్నాడు. నిలువ నీడ లేదు. దేవరకొండలో ఆయన ఉంటున్నది క్యాంప్ ఆఫీస్. బాడుగ బిల్డింగ్ మిర్యాలగూడా ఉంటున్నది . ఇటువంటి పరిస్థితులలో, నక్సలైట్ల వల్ల ఇబ్బందులకు గురి అయినపుడు ఐపిఎస్ వంటి పెద్ద పెద్ద ఆఫీసర్సుకు హైదరాబాదులో ఇళ్లస్థలం ఇచ్చారు. మనలో ఒకరుగా వున్న సహచర శాసనసభ్యుని భార్యకు ఒక ఇంటి స్థలం ఇవ్వమని కోరుతున్నాను. ఇల్లు కట్టుకోడానికి కనీసం రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని అడుగుతున్నాను. మేము కూడా కాంగ్రెసు శాసనసభాపక్షం మీటింగు పెట్టుకోబోతున్నాం. We are meeting. I am quite sure that we will be able to raise another Rs.8 lakhs to Rs.10 lakhs. గవర్నమెంటు నుంచి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇప్పించమని కోరుతున్నాం. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎస్‌పి లెవెల్ ఆఫీసరు, సీనియర్ లెవెల్ ఆఫీసర్లు చనిపోతే వారి భార్యలకు ఈ

రాష్ట్రంలోనే highest type of employment-- గ్రూప్-2 ఎంప్లాయిమెంటు ఇచ్చారు. We are thankful to the Government. ఆ అవసరం కూడా ఉంటుంది. కాని ఇక్కడ ఒక శాసనసభ్యుడు చనిపోతే, ఆయన భార్యకు గాని, కుటుంబానికి గాని, కనీసం, balance of the term-- ఇంకా శవదహనం కాకుండా మాట్లాడితే, శవ రాజకీయం అనుకోవద్దు. కారణం, ఈరోజు వారి గురించి మాట్లాడలేకపోతే మళ్లీ, వీరి సమస్య గురించి మాట్లాడతామనే నమ్మకం నాకు లేదు.

ఉ 9 . 10

Madam, Let us all raise above petty politics. తరువాత, అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు . శాసనసభ్యులం గానీ, జడ్పిటిసి లో గాని, సమితి అధ్యక్షులు గానీ, సర్పంచ్‌లు గాని ప్రజాజీవితంలో ఉన్న చాలామంది ఇటువంటి విపత్కరమైన పరిస్థితులలో గ్రామాలలోకి పోవడానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది . నక్సలైట్స్ ఇన్‌ఫెస్టెడ్ ఏరియాలు గానీ మరొకచోట గానీ ఈనాడు వెళ్లి మళ్లీ వెనక్కు వస్తారు అనే నమ్మకం ఇంట్లో వాళ్లకు లేని పరిస్థితి ఉంది . అధ్యక్షా, నాకు తెలుసు ప్రతిసారి ఎక్కడ ఏమి జరిగినా , ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో ఆ జరిగిన దానిని గురించి మాట్లాడడం, ప్రభుత్వానికి విన్నవించుకోవడం కాకుండా Let us take some uniform policy. కొన్ని గ్రూప్ ఇన్‌స్యూరెన్స్‌లు గానీ జిల్లా లెవెల్ గ్రూప్ ఇన్‌స్యూరెన్స్ అర్హతలు జిల్లా కలక్టరు ఆధ్వర్యంలో జరిగేవిధంగా ఆల్‌పార్టీ మీటింగ్‌లో గానీ, జిల్లా ఇన్‌చార్జి ఆపార్టీ మీటింగ్‌లో గానీ డిసైడ్ చేయాలని కోరుతున్నాను . కొంతమంది జిల్లాకు సంబంధించిన 50 మందికి, 100 మందికి లేకపోతే 200 మందికిగానీ నక్సలైట్స్ త్రెట్ వున్న ప్రజా ప్రతినిధులకు తప్పనిసరిగా గ్రూప్ ఇన్‌స్యూరెన్స్ ఏర్పాటు చేయించండి . మనమందరం ఈ రోజు తిరుగుతున్నామంటే ఈ గ్రూప్ ఇన్‌స్యూరెన్స్ ఎక్కువ నక్సలైట్ త్రెట్, ఫ్యాక్షనిస్ట్ త్రెట్, యాక్సిడెంట్స్ గానీ ఇటువంటి అన్నింటికీ సరిపోయేవిధంగా Let us make it an incident insurance policy. చాలా సమయం మనం మనకోసం కాదు తిరిగేది . కానిస్టిట్యుయెన్సీ నుండి వస్తున్నా, ఇక్కడ నుండి కానిస్టిట్యుయెన్సీకి పోతున్నా, హైదరాబాదులో తిరుగుతున్నా, కానిస్టిట్యుయెన్సీలో తిరుగుతున్నా మనం ప్రజలకోసం ప్రజాసేవలో నిమగ్నం అయి తిరుగుతున్నాము . ఇటువంటి గ్రూప్‌పాలసీల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా ఉంది . ఈ కార్యక్రమం ప్రభుత్వం ఖచ్చితంగా ఆలోచన చేయాలని కోరుతున్నాను . ఈ కుటుంబానికి మటుకు ఖచ్చితంగా మళ్లీ వారు నిలబడేవిధంగా తగున్యాయం చేయాలి . వారికి 5 మంది కొడుకులు బాగా చదువుకున్నారు కానీ ఏ ఒక్కరికీ ఉద్యోగం లేదు . ఒక్క కూతురు, ఉంది పెళ్లి అయింది . అల్లుడు ఏమి చేస్తున్నారో నాకు తెలియదు . ఆ కుటుంబాన్ని నిలబెట్టవలసిన బాధ్యత మనపైన ఉంది . ఆ కుటుంబానికి మా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ తరఫున మా ప్రగాఢమైన సానుభూతిని తెలుపుతూ తప్పకుండా నేను చెప్పిన విషయాలకు రాజకీయాలకు అతీతంగా స్పందించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు అడిగారని కాకుండా, రాజశేఖర రెడ్డిగారు అనే ముందే, చేద్దామని అనుకున్నాను . కరక్టుగా ఉండదనే ఉద్దేశ్యంతో చివరలో చేద్దామని అనుకున్నాను . రాజశేఖర రెడ్డిగారు చెప్పారు కాబట్టి దానికి సమాధానం చెబుతున్నాను . మళ్లీ ఏమన్నా ఉంటే సభ్యులు చెప్పవచ్చు . స్పందించవచ్చు . ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు వారికి 5 గురు కొడుకులు, ఒక అమ్మాయి ఉంది . నాకు కూడా వారి వయసు డీటెయిల్స్ తెలియదు, చదువుకున్నవారు ఎందరో వారి డీటెయిల్స్ కూడా నా దగ్గర లేవు . ఐఏఎస్, ఐపిఎస్ సర్వీసులో చనిపోయిన వారి కుటుంబాలను ఒక ప్యాకేజి క్రింద ఆదుకుంటున్నాము . రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లు హయ్యర్ లెవెల్ గ్రూప్ II ఉద్యోగాలు ఇవ్వడం , గ్రూప్ I లో కూడా రెయిజ్ చేసి ఇచ్చిన సందర్భం ఉంది . వారికి ఇంటిజాగా, రెస్టాఫ్ దైర్ లైఫ్ వారు రిటైర్ అయ్యేవరకు వచ్చే సాలరీస్ ఇస్తున్నాము . ఆ విధంగా చేయకపోతే దీనిమీద ఫైట్ చేయలేము, డిఫరెంట్ కాటగరీలకు డిఫరెంట్ స్లాబ్ పెట్టాము . ఎంఎల్ ఏలకు ఇటీవల ఐఏఎ, ఐపిఎస్‌లకు ఇస్తున్నవిధంగా ఇందులో ప్యాకేజి పెట్టి పిల్లలకు ఎడ్యుకేషన్ ఫ్రీగా ఇవ్వడం, హైదబాదులో ఇంటిస్థలం, మిగిలిన కుటుంబసభ్యులకు ఉచితంగా వైద్యచికిత్సలు ఇవన్నీ

పెట్టాము . దీనిని బట్టి ఒకటి వారి ఫ్యామిలీకి ఫ్రీ మెడికల్ ట్రీట్‌మెంట్ ఉంటుంది . పిల్లలు చదువుకోవాలంటే ఉచితంగా చదివిస్తాము. హైదరాబాదులో వారు ఎక్కడ కోరుకుంటే అక్కడ హౌస్‌సైట్ ఇస్తాము . దానికంటే ముందు వారి కుటుంబసభ్యులకు రు 20 లక్షలు ఇల్లు కట్టుకోడానికి ఇస్తే బాగుంటుంది . మామూలుగా అయితే రు 10 లక్షలు ఉంటుంది. మరి వారు చెప్పినట్లు రు 20 లక్షలు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకుని వారి కుటుంబాన్ని ఆదుకునే విధంగా ఇద్దాము . I am appealing to all MLAs... మాపార్టీ కాకుండా మన ఎంఎల్‌ఏ ల నుండి ముందు నాతో స్టార్ట్ చేస్తున్నాను . వన్ మంత్ సాలరీ నేను ఆ ఫ్యామిలీకి ఇమీడియట్‌గా ఇస్తున్నాను . ఆ విధంగా అందరికి అపీల్ చేస్తున్నాను . అవసరం అయితే యునానిమస్‌గా ఒక నెల జీతం ఆ కుటుంబానికి ఇచ్చి ఆదుకుందాము . ఇది రాజకీయాలకు అతీతంగా రెయిజ్ చేస్తున్నాను . ఆల్‌పార్టీ మీటింగ్‌లో ఒప్పుకుంటే ఆ విధంగా ఆ కుటుంబానికి ఇద్దాము . ప్రభుత్వం రు 20 లక్షలు డబ్బు ఇస్తున్నాము . అదేవిధంగా పిల్లలకు ఉద్యోగం ఇచ్చే అవకాశం ఉన్నందున క్వాలిఫికేషన్ చూచుకుని గ్రూప్-I ఇద్దాము . ఎప్పుడూ రాజకీయాలే కాదు . రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సిన అవసరం ఉంది . వారి సతీమణిని కానీ వారి కుటుంబసభ్యులను ఎవరిని పెట్టినా టిడిపి నుండి పోటీచేయము . మీకే వదిలిపెడుతున్నాము . ఈరోజు ప్రజలకు ఒక మెసేజ్ వెళ్లాల్సిన అవసరం ఉంది . నేను ఎవరినీ కన్సల్ట్ చేయలేదు . చేయాల్సిన అవసరం లేదు . మానవతా దృక్పథంతో ఆలోచించాల్సిన అవసరం ఇది . రాజశేఖర రెడ్డిగారు కూడా పార్టీని కన్సల్ట్ చేశారని అనుకోను . వారు ఎమోషన్‌తో బాధతో చెప్పారు తప్ప ఇంకొకటి కాదు . అన్ని పార్టీలను కోరుతున్నాను . we have to raise above petty politics. మీరు కూడా రెస్పాన్డ్ కాగలిగితే చాలా మంచిది . ఆ విధంగా రెస్పాన్స్ ఇస్తారని ఆశిస్తున్నాను . ఇంకొకటి ఇన్‌స్యూరెన్స్ విషయం చెప్పారు . ఎగ్జామిన్ చేయండి . మనం అనుకున్న ప్రకారం ఇవ్వగలిగితే ఇద్దాము . మీరు ఫ్లోర్ లీడర్స్ ఆలోచించి చెప్పండి . ఇది కూడా మనం చేసుకుందాము .

DR. Y.S. RAJASEKHAR REDDY : Madam, through you, I would like to thank the Hon'ble Chief Minister profusely, for his magnanimous gesture.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) : అధ్యక్షా, రాగ్యానాయక్‌గారి మరణం పట్ల భారతీయ జనతా లెజిస్లేచర్ పార్టీ తీవ్ర విచారాన్ని వ్యక్తంచేస్తూ, అధ్యక్షా, నిన్న మధ్యాహ్నం నేను, హోంమినిస్టరు దేవేందర్ గౌడ్‌గారు, రాజ్యసభ సభ్యులు ప్రభాకర రెడ్డిగారు, దత్తాత్రేయగారు, లక్ష్మణ్ గారు ఒకచోట కూర్చున్నప్పుడు ఈ సమాచారం వచ్చింది . వెంటనే హోంమినిస్టరుగారు దేవరకొండ ఎంఎల్‌ఏగారిని నక్సలైట్లు చంపివేశారని చెప్పగానే వెంటనే రాజశేఖర రెడ్డిగారికి మనం చెబితే విషయం తెలుస్తుందని చెప్పి చెప్పడం జరిగింది . ఏ సందర్భంలో ఎక్కడయినా ప్రజా ప్రతినిధులు అందరూ కూడా ఈ విషయంలో ఎట్లా చేయాలి, వీళ్లు ఎంఎల్‌ఏలు కాబట్టి చంపివేస్తున్నారు . దానికి కౌంటర్‌గా మనం కూడా వాళ్లకు యునానిమస్‌గా వారి కుటుంబసభ్యులను పెట్టాలి ఆ రకంగా వారికి మెసేజ్ పంపాలని చెప్పి ఆ చర్చలో వచ్చింది . వచ్చినపుడు మన చేతుల్లో లేదు కదా ? ఎలక్షన్ కమీషన్‌కు సంబంధించిన విషయం కాబట్టి కనీసం పార్టీ తరఫున మనం ఈ రకమైన నిర్ణయం తీసుకుంటే ఒక మెసేజ్ పంపినట్లు అవుతుందని అనుకున్నాము .

ఉ.9.20

రాజశేఖర రెడ్డి గారు ప్రపోజ్ చేసినటువంటి విషయాలను ముఖ్యమంత్రిగారు బలపరచడం పట్ల మా పార్టీ తరఫున మేము కూడా హర్షం వ్యక్తం చేస్తున్నాము.

అదే విధంగా ఎం.ఎల్.ఏ.లు, ప్రజా ప్రతినిధులకు గ్రూప్ ఇన్‌సూరెన్స్‌ను వర్తింపజేయడం విషయానికి సంబంధించి, ఇన్‌సూరెన్స్ మొత్తం కంటె ప్రీమియం మొత్తమే ఎక్కువ వుంటుందని తెలిసింది. అయినా కాని, మళ్లీ మనం డిస్కస్ చేసి దాని గురించి ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, రాగ్య నాయక్‌గారు సర్పంచ్ స్థాయి నుంచి వివిధ పదవులలో ప్రజా సేవ చేస్తూ ఒక శాసన సభ్యుని స్థాయికి వచ్చారు, డి.సి.సి. అధ్యక్షులుగా కూడా వున్నారు. వారు గత సమావేశాలలో లంబాడీ భాషలో మాట్లాడి, గిరిజనుల సంక్షేమార్థం అనేక విషయాలను సభ దృష్టికి తీసుకువచ్చిన సంఘటనను నిన్న రాత్రి మళ్లీ టి.వి.లో చూసినపుడు నా మనసు ఎంతో ఆవేదనతో నిండిపోయింది. అసలు నక్సలైట్లు ఏ సిద్ధాంతంతో వీరిని చంపారో తెలియదు. తమ తండ్రి చీమకు కూడా అపకారం చేయలేదు, అటువంటి వారిని ఎందుకు చంపారని రాగ్యనాయక్‌గారి పిల్లలు అడుగుతున్న దృశ్యాన్ని టి.వి.లో చూపించినపుడు చాలా బాధ వేసింది.

నక్సలైట్లు రేపో మాపో ఒక స్టేట్‌మెంట్ ఇచ్చి, మేము పొరపాటు చేసాము, మిస్టేక్ ఆఫ్ ఐడెంటిటీ కాబట్టి మేము క్షమాపణ చెప్పుకుంటున్నామని – ఇంతకు ముందు కాకతీయ ఎక్స్‌ప్రెస్‌ను తగులబెట్టిన సంఘటనలో కాని ఇతర సందర్భాలలో కాని, రాష్ట్ర కార్యదర్శి మైసయ్యను చంపినపుడు వారు ఎక్స్‌ప్రెస్ చేసినట్లుగా – చెబుతారని నేను అనుకొంటున్నాను.
ఈ రకమైన హింసతో ప్రజలను మార్చలేరు, రాజ్యాలను మార్చలేరు. ఇన్ని తెలిసిన తరువాత కూడా ఎందుకు చేస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా వారు డెమాక్రటిక్ సిస్టమ్ ద్వారానే మార్పు తేవచ్చు అనేది నమ్మాలి, గతంలో కూడా ఇది ప్రూవ్ అయింది కాబట్టి, వారు దానిని విశ్వసించి జనజీవన స్రవంతిలో కలసి ప్రజా సమస్యల పరిష్కారానికై పనిచేస్తూ, వారి యొక్క మన్ననలను పొందుతూ, వారు కూడా ఎలక్షన్లలో పోటీ చేసి గెలిచి, ప్రజలకు సేవ చేసే అవకాశం వుందని, ఆ విధంగా వారు ఆలోచించాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

మా నాయకులు, జిల్లా ప్రెసిడెంట్స్, ఎక్స్ ప్రెసిడెంట్స్, స్టూడెంట్ లీడర్స్ అనేక మందిని పొట్టన పెట్టుకున్న ఉదంతాలు వున్నాయి. గిరిజనులు, హరిజనులు, వెనుకబడిన తరగతుల వారు, ఆర్థికంగా పేదాతి పేదవారు అనే తేడా లేకుండా అందరినీ చంపుతున్నారు. వారికి వీరు, వారు అనే తేడా లేదు. చంపడానికి కారణాలు వుండవు. కాబట్టి నక్సలైట్లు ఇప్పటికైనా వారి యొక్క పంథాను మార్చుకొని జన జీవన స్రవంతిలో కలవాలని వారిని కోరుతున్నాను. అలాగే శాసన సభ్యులకు గన్‌మెన్‌లను ఇచ్చారు. గన్‌మెన్‌లను మార్చవద్దని, ఒకే గన్‌మెన్ వుండాలని అడుగుతున్నాము. ఆ గన్‌మెన్‌కు అన్ని పనులు చెప్పే పరిస్థితిని మనం చాలాసార్లు చూస్తున్నాము. ఇక్కడ వున్న వారందరమూ రెస్పాన్సిబుల్ పర్సన్స్‌మే. గన్‌మెన్ అతడి డ్యూటీని అతడు చేసే విధంగా మనం సహకరించాలి. అతను దూరంగా వుంటే, ఎందుకు దూరంగా నిలబడ్డావు, దగ్గరగా వుండమని మనమే అతడికి చెప్పాలి, అతను యాక్టివ్‌గా లేకుంటే పై అధికారులకు కంప్లయింట్ చేసే పరిస్థితి వుండాలి. అంతే కాని, మనం వారితో ఇతరత్రా పనులను చేయించుకోకూడదు. వారిని ఎప్పుడూ మన వెంట పెట్టుకునే పద్ధతిలో ఆలోచన చేయాలి.

రాజశేఖర రెడ్డిగారు చెప్పినట్లుగా మన పని మనం చేసుకునేందుకే వెహికిల్స్ లేని ఎం.ఎల్.ఎ.లు వున్నపుడు గన్‌మెన్‌లను తీసుకుపోయే పరిస్థితి ఎక్కడ వస్తుంది? అధ్యక్షా, రూల్స్ కమిటీలో పంజాబ్ వెళ్లినపుడు, అక్కడ శాసన సభ్యుల యొక్క ఎమినిటీస్ గురించి అడిగినపుడు, అక్కడ గవర్నమెంట్ ప్రతి ఎం.ఎల్.ఎ.కు ఒక ఎస్కార్ట్ జీపును ఇస్తున్నట్లుగా చెప్పారు. ఆ విధంగా మన రాష్ట్రంలో కూడా మనం ఏ విధంగా సెక్యూరిటీని ఇవ్వాలనే విషయాన్ని గురించి ఆలోచించాలి. ఉగ్రవాదం, టెర్రరిజం వున్న ఏరియాలలో సెక్యూరిటీని ఇస్తున్న విధంగానే మన రాష్ట్రంలో కూడా ఇచ్చే విధానాన్ని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది.

ఇదే అసెంబ్లీలో, గత సమావేశాలలో మనం మాధవరెడ్డి గారిని పోగొట్టుకున్నాము. ఈ రోజు రాగ్యనాయక్ గారిని చంపారు. ఇకముందు ఈ విధంగా జరగకుండా కొంత ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను మెరుగు పరచడం కాని లేకపోతే మనం వెళ్లే విషయాన్ని తెలియజేసే విధానాన్ని ప్రవేశపెట్టడం కాని చేయాలని మనవి చేసుకుంటూ, భారతీయ జనతా పార్టీ తరపున

రాగ్యానాయక్ గారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తూ, రాగ్యానాయక్‌గారి ఆత్మకు శాంతిని చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రపోజ్ చేసిన వన్ మంత్ శాలరీ ప్రతిపాదనను మేము కూడా అంగీకరిస్తూ, మేము కూడా ఇవ్వడానికి సిద్ధంగా వున్నామని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : అధ్యక్షా, ఈ రోజు ఈ రకమైన సమావేశంలో మనం వుంటామని నేను అనుకోలేదు. నేను నిన్న 3 గంటలకు బయట నుంచి వస్తూ వుంటే, దయాకర రావు గారు ఆగమంటే ఆగాను. నన్ను చూసిన తరువాత, నాకు విషయం తెలియదని వారు గ్రహించి విషయం చెప్పారు. నాకు భరించలేని బాధ కలిగింది. ఒక గిరిజన కుటుంబంలో పుట్టి, ఏ ఆదరణా లేకుండా, ఎంతో కొంత ప్రజాదరణ పొంది, ఆ ప్రజలకు సేవ చేస్తూ గ్రామ స్థాయి నుంచి సమితి అధ్యక్షునిగా ఎదిగి, మా జిల్లాలో వున్న కాంగ్రెస్ నాయకుల మధ్యన వివాదాలు వున్నపుడు, వివాద రహితునిగా వున్న రాగ్యానాయక్ గారిని డి.సి.సి. ప్రెసిడెంట్‌గా చేసిన సందర్భం వుంది. ఆయన చనిపోయే వరకు ఆయన ఎవరితో ఘర్షణ పెట్టుకోకుండా, వయసుతో నిమిత్తం లేకుండా వారిని అన్నా అని ఆలింగనం చేసుకున్న సోదరుడు.

అణగారిన వర్గాల కోసం పనిచేస్తున్న రాగ్య నాయక్ గారిని చంపడం చాలా బాధాకరం. పోయిన శాసన సభలో గిరిజన మహిళలకు జరిగిన అన్యాయం విషయంలో మా అందరితోపాటు వచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి, ఎక్స్‌గ్రేషియా ఇప్పించడం జరిగింది. ఇంకా అనేకానేక సందర్భాలలో ఎంతో పట్టుదలతో, ఉత్సాహంతో పనిచేసారు. ఏమైనా నిన్న జరిగిన సంఘటన అత్యంత బాధాకరమైన సంఘటన.

మేము ముందునుంచీ చెబుతున్న మాట ఒక్కటే. వ్యక్తిగత హింసా వాదంవల్ల ఎవరూ ఎక్కడా ఏదీ సాధించలేరు. దానివల్ల వచ్చే పరిణామాలు చాలా దుష్పరిణామాలుగా వుంటాయి. సమాజ శ్రేయస్సు మనం అనుకునే వైపు కాకుండా మరొక వైపు పోతుంది. మనం ఇంకొక విషయం కూడా ఆలోచించాలి. ప్రభుత్వం వైపు నుంచి వస్తున్న అణచివేత వైఖరి కూడా పద్ధతులను అధిగమించి, చట్టాన్ని అధిగమించి వుండడంవల్ల సమస్య పరిష్కారం కాకుండా జటిలం అవడానికి తోడ్పడుతోందని అనేక సందర్భాలలో చెప్పాము. ఏమైనా సరే రాగ్యానాయక్ గారు మన మధ్య లేకపోవడం ఎంతో విచారకరం. రాగ్య నాయక్ గారు రాజకీయాలతో నిమిత్తం లేకుండా అందరితో ఎంతో ఆప్యాయతతో వుండేవారు.

ఉ. 9.30

ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఎక్స్‌గ్రేషియా విషయాలు, మిగతా విషయాలు ప్రకటించారు. వారికి నేను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రాజకీయంగా పోటీ విషయంలో పార్టీ ఇతరత్రా అంశాలను పరిశీలించిన తరువాత మేము ఒక నిర్ణయానికి వస్తామన్నారు. ఈ రోజు ఉన్న పరిస్థితుల్లోఇప్పటికయినా సరే నేను ప్రభుత్వానికి ఒక అప్పీల్ చేస్తున్నాను. రోజు రోజుకు ఒక వైపు నుండి వ్యక్తిగత హింసావాదన పెరిగి , ఒక వైపు నుండి దానిని అణచివేయడం కోసం ప్రభుత్వం నుండి రిప్రెషన్ పెరగడం వల్ల మధ్యనున్న సామాన్య ప్రజలు అల్లాడుతున్న పరిస్థితి ఉంది. ఎన్నో బాధలకు గురవుతున్న పరిస్థితి ఉంది. ఆ బాధలలో వ్యక్తిగతంగా నేను ఒక్కడిగా ఉన్నాను. ఏదయినాసరే, ఈ రోజు నక్సలిజం పుట్టిన బెంగాల్‌లోనే దానిని కంట్రోల్ చేయగలిగారు. మనం అనేక అంశాలను పరిశీలించి వివిధ ప్రాంతాలలో ఉన్న పరిస్థితిని పరిశీలించి ఈ ఉగ్రవాదానికి ఎక్కడయితే ఊతం ఇచ్చే పరిస్థితులు ఉంటున్నాయో, వాటిని ఏ విధంగా కర్బ్ చేస్తే మంచిదనే విషయాన్ని పరిశీలించి, వీటి కీలక అంశాలను పరిశీలించి అటు వైపు నుండి మనం కొంత తీవ్రమయిన ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది.

ఏది ఏమయినాసరే, రాగ్యానాయక్‌ను అతి దారుణంగా కాల్చి చంపడాన్ని మేము తీవ్రంగా సిపిఐయం పార్టీ పక్షాన ఖండిస్తున్నాము. ఈ రకమయిన హింసాత్మక చర్యలవల్ల ఏది ఎక్కడ, ఎవరూ సాధించిన చరిత్ర మన భారతదేశంలో, రాష్ట్రంలో

ఎక్కడా లేదు. ఆ రకమయిన చర్యలను ఖండిస్తూ, అదే సంధర్భంగా రాజ్యహింస విషయంలో కూడా ఆలోచించమని కోరుతున్నాను ఈ రెండిటిని పరిశీలించి చూడవలసిన అవసరం ఉంది. రాగ్యానాయక్ మృతిపట్ల మా సిపిఐయం పార్టీ శాసనసభా పక్షాన తీవ్ర సానుభూతిని, సంతాపాన్ని తెలియచేస్తున్నాను. వారి కుటుంబానికి మా వైపు నుండి చేయగలిగిన సహాయ విషయంలో మేము మాట్లాడి మరల తమకు తెలియచేస్తామని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

**SRI ASADUDDIN OWAISI (Charminar) :** Madam Speaker, my party totally condemns the senseless killing of a legislator in front of his wife. I have been a Member of this august House for the last six and half years. This is the third time that a Member of this august House has been shot dead. There should be an end to this cycle of violence. We cannot allow or continue these senseless killings of legislators. I request the Government to find out ways and means to ensure stopping of these killings. This senseless violence, mindless violence should be stopped.

Many times we have seen Mr.Raghya Naik speaking for the upliftment of the tribals. I had the opportunity of meeting him several times. Our party totally condemns this act of yesterday, which is totally uncalled for. There can be no justification for such killings. Our party supports the measures announced by the Chief Minister. Thank you.

శ్రీ కె. చంద్రశేఖరరావు (సిద్దిపేట) ః శాసనసభ్యులు రాగ్యానాయక్‌గారు హత్యకు గురికావడం అత్యంత బాధాకరమయిన దురదృష్టకరమయిన విషయం. మొన్నటివరకూ మన మధ్యన ఉండిన వారు తీవ్రవాదుల చేతుల్లో హత్యకు గురి కావడం జీర్ణించుకోలేని స్థితి. దుఃఖాన్ని తట్టుకోగల స్థైర్యాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని కోరుతున్నాను. వారి కుటుంబానికి తెలంగాణా రాష్ట్ర సమితి పక్షాన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబాన్ని ఆదుకోవడం అత్యవసరం. వారుగిరిజన వర్గానికి చెందిన వారు. ప్రభుత్వం ప్రకటించిన సహాయక చర్యలన్నింటిని మేము సమర్థిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఒక నెల జీతం విషయంలో డిస్‌ప్యూట్ లేదు. దానికి అందరూ ఆమోదం తెలపవలసిన అవసరం ఉంది. మేము అంగీకరిస్తాము. వారి భార్యను కానీ, ఇంకెవరినయినా అక్కడ పోటీకి నిలబడితే అందరం సహకరిస్తాము. యునానిమస్‌గా ఎలక్ట్ చేయవలసిన అవసరం ఉంది. ఆ విషయంలో ఎవరికి డిస్‌ప్యూట్ అవసరం లేదు. అందరూ ఆ రీతిలో సహకరించవలసిన అవసరం ఉంది. రాజశేఖరరెడ్డిగారు ప్రతిపాదించినదానిని, ముఖ్యమంత్రిగారు అంగీకరించిన దానిని మేము సపోర్ట్ చేస్తున్నాము. మాకు అభ్యంతరం లేదు.

ఇక్కడ మనందరం ఒక యాస్పెక్ట్ చాలా సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో Left wing extremist violence is a sporadic violence. This has shaped into an organised violence. To contain organised violence ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించవలసిన అవసరం ఉంది. ఈ మధ్యనే స్పీకర్ ఛాంబర్స్‌లో , తమ సమక్షంలో హోమ్ మినిస్టర్ దేవేందర్‌గౌడ్‌గారు, అక్కడ కలిస్తే వారితో నేను సంభాషించాను. ఈ హింసకు ఖచ్చితంగా మనం ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం ఉంది. అందులో వివాదం లేదు. నాగరిక సమాజంలో రక్తపాతాన్ని , హింసను భరించే స్థితిలో ఏ సమాజము ఉండదు.

నిన్ననే మానవ హక్కుల సంఘం వారు నా దగ్గరకు వచ్చారు. వరంగల్ జిల్లాలో హనుమకొండ పోలీస్ స్టేషన్‌పై పీపుల్స్‌వార్ నక్సలైట్లు దాడి చేయడం తరువాత పరిణామాల నేపథ్యంలో పోలీసు కాల్పుల్లో నలుగురు చనిపోవడం వారిని పోలీసులే పట్టుకువెళ్లి చంపారని టి.విలో వార్తలు రావడం ఇవన్నీ జరుగుతున్నాయి. ఆ నేపథ్యంలో నిన్న ఏపిసిఎల్‌సి వారు నా వద్దకు

వచ్చారు. 65 మంది పేర్ల జాబితా ఇచ్చారు. ఈ 65 మంది ప్రభుత్వ ఉద్యోగులు. వీరిని రోజూ పోలీస్ స్టేషన్‌కు రమ్మనమని సంతకం పెట్టమని పెద్దగా హరాస్‌మెంట్ చేస్తున్నారు. మొన్న చంపిన వారిలో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగస్థులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కాదా, ప్రభుత్వ పేరోల్‌లో ఉన్నారు. వారిని ఐడెంటిఫై చేయడం కష్టం కాదు. ఈ విధంగా చేయడం ఏమిటని వారు అంటున్నారు. ఈ సందర్భంలో నేను రాజశేఖరరెడ్డిగారికి ఫోన్ చేశాను. ఏమి ఇష్యూఅని నేను అడిగితే, వారు చాలా బాధతో నాకు రాగ్యానాయక్ మృతికి సంబంధించిన విషయం చెప్పారు.

ఎప్పటికప్పుడు చర్చకు ఒక సుహృద్‌భావ వాతావరణం నెలకొల్పి ఈ హింసకు ఇక్కడే ఫుల్‌స్టాప్ పెట్టాలనే ప్రయత్నం జరుగుతున్న తరుణంలో ప్రతిపక్షాలుగా మేము ప్రభుత్వాన్ని అడిగాము. అందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఈ విధంగా, రాగ్యానాయక్ హత్యకు గురికావడం ఎంతవరకు సబబు? ఇలా జరిగిందని చెబితే వారంతా కూడా ఖండించారు. ఒక గిరిజన శాసనసభ్యుడి మీద ఇలా జరగడం జీర్ణించుకోలేని విషయం. We do not supprt this, we condemn thisఅని ఏపిసిఎలసివారు చెప్పడం జరిగింది. ఇది రెండు వైపులా ఉండాలి. ఒక వైపు నుండి స్పందన కాదు. ఈ వేదిక నుండి మేము ప్రభుత్వానికి, నక్సలైట్ గ్రూప్‌లకు వినయపూర్వక విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ రోజు జరుగుతున్న హింసా రక్తపాతం, సమాజం సహించే పరిస్థితిలో లేదు. రెండు వైపుల నుండి సంయమనం పాటించే సమయం కాబట్టి పరిష్కారం కనుక్కొంటేతప్ప గన్ ఫెన్సింగ్‌తో ప్రజాప్రతినిధులు ప్రతిఘటించుకోవడం అంటే అది అయ్యే పని కాదు.

ఉ.9.40

Any thing, which can save us, is only a social fencing. The gun fencing or police fencing cannot save us. ఆ రకమైన ఏర్పాట్లు జరగాలి. ఆ రకమైన వాతావరణం రావాలి. అందరం బాధ్యతాయుతంగా ఆలోచించి, ఈ సమస్యకి పరిష్కారం తీసుకురావాల్సిన అవసరం ఉంది. నేను ముఖ్యమంత్రి గార్కి విజ్ఞప్తి చేసేది ఏమంటే, ప్రభుత్వ బాధ్యత అధికముగా ఉంది. ఈ సమస్యపై ఏదో తడి తడి, పొడి పొడిగా, సమస్య వచ్చినప్పుడే మాట్లాడడం కాదు. మీరు అఖిలపక్ష సమావేశం పిలుస్తారా? శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారా, ఏమి చేస్తారనేది కాకుండా, వెంటనే ఏదో ఒక మార్గం కనుక్కోవాలి. మొన్న హోం శాఖ మంత్రి గారు మాట్లాడుతూ, అందరం కలిసి మట్లాడదామని, ఏదో ఒక లైన్ ఆఫ్ అప్రోచ్ తీసుకొందామని అన్నారు. ప్రజా ప్రతినిధులుగా పనిచేస్తున్న శాసనసభ్యులే, ఈ రోజు ఎక్కడ పడితే అక్కడ హత్యలకు గురికావాల్సిన పరిస్థితి వస్తున్నది. వీటిని నివారించడానికి, ఏమీ చేయడంలేదు. గతంలో ఎక్కడైతే హింస వచ్చిందో, ఎక్కడైతే అనేక కారణాలవల్ల వాయిలెన్స్ ఆర్గనైజ్ అయిపోయిందో, ఆయా, రాష్ట్రాలలో కానీ, దేశాలలో కానీ ఏ విధమైన పరిష్కార మార్గాలు కనుగొన్నారన్నది మనం అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ఈ రోజు మన సందర్భాన్ని అనుసరించి, మనం వ్యూహాన్ని రూపొందించుకోవాల్సి ఉంది. పోలీసులు ఏమి చెప్పినా, నక్సలైట్స్ ఏమి చెప్పినా no doubt, today defintely the left wing extremism is an organised violence in Andhra Pradesh. There is no doubt about it. ఈ ఆర్గనైజేషనల్ వాయిలెన్స్‌ని కండెమ్ చేయడానికి, ఈ రోజు పోలీసులు అనుసరిస్తున్న వ్యూహం సరిపోదు. It is improper. అక్కడ దళం పోయింది, ఇక్కడ దళం పోయింది, ఉనికి కోసమే చంపుతున్నారని పోలీసులు 30 సంవత్సరాల నుండి చెపుతున్నారు. నేను ప్రభుత్వాన్ని కోరేది ఏమంటే, ఇటువంటి సంఘటనల నుండి కలిగిన ఆవేదనలను, గుణపాఠాలుగా తీసుకొని, స్ట్రాటజిక్‌గా వ్యవహరించాల్సి ఉంది. ఏ ఒక్కర్నో నిందించి, ఒకరిపై ఒకరు నెపం పెట్టుకోవడం కాకుండా, సిన్సియర్‌గా ఓపెన్‌మైండ్‌తో దీనిపై ఎక్సర్‌సైజ్ చేయాల్సిన అవసరం ఉంది. దీని కోసం అత్యధిక బాధ్యత ప్రభుత్వం వహించాలి. యాజమాన్య బాధ్యతలో ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం ఓపెన్ మైండ్‌తో ముందుకు వచ్చి ఈ వాయిలెన్స్‌ని, హింసని అరికట్టాలి. ఖచ్చితంగా అంతం చేయాలని కోరుతున్నాను. చర్చల ద్వారా సమసలు పరిష్కారమౌతాయి కానీ, ఈ చంపుకోవడాలు, ఈ కొట్టుకోడాలను ఎవరు హర్షిస్తారు. ఇటువంటివి ఏ రకంగానూ, వాంఛనీయం కాదు. అనేక సంవత్సరాల పరిశోధనల ఫలితంగా ఈ నాగరిక సమాజం, ప్రజాస్వామ్యం ఆవిర్భవించింది. కంటికి కన్ను, పంటికి పన్ను , మీరు చంపండి, మేమూ చంపుతాము అనే భాష మారాలి. tone and tenor మారాల్సిన అవసరం ఉంది. మొన్న టీవిలో

ఇక ఇంటర్వ్యూ చూశాను. I am not trying to make any criticism. I am telling with sincerity. వరంగల్ జిల్లాకి సంబంధించిన ఎస్.పి.నో మరో పోలీస్ ఫీసరో మాట్లాడుతూ, " They are inviting their problem, they are inviting their death. " అనే పద్ధతిలో ఆవేశముతో, మాట్లాడారు. బాధ్యతతో ఉన్న వ్యక్తులు మాట్లాడాల్సిన పద్ధతి అది కాదని తెలియజేస్తున్నాను. ఈ ఇస్యూని అడ్రస్ చేయడంలో, ఈ రోజు మనం అనుసరిస్తున్న వ్యూహం విఫలఅయిందనడానికే రాగ్యానాయక్ హత్యా ఉదంతం అధ్యక్షా. మనం అనుసరిస్తున్న వ్యూహం సత్ఫలితాలు ఇస్తే, ఈ హత్య జరిగి ఉండేది కాదు. ఇటువంటివి నివారించాలంటే, క్రొత్త కోణములో పరిశీలించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో ఆలోచించిన పద్ధతిలో కాకుండా ఒకడుగు ముందుకేసి ఖచ్చితంగా ఆలోచించాలని కోరుతున్నాను. ప్రభుత్వం వైపు నుండి ఒక పిలుపునివ్వండి. You stop the violence అని ఎక్స్ట్రిమిస్ట్లకు చెప్పండి. అలాగే పోలీసు వారికి పిలుపు ఇవ్వండి. మొట్టమొదట వాయిలెన్స్ ఆగిపోతే మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. ఆ రకంగా ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని హింసను, విధ్వంశాన్ని, విద్వేషాన్ని ఆపడానికి ఏవిధంగానైనా వ్యూహం అవలంభించి, ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొంటే ఇంకా చాలా చేయవచ్చు. ఇప్పటికే చాలా ఆలస్యం జరిగింది. రాగ్యానాయక్ గారు అనుకోకుండా దుర్మరణానికి గురైనారు. వారి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇటువంటివి పునరావృత్తం కాకుండా, నక్సలైట్లు, తీవ్రవాద సంస్థలు ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రకమైన చర్యల ద్వారా, మీరు(నక్సలైట్లు) గెయిన్ చేసేది ఏమీ లేదు. రాగ్యానాయక్ గారు ఒక గిరిజన నాయకుడు, ఆయనకు వివాద రహితుడని పేరు ఉంది. ఆయనతో నాకు చాలా రోజుల నుండి పరిచయం ఉంది. ఇటువంటి వ్యక్తిని చంపడాన్ని నేను జీర్ణించుకోలేకపోతున్నాను. జరిగిన సంఘటన శోచనీయం. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా, వారు ఆలోచించాలని కోరుతున్నాను. రాగ్యానాయక్ గారి కుటుంబానికి తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ధీరావత్ రాగ్యానాయక్ గారు, నిన్న జరిగిన సంఘటనలో హత్యకు గురి కావడం జరిగింది. ఈ సందర్భముగా ముఖ్యమంత్రిగారు పెట్టిన సంతాప తీర్మానాన్ని నేనూ బలపరుస్తున్నాను. రాగ్యానాయక్ గారు ఒక ట్రైబల్గా బలహీన వర్గాలకు చెందిన శాసన సభ్యుడుగా, ఎంతో చురుకుగా మన మధ్యన ఉండేవారు. నా దగ్గరకు ఆయన వచ్చి, సార్, నేను ఒక వీకర్ సెక్షన్ నుండి శాసనసభకి రావడం జరిగిందని, నన్ను ఎంకరేజ్ చేయాలని అంటుండేవారు. నిన్న సాయంత్రం 4.10 ని.లకు వారి సతీమణి పోలీసు స్టేషన్కి వచ్చి చెప్పిందన్న విషయం, హెడ్క్వార్టర్స్ నుండి నాకు మెసేజ్ వచ్చింది. మా ఆఫీసర్లు ఈ విధంగా అన్ఫార్చునేట్ ఇన్సిడెంట్ జరిగిందని చెప్పగానే నాకు చాలా బాధ వేసింది. ప్రజా జీవితంలో ఒక శాసనసభ్యునిగా ఎదగడం అంటే, ఎంతో స్ట్రగుల్ చేస్తే తప్ప ఆ స్థాయికి రాలేరు. ఏదో కొంత మంది అప్పటికప్పుడు రావచ్చు. ఒక సర్పంచ్గా, సమితి ప్రెసిడెంట్గా, ఒక రాజకీయ పార్టీకి జిల్లా అధ్యక్షునిగా వారు పనిచేశారు. ఆ విధంగా రాజకీయాల్లో స్ట్రగుల్ చేస్తూ, చేస్తూ, వచ్చిన వ్యక్తి, మొట్టమొదటిసారిగా శాసనసభ్యునిగా గెలిచి ఇక్కడకు వచ్చారు. ప్రజలకు, తాను ప్రాతినిధ్యం వహించే ప్రాంతానికి, ఏదో చేయాలన్న తాపత్రయం ప్రతి శాసనసభ్యునిలోనూ ఉంటుంది. ఇతను ఏ పొరపాటూ చేయలేదు. ఈ ఉద్యమంతో సంబంధం లేదు. ఎవ్వరితోనూ తగాదాలు లేవు. కేవలం అతను ఒక శాసనసభ్యుడు. ఒక ప్రజా ప్రతినిధి. డెమాక్రెటిక్ సిస్టమ్లో ఒక ప్రజాప్రతినిధిగా ఎన్నిక కాబడ్డాడు, కనుకనే మేము ఇతన్ని చంపేస్తామనే పద్ధతిలోవారు దారుణంగా హత్య చేయడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఈ దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నిక కావడానికి అవకాశం ఇచ్చింది. కనీసం రెండు పూటల తిండి లేని వారు, అతి పేద కుటుంబాల నుండి వచ్చిన వారు ఈ రాష్ట్రములో, దేశములో అత్యున్నత పదవులకు వెళ్లడానికి ఈ డెమాక్రటిక్ సిస్టం అలౌ చేస్తోంది. దీంట్లో ఉన్న స్ట్రెంథ్ అటువంటిది. అటువంటి డెమాక్రటిక్ సిస్టమ్లో నిజమైన స్వేచ్ఛ, సమానత్వం, స్వాతంత్ర్యం ఉన్నందుకే, ప్రజాస్వామ్యంలో ఇక్కడకి అందరూ రాగలుగుతున్నారు.

ఉ.9.50

కనుక అలాంటి డెమొక్రసీలో ప్రజాప్రతినిధులుగా వున్న వ్యక్తులను, ప్రజల కోసం పని చేస్తున్న వ్యక్తులను, ఏ తప్పూ చేయని వ్యక్తులను, ఏలాంటి తగాదాలూ లేని వ్యక్తులనూ ఈ విధంగా దారుణంగా హత్య చేయడం, ఇది వాళ్ల ఒక సందేశం యివ్వదలచుకున్నట్లు వుంది. వారు ఏ విధమైన సందేశం యిస్తున్నారో ఒకసారి మనందరం ఆలోచించాలని తెలియజేస్తున్నాను. అదే సందర్భంలో నేను గౌరవ సభ్యులకు ఒక రిక్వెస్టు చేస్తున్నాను. చాలా మంది అనుకుంటారు. దీనితో మాకు ఏమీ సంబంధం లేదు. ఇది ఎక్కడో తెలంగాణాలోని కొన్ని జిల్లాలలో, కొన్ని ప్రాంతాలకు సంబంధించిన సమస్య. మాకు అసలు నక్సలైట్స్ అంటే తెలియదు. మేము ఆ ఉద్యమం గురించి వినలేదు. ఆ ఉద్యమంతో మాకు సంబంధం లేదని చాలా మంది అంటూ వుంటారు.

అదే విధంగా కొంత మందికి ప్రభుత్వ పరంగా గన్‌మెన్‌లను ప్రొవైడ్ చేయడం జరిగింది. అలాంటి వారు కొందరు కొన్ని చోట్లకు తమతోబాటు గన్‌మెన్‌లను తీసుకు వెళ్లరు. వదలి వెడతారు. నిన్న కూడా మీరు చూశారు. ముగ్గురు గన్‌మెన్‌లు వుండగా వారు ముగ్గురినీ తీసుకు వెళ్ల లేదు. వారు వున్నట్లయితే పరిస్థితి మరోలా వుండేదని పోలీసు ఆఫీసర్సు చెప్పారు. ఆ వచ్చే అయిదుగురు ముగ్గురు గన్‌మెన్ వున్నట్లయితే వచ్చే వారో కాదో. ఒకతను వుండటం మూలంగా ఆ గన్‌మన్ దగ్గర నుంచి గన్ లాక్కున్నారు. ముగ్గురు వున్నట్లయితే పరిస్థితి మరోలా వుండేదని అంచనా వేస్తున్నారు. ఎవరికి వున్న బాధలు వారికి వున్నాయి . పేద వర్గాల నుంచి వచ్చిన వారు. కనీసం ఒక కారును కూడా మెయిన్‌టెయిన్ చేయలేని పరిస్థితులలో చాలా మంది వున్నారు. చాలా మంది నాతో చెపుతూ వుంటారు. నాకు చాలా బాధగా వుంటుంది మీరు ఎప్పుడు మాట్లాడినా మీ గన్‌మెన్ ఎక్కడ అంటారు గాని, అసలా గన్‌మెన్‌లను మేము ఎక్కడికి తీసుకు వెళ్లి ఎక్కడ పెట్టాలి? వెహికల్ లేదు. నేను బస్సులో వెళ్లే వాడిని అతనిని ఎలా తీసుకు వెళ్లాలని అంటారు. ఎంతో మంది ఆ విధంగా కూడా బాధపడుతున్నారు. దాని మీద మనం ఏ విధంగా చేస్తే బాగుంటుందో ఒకసారి ఆలోచన చేయాలి. ముఖ్య మంత్రి గారు ఆ విషయమై ఆలోచన చేస్తున్నారు. చాలా మంది పరిస్థితి ఆ విధంగా వుంది పోనీ గన్ మెన్ వద్దు, అంటే పరిస్థితులు ఈ విధంగా వున్నాయి.

కనుక దయచేసి మీరు అందరూ కూడా మీకు ఈ ఉద్యమంతో సంబంధంలేదని అనుకోవద్దు. నిన్న నేను మా మంత్రులను అదే విధంగా రిక్వెస్టు చేశాను. ఎందుకంటే వాళ్లు డాక్యుమెంట్స్, వాళ్ల ధోరణి వాళ్ల పరిస్థితి రకరకాలుగా చేస్తున్నారు. వాళ్లు ఒక యుద్ధం ప్రకటించినట్లు ఎవరు వస్తే వాళ్లను చంపేస్తామన్న ధోరణితో ప్రవర్తిస్తున్నారు. అందుకు రాగ్యా నాయక్ గారి హత్య ఒక నిదర్శనమని తెలియజేస్తున్నాను. కనుక అందరూ జాగ్రత్త వహించాలి. వ్యక్తి గతంగా, ఏ వ్యక్తికీ సంబంధమని అనుకోకూడదు. అందరికీ సంబంధించిన విషయమని అందరూ ఆలోచన చేసి యంత్రాంగంతో కొద్దిగా సహకరించితే తప్ప మనం యిటు వంటి వాటిని నివారించలేము.

ఆ విధంగా లోకల్‌గా యంత్రాంగాన్ని సెన్సిటైజ్ చేయడం జరిగింది . ఆ విధంగా ప్రోగ్రాము యిస్తే కనీసం వాళ్లు ముందుగా కొంత అరెంజ్‌మెంట్స్ చేసుకోగలుగుతారు. ఆ విధంగా ముందుగా అడ్వాన్స్ ఇంటిమేషన్ యివ్వడం, లోకల్ ఆఫీసరులతో ఇంటరాక్ట్ కావాలని మీకు తెలియజేస్తున్నాను.

అలాగే చంద్ర శేఖర రావు మాట్లాడారు. మిగతా పెద్దలు చాలా విషయాలు మాట్లాడారు. ఏ విధంగా హింసకు దారి తీస్తున్నదీ చెప్పారు. ఇటు ప్రభుత్వానికీ, మనకు అందరికీ కూడా ఇక్కడ ఎవరికీ వ్యక్తిగత కక్షలు ఏవీ లేవు. ఈ సభలో వున్న ఏ వ్యక్తికీ కూడా నక్సలైట్స్‌తో కక్ష వుందని నేను అనుకోను. వ్యక్తి గతంగా కక్షలతో వుండవలసిన అవసరం లేదు. ప్రజాస్వామ్యంలో

మనం రాజ్యాంగ బద్ధంగా ఎన్నిక అయిన ప్రతినిధులము. ఈ రోజు అధికారంలో వున్నాము. అధికార పార్టీగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాము. మరి ఆ విధంగా ప్రభుత్వానికి బాధ్యత వుంది.

ఈ రాష్ట్రంలో వున్నటు వంటి ప్రజలయొక్క శాంతి భద్రతలను పరిరక్షించాలి. వారి ప్రాణాలను రక్షించాలి, ఆస్తులను రక్షించాలి . ఆ విధంగా ఒక సిస్టాన్ని ఫంక్షన్ అయ్యేలా చూడవలసిన బాధ్యత వుంది. ఈ విధమైన బాధ్యత ప్రభుత్వానికి వుంది. అవతలి వ్యక్తులు యింకో విధంగా మాట్లాడుతున్నారు. కనుక అందుకు ఏ విధమయిన పంథాను మనం అవలంభిస్తున్నాము, మనం ఏ విధమయిన పంథాను అవలంభించాలి అన్న దానిని గురించి ప్రభుత్వం చర్చ చేయడానికి సిద్ధంగా వున్నాము. అందుకు పొలిటికల్ పార్టీలన్నీ కలిసి మాట్లాడదాము. ఇది క్లియర్‌కట్‌గా ఒక ఇండికేషన్ వాళ్లు యిస్తున్నారు. They are not against the Government alone, but against the whole democratic system itself. ఈ విషయాన్ని బేసికల్‌గా అర్థం చేసుకోవాలని తెలియజేస్తున్నాను. ఒక వ్యవస్థ నే మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామనే ధోరణిలో వారున్నారు. కనుక వారు ఎవరినీ వదలిపెట్టరు. అధికార పార్టీ కనుక అధికారంలో ఉన్నారు, నిర్ణయాలు తీసుకుంటారు కనుక అధికార పార్టీ వ్యక్తులను చాలా మందిని వారు చంపుతున్నారు. మిగతా అందరినీ సమయం దొరికితే ఎవరినీ వదలరనే విషయం ఈ రాగ్యానాయక్ గారి సంఘటన తెలియజేస్తున్నది. మనం ప్రభుత్వపరంగా పంతాలు, పట్టింపులకు పోవలసిన అవసరం లేదు. చంద్రశేఖరరావు గారు చెప్పారు, I totally agree with him. నాకు తెలిసినంత వరకూ వారికి వ్యతిరేకమైన ఎటువంటి స్టాండూ తీసుకోలేదు. అందరిలా ప్రభుత్వంలో ఉన్నాము. ప్రజాప్రతినిధులుగా ఉన్నాం అన్నారు. He was not allowed even to cast his vote. ఆ రోజు అతను అక్కడకు వెళ్లలేకపోయారు. సిద్దిపేటకు వెళ్లి, ఓటు వేయలేకపోయారు. ఆ విషయం మనం మరిచిపోకూడదు. That is the situation. దీనిని అర్థం చేసుకుని, ఏ విధంగా ఈ సమస్యను పరిష్కారం చేసుకోవాలో, పరిష్కారం కావాలని మనందరం ఖచ్చితం గా ఆలోచించాలి. ఆ విధంగా ముందుకు పోవాలన్న ఆలోచన చేయాలి. ఈరోజు మనం ఎంతో ఖర్చు చేస్తున్నాం. మన రాష్ట్రంలో ఈ సమస్య లేకపోతే మన పిల్లలకు నాలుగు స్కూలు బిల్డింగ్సును కట్టుకునేవాళ్లం. రోడ్లు వేసుకునేవాళ్లం. పేదరిక నిర్మూలనకు మనం ఖర్చుపెట్టేవాళ్లం. We are forced to spend a lot of money on this machinery. ఇబ్బందులు పడుతున్నాము. ఆస్థి నష్టం జరుగుతున్నది. టెలికమ్యూనికేషన్సును డిస్ట్రాయ్ చేస్తున్నారు. స్కూలు బిల్డింగ్సు పోతున్నాయి. గవర్నమెంటు బిల్డింగ్సు అన్నీ బ్లాస్టు చేస్తున్నారు. ఈ విధమైన పరిస్థితులలో వాళ్లు చేస్తున్నదానిని గురించి మనం ఒకసారి ఆలోచించాలని తెలియజేస్తున్నాను. మనం పొలిటికల్ పార్టీలతో కూర్చుని మాట్లాడుకుని, రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి, రాష్ట్రం గురించి ఆలోచన చేయాలి. ఇది రాష్ట్రానికి వారు విసిరిన ప్రశ్న. ఏ విధంగా పరిష్కరించాలో తెలుసుకోవాలని, ఆలోచన చేయాలని తెలియజేస్తున్నాను.

వారి కుటుంబానికి ఇది చాలా బాధాకరమైన విషయం. ఈరోజు , వారి కుటుంబ పరిస్థితుల గురించి, రాజశేఖరరెడ్డి గారు వివరించినట్లు, వాళ్ల పార్టీ సభ్యులు వారి గురించి వారికి బాగా తెలుసు. వాళ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. వారి కుటుంబం రేపు ఎక్కడో ఏమో. మనం ఎవరి పనుల్లో వాళ్లం పడతాం. వారి బాధల్లో వారుంటారు. కాబట్టి ప్రభుత్వపరంగా మనం ఖచ్చితంగా ఆదుకోవడానికి అన్ని విధాలుగా సహకరించడం జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు ఇప్పుడే ఈ విధంగా ప్రకటన చేశారు. ఆ విధంగా సహకరించడం జరుగుతుంది. పొలిటికల్ పార్టీలలో we must send a message. వారడగడం, ముఖ్యమంత్రి గారు వెంటనే రెస్పాండ్ కావడం, it is not just a gesture. వాళ్ల కుటుంబానికే కాదు It is a message to the Naxalites. It is a message to the terrorist-organisations. మేము అందరం above political lines సమస్య వస్తే నిలబడతామని అనడానికి యిది ఒక నిదర్శనం , ఒక మెసేజ్. నేను ఆనందంగా సంతోషంగా ఈ విషయాన్ని అభినందిస్తున్నాను. అన్ని పొలిటికల్ పార్టీలు మేజర్ నిర్ణయం తీసుకున్నాము. ఇది ఒక సందేశం యిచ్చినట్లు అవుతుందని తెలియజేస్తున్నాను. As long as ఈ దేశ ప్రజల, ప్రజానీకం కోరుకున్నన్ని రోజులూ ప్రజలు ఈ డెమోక్రటిక్ సిస్టమ్‌ను ఏలాంటి శక్తులూ ఆపలేవని వారికి మెసేజ్ యివ్వాలని శాసన సభ ద్వారా వారికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వారి కుటుంబ

సభ్యులకు  సాను భూతిని తెలియజేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులు చాలా చిన్న  పిల్లలు. అక్కడ ఆ సంఘటన జరిగిన సందర్భంలో అక్కడ వున్న వారంతా చెల్లాచెదరయ్యారు.  ఆయన భార్య కంప్లైంట్ చేశారు.  వారి కుటుంబం అంతా చాలా బాధలో వుంది.  వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని యివ్వాలని కోరుకుంటున్నాను. ఆ కుటుంబాన్ని మన స్వంత కుటుంబంగా  భావించి  వారికి అన్నివిధాలుగా సహకారం అందించాలని, మనోధైర్యాన్ని యివ్వాలని భగవంతుడిని కోరుతూ మీ ద్వారా ముఖ్య మంత్రి  గారు చేసిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, ఇవ్వాళ చాలా బాధాకరమయినది. మన ప్రజాస్వామ్యంలోనే బాధాకరమైన దినమని తమ ద్వారా తెలియజేస్తున్నాను. నల్గొండ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధి మంత్రివర్యులు మాధవరెడ్డి గారు తీవ్ర వాద దుశ్చర్యలకు బలి అయితే, గత సంవత్సరం ఇదే సభలో మనం సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెట్టాము.  మళ్లీ యిదే రోజు నల్గొండ జిల్లాకు చెందిన స్వామ్య వాది రాగ్యా నాయక్ గారికి సంతాప తీర్మానాన్ని పెడుతున్నాము.
ఉ.10.00

ఎప్పుడు నవ్వుతూ  ప్రజాస్వామ్యానికి కట్టుబడ్డ వక్తి,గిరిజన కుటుంబానికి చెందిన వ్యక్తి శ్రీ రాగ్యానాయక్‌గారు కూడా తీవ్రవాదులయొక్క దుశ్చర్యలకు బలైపోయారు.  ఈ నాడు ఒక అనుమానం రేకెత్తుతుంది.  వీళ్లకి సిద్ధాతం అంటూ ఉందా అని ఒక అనుమానం వస్తుంది.  ఈ నాడు ఇవాళ కేవలం తీవ్రవాదులు  టెర్రరిస్టు యాక్టివిటి తప్ప సిద్ధాంత వుందా  అనేది ప్రతి ఒక్కరికి  అనుమానం వస్తుంది.  ఒక దోపిడి తనానికి , అరాచకానికి తప్ప సిద్ధాంత పరంగా  ఈ సమాజంలో  మార్పు తీసుకురావడానికి  కాని ఎవరికైనా  అన్యాయం జరిగితే  న్యాయం కోసం పోరాడుతున్న వ్యక్తులం మటుకు  వాళ్ల కార్యక్రమం ఏమాత్రం రుజువు చేయడం లేదు అని చెప్పి మీ ద్వారా తెలియచేస్తున్నాను.  కొద్ది రోజుల క్రితం ఈ సభలోనే  ప్రతిపక్షాలు కోరిన మీదట  వెంటనే ప్రభుత్వం స్పందించి  మేము  మాట్లాడడానికి సిద్దంగా ఉన్నాము అన్నాము.  ప్రజాస్వామ్యబద్ధంగా ఈ దేశం యొక్క రాజ్యాంగ బద్దంగా  ఏ కార్యక్రమాలకు అయినా సరే  ఈ ప్రభుత్వం సిద్దంగా వుంది. మేము అరాచకత్వాన్ని కోరుకొనడంలేదు, జనజీవనస్ర వంతిలోకి  రాజ్యాంగ బద్దంగా వ్యవహరించడానికి  విశ్వాసం ఉంటే  మేము చర్చలకు సిద్దంగా ఉన్నాము.  ఈ మారణకాండకు స్వస్తిపలకడానికి  సిద్దంగా ఉన్నామని చెప్పి న కొద్ది రోజుల తరువాత 4,5 రోజులకే  ఈ కార్యక్రమానికి పాలుపడ్డారు.  అసలు వాళ్లకు రాజ్యాంగం పట్ల విశ్వాసం ఉందా? నమ్మకం ఉందా  ? ఒక అనుమానం వస్తుంది.  ఆ విధంగా  ప్రకటించిన  వారు  ఏమి  ఆశిస్తున్నారు?  ఏమి  ఎదురు  చూస్తున్నారు?  మనం అందరం కూడా చర్చించుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఈ నాడు రాగ్యానాయక్‌గారు ప్రజాస్వామ్యానికి  ఒక ఆదర్శమైన వ్యక్తి అని  చెప్పి  మీ ద్వారా మనవిచేస్తున్నాను.  ఈ నాడు పొలిటీషియన్సు  క్రెడిబులిటి ఈజ్ ఎట్ స్టేక్.  అటువంటి తరుణంలో ఈ నాడు ప్రజలు ప్రజాప్రతినిధుల పట్ల  నమ్మకం కోల్పోయిన తరుణంలో  రాగ్యానాయక్‌గారు సింప్లిసిటీవల్ల  ప్రతిఒక్క ప్రజాప్రతినిధి  ఆదర్శంగా నిలచిపోవాలని చెప్పి మీకు మనవిచేస్తున్నాను.  ఇవాళ ఈనాడులో ఒక వార్త చదివాను.  కొంతమంది పాత్రికేయులు  ఆయన దగ్గరకు వెళ్లి  ఏమిటి మీ యొక్క పార్టీని మారుస్తున్నారని  చెప్పి పత్రికల్లో వార్తలు వస్తున్నాయి మేము వింటున్నాము అని చెపితే  వారు స్పందించిన విధానం చూసినట్లయితే  చరిత్రలోనే వారు నిలచిపోతారు. ఒక ఆదర్శమైన రాజకీయవేత్త అని మీకు మనవిచేస్తున్నాను.   ఒక పార్టీ  సింబల్ మీద గెల్చి  మరొక పార్టీకి మార డం అనేది ఎంతవరకు సమంజసంగా ఉంటుంది, ఎంతవరకు  నీతివంతంగా  వుంటుందని చెప్పి వారు ఎదురు ప్రశ్నించారు.  ఒక సామాన్యమైన వ్యక్తి అట్టడుగు స్థాయి నుంచి  పైకి వచ్చిన వ్యక్తిని  టెర్రిజం పేరుతో ఈ దుశ్చర్యకు పాలుపడుతునాన్వరు అంటే  అఘాయిత్యానికి వారు ఎంపిక చేశారు అంటే  ఏ విధంగా సమాజం వాళ్లను  క్షమిస్తుందని నేను ప్రశ్నిస్తున్నాను.  ఇటువంటి అర్దం లేని అఘాయిత్యాలు అన్నీ కూడా కట్టిపెట్టి  ఇప్పటికైనాసరే  జనజీవనస్రవంతిలోకి వచ్చి  రాజ్యాంగ బద్దంగా  కార్యక్రమాలలోపాల్గొనే అవసరం ఎంతైనా వున్నది.  ఈ నాడు హ్యూమన్ రైట్స్  ఆర్గనైజేషన్  లేకపోతే  నక్సలిజం అనే కార్యక్రమం ముసుగులో అఘాయిత్యాలు  మనం అర్దం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుందని  నేను ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. ఈ నాడు

దురదృష్టం, రాగ్యానాయక్‌గారు ఇటువంటి అఘాయిత్యానికి బలిఅవుతారని మనం ఎవ్వరం అనుకోలేదు. కొద్ది రోజుల క్రితమే ముసి, ముసి నవ్వులతో నా చాంబర్‌కు వచ్చారు. ఎప్పుడు చిరునవ్వు తప్పితే ఆయన క్రోధం అనేది ఏమిటో ఆయన ఎరగడు. నేను డి.డి.ఆర్.సి. సమావేశంలో పాల్గొన్నప్పుడు కూడా వారు ఏదైనా తీవ్రంగా విభేదించినప్పుడు కూడా he could not conceal simplicity in his feelings. అటువంటి వ్యక్తిని మనం కోల్పోవడం అంటే అంతకంటే దురదృష్టకర పరిణామం మరొకటి లేదని చెప్పి మనవిచేస్తున్నాను. ఈ నాడు పార్టీ నాయకులు కూడా స్పందించిన తీరు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సభలో ప్రతి ఒక్కరు కూడా వారియొక్క ఆమోదం తెలియచేసిన తీరు ఎంతో మంచి నిర్ణయం అని చెప్పి నేను భావిస్తున్నాను. ఈ నాడు పార్టీలకు అతీతంగా రాష్ట్రం అంతటా ఒకటిగా ఈ యొక్క తీవ్రవాదాన్ని ఎదొర్కొంటామని చెప్పి మెసేజ్ ఇవ్వడం జరిగింది. దీనికి ఎంతో స్పందించవలసిన అవసరం వుంది. ప్రతిపక్షనాయకులు, ముఖ్యమంత్రిగారు స్పందించిన రీతి చూసినట్లయితే సరైన విధానంలో మనం నడిచిన రోజున టెర్రిజం మనం అంతం మొందించగల్గుతాము. అంతం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. రాగ్యానాయక్‌గారి కుటుంబ సభ్యులకు వారి భార్యకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి (రామన్నపేట) : అధ్యక్షా, దివంగత రాగ్యానాయక్‌గారు లేనిలోటు మా జిల్లాలో ఇప్పట్లో తీరేది కాదు. ఆయనతో నాకు గత 25 సంవత్సరాలనుంచి దగ్గర సహచర్యం వుంది. నిరుపేద కుటుంబంలో పుట్టి అంచలంచలగా పైకి వచ్చినటువంటి వ్యక్తి. అతడు మార్కెట్ కమిటి అధ్యక్షుడుగా, సమితి అధ్యక్షుడుగా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా , శాసన సభ్యునిగా ఎన్నో పదవులు అలంకరించి అన్నిటిలోను కూడా గౌరవం పొందిన వ్యక్తి. మన మధ్య ఈరోజు లేకపోవడం మేము ఎంతో విచారిస్తున్నాము. ఆయన లోటు ఎట్లా పూడ్చాలో మాకు ఇప్పటికి కూడా అర్థం కాకుండా వుంది. ఇప్పుడు మా నాయకుడు పెట్టినటువంటి ప్రతిపాదనలు ముఖ్యమంత్రిగారు చాలా ఉదారత్వంతో దానిని అంగీకరించడం చాలా గొప్ప విషయం . ఈ రకంగా పోయినట్లయితే సుహృధ్భావం పెరిగి మనందరం కూడా కలసికట్టుగా పనిచేసే అవకాశాలు ఉంటాయి. ఇది ఎదో ఒకరి విషయంలో జరిగింది. మేము వారి హిట్ లిస్టులో లేము కాబట్టి మాకు ఎలాంటి ప్రమాదం లేదు అర్ధరాత్రి కూడా తిరుగుతూ వస్తున్నటువంటి వాళ్లం . ఇప్పుడు అర్థం అయినది ఏమంటే అమాయకుడు, బీదవాడు అయిన పెద్యాలు జాతికి చెందిన వ్యక్తిని అప్పటికప్పుడు దొరికినందుకు వారు కాల్చివేసిన తరువాత మాకు కూడా ద్రిగ్భ్రాంతి కలిగింది. అసలు ఏమిటి ఎక్కడికి పోతుంది, ఏమి చేస్తున్నాము? మనందరం క్షేమంగా ఉంటామా అనేది ఇప్పుడు మాకు బోధపడకుండా వుంది ఇది పరాకాష్టకు పోయింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఒకటి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఎందరో ఎన్నో సూచనలు చేశారు, ఎన్నోసార్లు మాట్లాడారు ఎంతవరకు ఫలితాలు సాధించాము. దయచేసి ముఖ్యమంత్రిగారు ఇప్పటికైనా హైపవర్ కమిటీ వేయండి, అన్నీ పార్టీల వాళ్లతో కలసి వేయండి అటో, ఇటో తేల్చివేయండి. కమిటితో ఏదైనా కుదురుతుందో, కుదురుతుంది, లేకపోతే కుదరదని నిర్ణయానికి రండి. మీరు అందరూ సహకరించాలని మీరు అడగడం, మేము సహకరిస్తామని మేము అనడం, కాలం దాటి పోయింది. ఎంతోమంది ప్రముఖులు ఇప్పటికే దివంగతులు కావడం జరిగింది. ఇకముందు జరగడానికి వీలులేదు. ప్రజాస్వామ్యంలో మనం గట్టిగా ఉండగల్గుతాము, మాట్లాడగల్గుతాము, సమస్యలు తీర్చగల్గుతాము. ఒక నిర్ణయానికి రాకపోయినట్లయితే చాలా బాధపడవలసి వస్తుందని నేను మనవిచేస్తున్నాను. వారి కుటుంబానికి కావలసినటువంటి వసతులు కల్పిస్తామని ముఖ్యమంత్రిగారు అన్నారు , చాలా సంతోషం . ఇదివరకు మాధవరెడ్డిగారికి చేసినట్టుగా కొన్ని స్మారక చిహ్నాలు ఆయనకు కూడా దేవరకొండలో, మిర్యాలగుడాలో పెడితే మంచిది. అది కూడా మీరు ఆలోచించండి. ఇవాళ మీరు మిర్యాలగుడా వెళుతున్నారు కాబట్టి అక్కడ ఎనౌన్సుమెంటు చేస్తే బాగుంటుంది. ఎంఎల్ఏలకు ప్రభుత్వం వారు లోను ఇస్తే చిన్న మారుతీ కార్లు, ఎంబాసిడర్ కార్లు కొంటున్నారు. దాని వల్ల ఎవరిని తీసుకొని వెళ్లాలన్నా అవకాశం లేదు కాబట్టి మీరు కనీసం సుమో కారు కాని లేకపోతే జీపుకు అవకాశం ఇవ్వండి. ఇద్దరు , ముగ్గురిను ఇస్తే తీసుకొని వెళ్లే దానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా శాసన సభ్యులు అందరు కూడా తెలుసుకోవలసిన అవసరం వున్నది. మనలో ఇటువంటి వాళ్లు పోవడంవల్ల ఒక్క అసెంబ్లీకే కాదు దేశానికి నష్టం అవుతుంది. ట్రైబల్స్‌లో ఇద్దరు, ముగ్గురు నాయక్‌లు

ఉన్నారు అటువంటి వాళ్లలో ఒకడు పోయాడు. మిగతా వాళ్లు కూడా అనుభవజ్ఞులు, ఇటువంటి వాళ్లు పోయినట్లయితే చాలా నష్టదాయకం .

ఉ. 10.10

అనుభవజ్ఞులైన వారు పోతే తాత్కాలిక నష్టం కాదు, శాశ్వత నష్టం ఏర్పడుతుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు ఇతర నాయకులతో మాట్లాడి ఒక కమిటీ ఖచ్చితంగా వేయాలని మనవి చేస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ భగవంతుడు వారి ఆత్మకు శాంతి ప్రసాదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎ.ఉమా మాధవరెడ్డిః అధ్యక్షా, నల్గొండ జిల్లా దేవరకొండ నియోజక వర్గంలో ఎన్నిక కాబడిన నా తోటి శాసన సభ్యులైన శ్రీ రాగ్యానాయక్‌గారు మృతి చెందారని నాకు తెలియచేసినప్పుడు చాలా బాధ కలిగింది. వారు ఆ జిల్లాలో మంచి పేరున్న వ్యక్తి. వారు ఒక నిరుపేద గిరిజన కుటుంబంలో పుట్టి, ఆ కాలంలోనే ఉన్నత విద్యనభ్యసించి ప్రజలకు సేవ చేయాలనే ధృ కృధంతో రాజకీయాలలోకి అడుగు పెట్టి అంచెలంచెలుగా సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంట్‌గా , శాసనసభ్యుడిగా ఎన్నిక కాబడి, ప్రజలలో ఎంతో మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి. వారితో నా పరిచయం చాలా తక్కువ కాలమే అయినప్పటికీ వారు కనపడ్డప్పుడల్లా అమ్మా బాగున్నారా అని అడిగేవారు. ఆయన చనిపోవడం నాకెంతో బాధాకరంగా ఉంది. ఇటువంటి నాయకుడిని కోల్పోయిన మా నల్గొండ జిల్లా దేవరకొండ నియోజక వర్గానికి ఎంతో తీరని లోటని తెలియచేస్తున్నాను. ప్రజలలో తిరుగుతూ, ప్రజాభివృద్ధి కోసం పాటుపడుతున్న ఇలాంటి నాయకులను పొట్టన పెట్టుకోవడం ఎంతో దురదృష్టకరం . ఎందుకంటే ప్రజులలో సేవ చేయడం వారి అభివృద్ధి కోసం పాటు పడడమే ఈ నాయకులు చేసిన తప్పా అని మీ ద్వారా వారిని అడుగుతున్నాను. గతంలో కూడా స్వర్గీయ మాధవరెడ్డిగారిని ఇదే రీతిగా చేశారని మీ అందరికీ తెలుసు. అలాంటి నాయకులను పొట్టన పెట్టుకుంటే వారికి జరిగే లాభం ఏమిటో నాకు అర్థం కాకుండా ఉన్నది. ఈ హత్యలన్నిటిని అందరూ మానవత్వంతో ఖండించాలని మీ ద్వారా కోరుతున్నాను. వాటి గురించి ప్రతి ఒక్క పార్టీ మాట్లాడాలి. వారి కుటుంబ సభ్యులకు కలిగిన బాధ నాకు కూడా తెలుసు. ఈ బాధను నేను కూడా అనుభవించాను. అందువల్ల వారి బాధను నేను అర్థం చేసుకోగలనని తెలియ చేస్తున్నాను. వారి సతీమణికి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలిగించాలని కోరుకుంటూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, రాగ్యానాయక్‌గారి మృతి నిన్నటిదాకా మనం అనుకున్న ఆలోచనలకు వ్యతిరేకంగా ఉంది. కొంత మంది పెద్దలు ఆలోచించిన దానికి విరుద్ధంగా మేమున్నామని తెలిపే సంకేతమని తెలియచేస్తున్నాను. మాకు ఈ ప్రజాస్వామ్యం వద్దు, ఈ పాలనే వద్దు, ఈ యొక్క విధానమే వద్దని చెప్పి ఒక మంచి సిద్ధాంతం కోసం 1969కంటే ముందు పశ్చిమ బెంగాల్‌లో నక్సల్‌బరిలో ప్రవేశపెట్టిన ఈ నక్సలిజమ్‌లో ఆనాడు మేధావులు, తెలివిగల వారున్నారు. ఆనాడు ప్రజలందరికీ సరైన న్యాయం జరగడం లేదని ఈ ఉద్యమం ప్రవేశపెట్టామని చెప్పే వారు. కాని మారిన కాలపరిస్థితులలో వారు ఆ రోజు చెప్పిన సిద్ధాంతాలకు, ఈ రోజు వారు చేసే పనులకు వైరుధ్యం ఉంది. కాబట్టి ఆనాటి ప్రభుత్వ విధానాలు వేరు. ఈనాటి విధానాలు వేరు. ప్రజలకు వారు క్రమంగా దూరం అవుతూ ప్రజలను హింసించే పరిస్థితులు, ఈ రోజు వున్నందున ఆ ఉద్యమానికి ప్రజలు దూరం అయ్యారు. అందువల్ల వారి యొక్క స్ట్రేటజిలో, విధానంలో, వ్యకిత్వంలో , హైరార్కిలో తేడా వచ్చింది. ఉన్నతమైన భావాలు గల వారు, ప్రజా అభివృద్ధిని, ప్రాంతం యొక్క అభివృద్ధిని కాంక్షించే అభిలాష ఉన్న వ్యక్తులు ఉన్నారనటానికి అవకాశం లేదు. గతంలో ప్రభుత్వం కొన్ని కార్యక్రమాలను అటెండ్ చేయలేకపోతే మనం అనుకోవచ్చు. ఆనాడు చెప్పిన కార్యక్రమాలకు అనుగుణంగా సమాజంలో ఉన్న పరిస్థితులన్నింటిని చక్కదిద్దడానికి మనం ప్రయత్నం చేసినప్పుడు ప్రజలు వారికి దూరమయ్యారు. ప్రభుత్వ విధానాల వల్ల, గత ఐదారు సంవత్సరాలుగా మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషి వల్ల , గ్రామీణ ప్రజలు నక్సల్స్‌ను తమ ఊరికి రావద్దని, మీరు వస్తే మా ప్రాంత అభివృద్ధి ఆగిపోతుందని ఆదిలాబాద్ జిల్లాలో

వారిని లోనికి రానిచ్చే పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితిని తీసుకురావడం కోసం వారి హైరార్కీలో సిద్ధాంత పరంగా ఉన్న వ్యక్తులు దూరం అవడం ద్వారా అమాయకత్వంతో చేసే కార్యక్రమాలకు ఉదాహరణ రాగ్యానాయక్‌గారి మరణం . దయచేసి మనందరం కూడా ఇటువంటి మూర్ఖత్వమైన విధానానికి, ఆవేశపూరితమైన విధానానికి, తెలియని విధానానికి ముగింపు పలకవలసిన అవసరం వుంది. గౌరవసభ్యులు పురుషోత్తమ రెడ్డిగారు చెప్పినట్లు ఈరోజు రాగ్యానాయక్ గారు కావచ్చు, రేపు ఇంకొకరు కావచ్చు. వారు చెప్పిన దానిలో ఈషణ్మాత్రమైనా తప్పులేదని తెలియ చేస్తున్నాను. వారు ఎవరినీ వదలరని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. వారికి ప్రతికూలంగా మాట్లాడితే బ్రతకమని, మాట్లాడకుండా ఉంటే బ్రతుకుతామని అనేది కూడా తప్పని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను. ప్రజాస్వామ్యానికి ఏ ఒక్కళ్లను దూరం చేయడానికి అవకాశం లేదు. సమస్యలు వచ్చినప్పుడు ప్రజాస్వామిక పద్ధతుల్లో పరిష్కరించుకోవాలే తప్ప దానికి భిన్నంగా వెళ్లే అవకాశాలు లేవు. తాత్కాలికంగా వచ్చే ఇబ్బందులను, శాశ్వత యిబ్బందులను అధిగమించడం కోసం ప్రభుత్వం చేయగలిగిన వరకు చేసుకుంటూ పోతోంది. ప్రజల్లో ప్రభుత్వం పట్ల వున్న వ్యతిరేకతను దూరం చేయడానికి, ఆయా ప్రాంతాల ప్రజలలో ఉన్న ప్రభుత్వ వ్యతిరేక అభిప్రాయాన్ని దూరం చేయడానికి చేస్తున్నాం . గ్రామాల్లో ప్రభుత్వ వ్యతిరేకతను తయారుచేస్తూ, ప్రజాప్రతినిధులను అటాక్ చేయడానికి వారు ఏదయితే వ్యూహం చేసుకుంటున్నారో, దాన్ని ఛేదిస్తూ ప్రభుత్వం స్థిరమైన అభిప్రాయాలతో ముందుకు వెళుతుంది. గతంలో ఉన్న ఇన్‌కన్‌సిస్టెన్సీ ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా మాట్లాడడం వల్ల తప్పులు వచ్చాయేమో కాని ప్రభుత్వం రాజీ పడకుండా ముందుకు వె ళ్లిన సందర్భాలు తెలుసు. భవిష్యత్తులో అలాగే వెళతాము. ప్రజాస్వామ్యబద్ధంగా చేయవలసిన కార్యక్రమాలు చేస్తే ఈ రక్తపాతాన్ని ఆపవలసిన బాధ్యత మన మీద ఉందని తెలియచేస్తున్నాను. రాగ్యానాయక్‌గారి కుటుంబానికి సంతాపాన్ని తెలియచేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని, చిరునవ్వులు చిందిస్తూ ఉండే వ్యక్తిని ఈ సభ కోల్పోయినందుకు చింతిస్తూ సెలవు తీసుకుంటున్నాను.
ఉ.10.20

శ్రీ పి. గోవర్ధన రెడ్డి (మునుగోడ్) ః అధ్యక్షా, రాగ్యా నాయక్ గారు లేరు అని అనుకోవడానికే మనసు ఒప్పుకోవడం లేదు. ముఖ్యంగా మా నల్గొండ జిల్లా ఈ ఎన్నికల తరువాత ఇద్దరు ప్రముఖ ప్రజాప్రతినిధులను కోల్పోయింది. ఆ మధ్య మాధవ రెడ్డి గారు..... ఇప్పుడు రాగ్యా నాయక్ గారు. రాగ్యా నాయక్ గారు ఎప్పుడూ నవ్వుతూ అందరినీ పలకరించేవారు. ఆయనతో గత 30 సంవత్సరాలుగా నాకు సన్నిహిత సంబంధముంది. విద్యార్థి నాయకుడిగా, యువజన కాంగ్రెస్ నాయకుడిగా, సర్పంచ్‌గా, సమితి అధ్యక్షులుగా రాజకీయాల్లో స్వయంశక్తితో పైకి వచ్చారు. వారు అందరితో ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా కలిసిమెలిసి తిరిగేవారు. రాగ్యానాయక్ గారు మన మధ్య లేరన్న విషయమే ఊహించలేకపోతున్నాను. ఆయన లేని లోటు మా నల్గొండ జిల్లాకే కాదు మొత్తం మా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి తీరనిది. ఆయన పేదతనాన్ని దృష్టిలో పెట్టుకొని మా నాయకులు శ్రీ రాజశేఖర రెడ్డి గారు ప్రత్యేకంగా చేసిన ప్రపోజల్‌కు వెంటనే ముఖ్యమంత్రి గారు స్పందించడం, ఆ తరువాత జరిగిన పరిణామాలు అందరికీ తెలిసిందే. నాకు మా నల్గొండ జిల్లా పోలీసులు రెండు మూడు రోజులకొకసారి ఫోన్ చేసి మీరు ఎక్కువగా తిరుగుతున్నారు, జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తుంటారు. అయితే నేను దానిని సీరియస్‌గా తీసుకోకుండా ప్రజల మధ్య మామూలుగానే తిరుగుతుంటాను. అయితే రాగ్యానాయక్ గారు ఒక ట్రైబల్ అని చూడా చూడకుండా ఆయనను దారుణంగా కాల్చి చంపడం చూస్తుంటే వాళ్ల హిట్ లిస్ట్‌లో నేను ఎప్పటి నుండో ఉన్నాను కాబట్టి కొంత ఆలోచించవలసివస్తున్నది. ఏదియేమైనా ఒక ట్రైబల్ అని కూడా స్పేర్ చేయకుండా అతి దారుణంగా చంపడం చూస్తుంటే వారి మీద ఏ మాత్రం విశ్వాసం లేకుండా పోతున్నది. దీని అన్ని రాజకీయ పార్టీలు కూర్చుని చర్చించి ఏవిధంగా సాల్వ్ చేయాలో ఆలోచించవలసిన అవసరమున్నది. రాగ్యానాయక్ గారి మృతి పట్ల వారి కుటుంబానికి నా తీవ్రమైన సానుభూతిని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలిగించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి.రాజ్యలక్ష్మి (సిరిపూర్) ః అధ్యక్షా, దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రత్యేకించి గిరిజన శాసనసభ్యులు శ్రీ రాగ్యానాయక్ గారిని చంపడాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ రోజు నక్సలైట్ల అమానుష చర్యల వల్ల ఎంతో మంది ప్రజా

నాయకులు, ప్రజల అభిమానం ఉన్న నాయకులు ప్రాణాలను కోల్పోతున్నారు. గిరిజనుడని కూడా చూడకుండా రాగ్యానాయక్ గారిని చంపడం దారుణం. ఈ విషయంలో అన్ని పార్టీల వారు కూడా ఏకమై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. నక్సలైట్ల చర్యల వల్ల గ్రామాలలో ఉన్న ZPTCలు, MPPలు గ్రామాల్లో తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయి. తెల్లవారితే చాలు ఏం జరుగుతుందో, ఎవరు ఉంటారో, ఎవరు పోతారో అన్న భయంతో గడపవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీని పరిష్కరిచడంలో భాగంగా MPTC లకు, ZPTCలకు కూడా గన్‌మెన్‌లను ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది.అయితే ఎంత మందికి ఈ గన్‌మెన్‌లను పెట్టుకోవడానికి ఆర్థిక స్తోమత ఉందన్న విషయం కూడా ఆలోచించాలి. ఈ మధ్యనే తిర్యాని మండలంలో జరిగిన సంఘటన మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆ మండల ZPTC హత్యకు గురియైన విషయం అందరికీ తెలిసిందే. ఆయనకు గన్‌మెన్ ఉన్నట్లయితే ఆయన బ్రతికివుండేవారేమో అనిపిస్తుంది. కాబట్టి వారికి గన్‌మన్ పెట్టుకునే సౌకర్యంతో పాటు వారి ఆర్థిక స్తోమతను కూడా దృష్టిలో పెట్టుకొని నిర్ణయించవలసిన అవసరముంది.

నా నియోజకవర్గం విషయానికి వస్తే నా భర్త పురుషోత్తమ రావును కూడా వాళ్ళు ప్రజల మధ్య ప్రజా కార్యాలయంలో కాల్చి చంపిన సంగతి అందరికీ తెలిసిందే. నా భర్త ఇదే శాసనసభలో వుండే వారు, ఆయన గురించి నాకంటే మీకే ఎక్కువ తెలుసు . ఆయనను చంపి వారు ఏమి సాధించారో నాకైతే తెలియదు. కాని నా నియోజకవర్గ ప్రజలు మాత్రం చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ తెల్లవారితే నా భర్త నియోజకవర్గంలోని ప్రజల అవసరాలకు స్పందించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేవారు. దాదాపు పది సంవత్సరాలు వారికి సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించే వారు. ఈవిధంగా ప్రజల్లో మంచి పేరున్న నాయకులను, మాధవరెడ్డిగారు, శ్రీపాదరావు గారులాంటి వారిని ఎంచుకుని చంపడం జరిగింది. ఈవిధంగా జరుగుతున్న సంఘటనల వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు పోలీసులు వారికి(నక్సలైట్లకు) అన్నం పెట్టారా? అని, మరొక వైపు పోలీసులు వచ్చారా? అని నక్సలైట్లు, ఈవిధంగా వారి మధ్య ప్రజలు నలిగిపోతున్నారు. వారు ప్రజలనే కాకుండా ప్రభుత్వ ఆస్తులను కూడా ధ్వంసం చేస్తూ తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్న ఈ చర్యలను ముక్త కంఠంతో ఖండించవలసిన అవసరం వుంది. ఈవిషయంలో ముఖ్యమంత్రిగారు స్పందించి ఇకపై ఇటువంటి చర్యలు జరుగకుండా నాలాగా భర్తలను కోల్పోయిన, తండ్రులను కోల్పోయిన కుటుంబాల వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ సందర్భంలో రాగ్యానాయక్‌గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చవలసిందిగా భగవంతున్ని ప్రార్థిస్తూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ 10.30

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్) : అధ్యక్షా, నిన్నటి రోజు మహబూబ్‌నగర్ జిల్లా, అమ్రాబాదు మండలం, మద్దిమడుగులో గల ఆంజనేయస్వామి దేవాలయంలో జరిగే ఉత్సవంలో పాల్గొనడానికి భార్యాపిల్లలు, అనుచరులతో వెళ్లిన రాగ్యానాయక్ గారిని నక్సలైట్లు చంపివేయడం చాలా విచారకరం, చాలా బాధాకరం . నిన్నటి రోజు పంచాయితీరాజ్ శాఖా మంత్రిగారి సమక్షంలో వరంగల్ జిల్లా శాసనసభ్యులం, అదే విధంగా మా జిల్లా మంత్రిగారు అందరమూ కూర్చుని వరంగల్ జిల్లాలో పంచాయితీ వర్క్సను రెవ్యూ చేస్తున్నపుడు రాగ్యానాయక్‌గారిని నక్సలైట్లు చంపేశారనే వార్త విని మేమందరమూ షాక్‌కు గురయ్యాము. రాగ్యానాయక్‌గారు మా బంజారా జాతిలో చాలా సీనియర్ నాయకులు . ఆయన ఎప్పుడూ నవ్వుతూ వుండే వ్యక్తి. మృధు భాషి, ఎవ్వరినీ నొప్పించే వ్యక్తి కాదు, ప్రజా నాయకుడు. ఆయన ఎన్నో పదవులు నిర్వహించారు, ఎంతో ప్రజాభిమానం గల వ్యక్తి. సర్పంచుగా, సమితి అధ్యక్షునిగా, మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా, నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఈవిధంగా ఎన్నో పదవులు నిర్వహించి, ఎంతో ప్రజాభిమానాన్ని చూరగొన్న అటువంటి వ్యక్తిని చంపివేయడం చాలా దారుణం . రాగ్యానాయక్‌గారిని ఈవిధంగా నక్సలైట్లు చంపివేస్తారని మనమెవ్వరమూ ఊహించలేదు. అలాంటి మంచి వ్యక్తిని చంపివేయడం మా బంజారా జాతికి తీరని లోటని నేను భావిస్తున్నాను. ఆయన మా జాతిలో చాలా సీనియర్ నాయకులు . చాలా పేద కుటుంబం నుంచి పైకి వచ్చిన గిరిజన నాయకుడు ఆయన . ఆయన గురించి ఈరోజు ఈ సభలో ఈవిధంగా

సంతాపం మనమందరం ప్రకటిస్తామని నేను కలలో కూడా ఊహించలేదు. ప్రతిపక్షనాయకులు గౌరవనీయులైన రాజశేఖర్‌రెడ్డి గారు కోరిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో పెద్ద మనసుతో రాగ్యానాయక్‌గారి కుటుంబానికి ఇంటి స్థలం, అదేవిధంగా ఇల్లు కట్టుకోవడానికి రూ.20లక్షలు, పిల్లవాడికి ఉద్యోగం, అలాగేరాగ్యానాయక్‌గారి సతీమణి ఎన్నికలలో పోటీ చేస్తే తెలుగుదేశం పార్టీ తరఫున పోటీ పెట్టమని ప్రకటించడం నిజంగా చాలా గొప్ప విషయం . అందుకు వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. రాగ్యానాయక్ గారి ఆత్మకు శాంతి కలగాలని, వారియొక్క కుటుంబానికి నా ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ నేను మీనుంచి సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట) : అధ్యక్షా, మొన్న మన మధ్యలో వుండి అందరితో నవ్వుతూ పలకరిస్తున్న రాగ్యానాయక్ గారిని నిన్న నక్సలైట్లు ఘాతుకంగా కుటుంబ సభ్యుల ముందు చంపడం చాలా విచారించదగ్గ విషయం . ఎందుకంటే గతంలో మేము చదువుకుంటున్న రోజుల్లో నక్సలైట్లు ఒక వ్యక్తిని చంపేసారంటే ఒక అనుమానం వుండేది. వీడు ఎన్ని మర్డర్స్ చేశాడో, వీడు ఎంత రౌడీ షీటరో, వీడు ఎంత గూండాయిజం చేశాడో అందుకే అతన్ని నక్సలైట్లు చంపేసి వుంటారని అప్పుడు ప్రజల్లో వుండేది. గ్రామాలలో కూడా ఎవరినైనా చంపేశారంటే, ప్రజలను పీడించిన వ్యక్తినో , ప్రజలను మోసం చేసి పైకి వచ్చిన వ్యక్తినో నక్సలైట్లు చంపుతారని మేము చదువుకునే రోజుల్లో విన్నాం . అప్పుడు నక్సలైట్లకు కొన్ని సిద్ధాంతాలుండేవి, గ్రామాలలో రాజకీయాలను చేసిన వారిని ఏరేరి చంపేవారు. కాని ఇప్పటి పరిస్థితులను చూస్తే, ప్రజల్లో ఎవరైతే మంచి పేరు సంపాదించుకుంటున్నారో, ప్రజల మధ్య ఎవరైతే వుంటున్నారో, ఎవరైతే ప్రజల కష్టసుఖాలను పట్టించుకుంటున్నారో వాళ్లను చంపేయడం నక్సలైట్ల నేటి సిద్ధాంతంగా వుంటోందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. నేను ఏదో మాట్లాడడం కాదు కాని ఇంకా ఎంతమంది ప్రజాప్రతినిధులు పోతారో తెలియదు. ఈ సంవత్సరం మేము కూడా ఉంటామా, ఉండమా అనే అనుమానం మాకు వున్నది. మేము చాలా సందర్భాలలో తప్పించుకుని తిరుగుతున్నాం . మేము కూడా ఎప్పుడో ఒకసారి పోతామని గతంలో కూడా చెప్పడం జరిగింది. రాబోయే రోజుల్లో ఎంతమందిమి ఉంటామో, ఎంతమందిమి పోతామోనని అనుమానంగా వుందని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఎవరైతే ప్రజల మధ్య వుండి, ప్రజా సమస్యలు పట్టించుకుంటారో వాళ్లు బ్రతకడం చాలా కష్టంగా వుంది. ప్రజలకు ఎవరైతే దూరంగా వుంటారో, ఎవరైతే ప్రజా సమస్యలతో రాజీ పడతారో వాళ్లే బ్రతుకుతున్నారు. ఈవిషయాన్ని చాలా మంది ఎంఎల్‌ఏలు, రాజకీయ పార్టీలు ఖండించడానికి సిద్ధంగా లేరు. రేపు నా నియోజకవర్గంలో ఏమి జరుగుతుందోననే భయం వుంది. ఈరోజు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసున్నాను, రాగ్యానాయక్‌గారు చనిపోయిన తర్వాత పరిస్థితి ఏవిధంగా వుందో మనమంతా అర్థం చేసుకోవాలి. ఒక గిరిజన కుటుంబంలో పుట్టిన వ్యక్తి, పేదల కోసం పోరాటం చేసిన వ్యక్తి పోయిన తర్వాత, ఎవరు దొరికితే వాళ్లను చంపుతుంటే, ఇక ఇంట్లో కూర్చున్నా భద్రత వుంటుందనే విషయాన్ని మనస్సులోంచి తీసేయాలి. వాస్తవాలను పట్టించుకోండి. ఇటువంటి సంఘటనలు ఎక్కడ జరిగినా తప్పు, తప్పు అని ఎలుగెత్తి చాటండి. ఈరోజు మనం మంచి మంచి నాయకులను పోగొట్టుకున్నాం, మంచి మంచి పోలీసు ఆఫీసర్స్‌ను పోగొట్టుకున్నాం, మంచి మంచి ఎస్.పి. లను, సి.ఐ.లను, డిఎస్‌పి లను, కానిస్టేబుల్స్‌ను పోగొట్టుకున్నాం . తెలుగుదేశం పార్టీ రెండవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడి గారి నాయకత్వంలో పనిచేసే కార్యకర్తలను నక్సలైట్లు పొట్టన పెట్టుకున్నారు. చిట్యాలకు చెందిన సురేందర్ రెడ్డి, ఖానాపూర్ ఎంపిపి రాములు, రాజుసాలై వంటి మంచి కార్యకర్తలు నక్సలైట్ల ఘాతుకాలకు గురయ్యారు. వరంగల్ జిల్లాలో వుండే పరిస్థితులను గమనించిన ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో జాగ్రత్తగా వుండండని మాకు, కార్యకర్తలకు చెప్పడం జరిగింది. ప్రజల మధ్య మేము ఉంటున్నాం, మేము ప్రజలకు అన్యాయం చేయడం లేదని చెబుతున్నా అటువంటి వారిని చంపడం ఎంతవరకు సమంజసం? ఇప్పటికే చాలా మంది చనిపోయారు. చాలా మంది చావు బ్రతుకుల్లో వున్నారు. మా జిల్లా పరిషత్ ఛైర్మన్ బసవరాజుగారి శరీరంలో ఇంకా మూడు తూటాలున్నాయి. గోవర్ధన్‌గారిలా ప్రమాదం కొంచెం మిస్ అయిన వ్యక్తులున్నారు, ఇంకా

* An Asterisc mark before the name indicates confirmation by Member

చాలా మంది చావు తప్పి బ్రతికిన వాళ్లున్నారు. నేను ఈరోజు అన్ని రాజకీయ పార్టీలకు ఒక్కటే తెలియజేస్తున్నాను. ఈరోజు చాలా మంచి నిర్ణయాలు తీసుకున్నాం, దానికి నేను చాలా సంతోషపడుతున్నాను. ఈరోజు ముఖ్యమంత్రిగారు స్పందించి రాగ్యానాయక్‌గారి కుటుంబానికి హైదరాబాదులో ఇంటి ప్లాట్ ఇవ్వడమేగాకుండా, ఆ ఇంటి నిర్మాణానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని, రాగ్యానాయక్‌గారి కుటుంబంలో ఎవరైనా రాజకీయాలలో చేరి పోటీ చేయదలుచుకుంటే, తెలుగుదేశం పార్టీ తరపున ఎవ్వరినీ పోటీకి పెట్టమని, యునానిమస్‌గా వారిని ఎన్నుకోవాలని ప్రకటించినందుకు వారికి ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. రాబోవు రోజుల్లో ఏ చిన్న సర్పంచు చనిపోయినా, ఏ ఎంపిటిసి చనిపోయినా, ఏ మండలాధ్యక్షుడు చనిపోయినా, వారికి సంబంధించిన వ్యక్తులను యునానిమస్‌గా ఎన్నుకునే ఏర్పాట్లు చేయాలని నేను ఈరోజు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ. 10.40

అది నక్సలైట్లకు కనువిప్పు కలుగుతుంది. వారు కూడా పంథా మార్చుకోవడానికి అవకాశం ఉంటుందని తెలియచేస్తున్నాను. ఇది మంచి ప్రతిపాదన. రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపాదన ప్రవేశపెట్టినందుకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీలలో స్పందన రావాలి. మార్పు రావాలి. ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. ఆయనకు వ్యతిరేకంగా మాట్లాడాలని ఆ విధంగా ఏ రాజకీయ పార్టీ మాట్లాడవద్దని తెలియచేస్తున్నాను. ఏ నాయకుడు ఏదో ఒక పదిమందిని విచారించి ఒక యాక్షన్ తీసుకుంటూ ఉంటే ఆ యాక్షన్‌ను సమర్థించాలి. దానిలో లోపాలున్నాయంటూ విమర్శిస్తే అది చెడుగా వెళ్లే అవకాశం ఉంటుంది. అందరూ కలిసి ఒక నిర్ణయం తీసుకుంటే ముఖ్యమంత్రి స్వయంగా తీసుకోవలసిన పనిని అందరు ఫ్లోర్ లీడర్సు కలిసి చేసిన నిర్ణయానికి కట్టుబడి ఉండాలి. రాజకీయాలుంటే వేరే వాటిలో చూసుకుందాము. ఈ విషయంలో అన్ని రాజకీయ పార్టీల సపోర్టు ఉండేలా ఒక నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉండాలని తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి విన్నవించేది ఏమనగా ప్రజాప్రతినిధులకు గన్‌మేన్స్‌ను ఇస్తున్నారు, సంతోషమే. కాని ఈ గన్‌మేన్‌లకు సర్పంచ్‌లు, ఎమ్‌పిటిసి ,మండల్ పార్టీ అధ్యక్షుల స్థాయి వాళ్లు తీసుకోవాలంటే కష్టం . వారు చాలా పేద కుటుంబాల వారుంటారు. వారిని మెయింటెయిన్ చేయడం చాలా కష్టంగా ఉంది. ఎమ్.ఎల్.ఎ.పరిస్థితే ఆలోచించండి, వారి జీతాలు పెంచాలి అంటున్నారు. వారి పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. మన పార్టీ మన ప్రభుత్వంలో కరప్షన్ చేయవద్దు. మేము నాయకత్వంలో కరప్షన్ చేయడానికి సిద్ధంగా లేము . కొంతమంది గన్‌మేన్‌ల మెయింటెనెన్సు , వారు స్కూటర్ మీద వెళ్లాలన్నా , బస్సులలో వెళ్లాలన్నా పరిస్థితి ఎలా ఉంటుందోనని అంబాసిడర్ కారు కోసమని రెండు లక్షలు ఇచ్చారు. ఏది కొనాలన్నా నాలుగైదు లక్షల రూపాయలు అవుతుంది. దానిని కూడా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా ఇమ్మీడియట్‌గా వచ్చే పరిస్థితి చేయాలి. ఏ ప్రభుత్వమూ ఇవ్వనంత ఆ కుటుంబానికి ఇస్తూ ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకుంటున్నారు. ఇండ్లు పోయిన వారికి ఉదారంగా ఇస్తున్నారు. మా కుటుంబంలో మా బంధువుల ఇళ్లు, మా తమ్ముని ఇల్లు పేలిస్తే ఉదారంగా వారికి ఇస్తున్నారు. ఇమ్మీడియట్‌గా వచ్చే ఏర్పాటు చేయాలి. వారి కొడుకుకు వెంటనే ఉద్యోగం వచ్చేలా చేయాలని తెలియచేస్తూ, రాగ్యానాయక్ గారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, వారి భార్యా పిల్లలు ధైర్యంగా ఉండి ఆ ప్రజలకు సేవ చేయాలని, కోరుకుంటూ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, నేను రాబోతున్న ఉప ఎన్నికల విషయం గురించి చెప్పదలచుకున్నాను. ముఖ్యమంత్రిగారు ఇటువంటివి జరిగినప్పుడు, ఎన్నికలలో పోటీ పెట్టవద్దని చెప్పిన విషయం , దాని గురించి మా పార్టీ అధ్యక్షులతో మాట్లాడడం జరిగింది. అటువంటి రెసిప్రోకేషన్ మా పార్టీ తరపున కూడా ఉంటుంది. ఇటువంటి సంఘటనలలో అదే విధమైన రెస్పాన్స్ ఖచ్చితంగా ఉంటుంది. శ్రీ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిః అధ్యక్షా, మా మంచి స్నేహితుడు ,

ఆత్మీయుడు రాగ్యానాయక్‌ను నక్సలైట్స్ హతమార్చారని తెలుసు. వ్యక్తిగతంగాను , యావత్ నల్గొండ జిల్లా దిగ్భ్రాంతి చెందిన విషయం తెలియచేస్తున్నాను. క్రింది స్థాయి నుండి వచ్చిన రాగ్యానాయక్‌గారు ప్రజల మనిషిగా నిరంతరం జిల్లా వ్యాప్తంగా తిరుగుతూ ప్రత్యేకంగా నల్గొండ జిల్లాలో ట్రైబల్సులో ఆరాధించే ఇమేజ్ ఉన్న రాగ్యానాయక్‌గారు ఒక మంచి మనిషి. ఈ విధంగా నక్సలైట్లు చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. My first reaction was what is this mindless, senseless violence. It is almost an insane act, an act of madness. ఈ నక్సలైట్లది ఏమి ఐడియాలజి? అయన ఒక ట్రైబల్ లీడర్, ఆర్డినరీ ఫ్యామిలీ పూర్తిగా అతని జీవితం నాకు తెలుసు. దశాబ్ద కాలం నుండి అంతకుముందు రెండు దశాబ్దాల నుండి సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంట్‌గా మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఉంటూ, నిరంతరం ప్రజా సమస్యలు పట్టించుకుంటూ తిరిగే వ్యక్తి. ఏ స్వార్థం లేకుండా నిస్వార్థంగా పబ్లిక్ లైఫ్‌లో ఉండే వ్యక్తిని ఈ నక్సలైట్లు చంపడం తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇక్కడ కూర్చునే రాగ్యానాయక్‌గారు, ఈ శాసనసభలో లేని పరిస్థితి. వారి కుటుంబానికి తీవ్ర సంతాపం తెలియచేస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలిగించాలని ప్రార్థిస్తూ ముగిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు వారు పెద్ద మనసుతో అన్ని బెనిఫిట్సు ప్రకటించినందుకు వారికి ధన్యవాదాలు తెలియ చేసుకుంటూల వారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ కె.విజయ రామారావు: అధ్యక్షా, మా సహచర శాసనసభ్యుడు రాగ్యానాయక్‌గారి అకాల మరణం పట్ల గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. వారి మరణం ఏ పరిస్థితులలో జరిగిందో, ఆ పరిస్థితులను తెలుసుకున్న తరువాత ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజలు ఎన్నుకు న్న శాసనసభలో రాష్ట్ర ప్రజలకు ప్రతబింబమైన ప్రజాస్వామ్యానికి ఒక ముఖ్యమైనటువంటి విభాగంగా ప్రజల భవిష్యత్తుతో ముడిపడిన ఈ సంస్థ పైన, రాగ్యానాయక్‌గారిని చంపడంతో మరొక దెబ్బ తగిలిందని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. ఇక్కడ శాసనసభ్యులను చంపినప్పుడు కాని, ఇతర ప్రజా ప్రతినిధుల పైన ఇటువంటి ఘాతుకం జరిగినప్పుడు అది కూడా ఏదో ఒక మోటివ్‌తో కాదు. కేవలం ప్రజాప్రతినిధిగా ఉన్నాడు కాబట్టి దీనిని అంతం చేయాలనే అభిప్రాయంతో తీసుకున్న ఈ చర్య మనం అనుకున్నంత , కొంతమంది అనుకుంటున్న అమాయక చర్య కాదని తెలియ చేస్తున్నాను.

ఉ.10.50

దీని వెనక కాలదోషం పట్టిన కొన్ని సిద్ధాంతాలున్నాయి . అవగాహన లేని కొందరు యువకులు వున్నారు . వీరందరిని నడిపించే కొన్ని శక్తులున్నాయని తెలుసుకోవలసిన అవసరం వుంది . ఇదివరకు, స్వర్గీయ మాధవరెడ్డిగారు చనిపోయినప్పుడుగాని, ఇంకా మని రాష్ట్రంలో ప్రజాప్రతినిధులును పొట్టన పెట్టుకున్నప్పుడు మనం సనానుభూతిని తెలియచేస్తున్నాము . చనిపోయినటువంటి కుటుంబాలకు చేతనైనంత సహాయం వారి చేసి, వారి కష్టాలో భాగం పంచుకొని, వారి నష్టాన్ని తగ్గించడానికి మన వల్ల, ప్రభుత్వం వల్ల తగిన చర్యలు తీసుకోవడం చూస్తున్నాము . కాని, ఇక్కడ ఈ రోజు అపాయంలో వున్నది కేవలం ప్రజాప్రతినిధుల ప్రాణాలు మాత్రమే కాదు . ఈరోజు అపాయంలో వున్నది మనం – 50 సంవత్సరాల నుంచి నర్చర్ చేస్తున్న ప్రజాస్వామ్య వ్యవస్థను నేను గుర్తు చేస్తున్నాను . కొంత వెనుక్కు పోయినట్లయితే, ఇదే సభలో తరిమెల నాగిరెడ్డి 1968 అనుకుంటాను – ఒక ఉపన్యాసం చేసి బయటకు వెళ్లడం జరిగింది . నాగిరెడ్డిలాంటి సమాజ అవగాహన కలిగినటువంటి గొప్ప నాయకులు – వారు అనుకునేటటువంటి ఒక అన్యాయమైని వ్యవస్థను మార్చడానికి ఈ అసెంబ్లి సాధనం కాదని గట్టిగా నమ్మకంతో ఏదో స్పిరిట్‌తో వారందరూ బయటకు వెళ్లి సాయుధ పోరాటాన్ని ఒకప్పుడు మొదలు పెట్టి ఆపివేసిన దాన్ని మళ్లీ మొదలు పెట్టడం – శ్రీకాకుళంతో మొదలు అయింది . అప్పటి నాయకులు ఈ ఉద్యమాన్ని నడిపిన నాయకులు చాలా మేధావులు, నిజంగా సమాజంలో వుండే రుగ్మతలను ఈ విధంగా అసెంబ్లి డిబేట్‌తో లాభం లేదు – వేరే విధంగా దీనిని మార్చాలని స్వచ్ఛంధంగా బయటకు వెళ్లిన విషయం గుర్తు పెట్టుకోవాలి . తరువాత ఈ పోరాటం మొదలు అయిన తరువాత దేశంలో జరుగుతున్నటువంటి మార్పులను గమనించిరు . ప్రజలలో స్పందన సరిగా రావడం లేదనే విషయం కూడా గుర్తించారు . One spark can cause revolution. ఇక్కడ కూడా ఒక పెద్ద విప్లమం తీసుకురాగలమని -- సౌత్ ఆఫ్రికాలో జరుగుతున్నది,

విజయవంతం అయింది – దానిని ఉదాహరణగా తీసుకుని మొదలు పెట్టడం జరిగింది అప్పుడు . త్వరలోనే రియలైజ్ అయ్యారు . This would not work in India. ఎందుకంటె, ఇక్కడ ప్రజాస్వామ్యం వుంది . ఇక్కడ ఒక పద్ధతి ప్రకారం జరిగే పరిపాలన వుంది . ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ప్రజలు పభుత్వాన్ని సమూలంగా మార్చేసే అధికారం వుంది . అక్కడ వున్న పరిస్థితులకు, ఇక్కడ వున్న పరిస్థితులు వేరు . ఇక్కడ ప్రజలయొక్క సంక్షేమం కోసం ప్రభుత్వాలు 50 సంవత్సరాల నుంచి కృషిచేస్తున్నాయి . ఇట్లాంటి పరిస్థితిలు ఉన్న చోట స్పార్కు అనేది పనిచేయదు . ఇవన్నీ ఎవరు అయితే ముందు మొదలు పెట్టారో దానిని రియలైజ్ చేయడం జరిగింది . దాని పర్యవసానంగా వారు ఆ దారి వదిలి ఈ విధంగా మైండ్ లెస్‌గా ఎవరినో ఒకరిని లాగి చంపడం వల్ల – ఏది అయితే వారు సాధిద్దామని అనుకుంటున్నారో అది సాధ్యం కాదని రియలైజ్ అవుతున్నారు . ఒకరి తరువాత ఒకరు బయటకు రావడం జరిగింది . పీపుల్ వార్ గ్రూప్‌కు నాయకుడు అయిన వారు కూడా దాంట్లో నుంచి బయటకు రావడం జరిగింది . ~~ఈరోజున ఈ~~ people are corrupt. దానికి సిద్ధాంతం లేదు . ముఖ్యమంత్రిగారు – ఎవరు అయితే ప్రజాప్రతినిధులు చనిపోయారో వారి పేర్లను చదవడం జరిగింది . మొట్టమొదటి సారి చంపడం వెంకటరావుగారితో మొదలు అయింది . అదివరకు శ్రీ దయాకరరావుగారు చెప్పినట్లు ఎవరో ఒక ప్రజలను పీడించే వ్యక్తిని సెలెక్టు చేసి చంపడం జరుగుతూ వుండేది . ~~ఈ~~రోజు జరుగుతున్న పరిస్థితి వేరు . ఎవరు అయితే పాప్యులర్‌గా వుంటారో వారు మాత్రమే ప్రజలకు దగ్గరగా వురారు . వారిని చంపడం ~~ఈ~~రోజు ఒక ధ్యేయంగా వుంది . The message is very simple. The message is that ఎప్పుడు అయితే పీపుల్ సమస్యను తీర్చడానికి ప్రయత్నం చేసే వ్యవస్థగాని, వ్యక్తిగాని దెబ్బకొట్టే ఉద్దేశ్యంతో జరుగుతుంది తప్ప ఇది వేరే అభిప్రాయం లేదని మీకు తెలియచేస్తున్నాను . మెథడ్స్ రెండువిధాలుగా వుంటాయి . వారు పుస్తకాలలో చదువుకున్న విషయాలు పేపర్లో వస్తున్నాయి. They are no longer secret documents. రాజ్యాంగం ఉంది – రాజ్యాంగంలో వున్న లొసుగులను ఉపయోగించుకొని .....

డా . వై . ఎస్ . రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, ఇప్పటికే 11 గంటలు అయిపోయింది . మావైపు నుంచి ఇంకా ముగ్గురు, నలుగురు మాట్లాడేవారు ఉన్నారు . You kindly co-operate. ఫ్యునరల్‌కు పోవడానికి లేటు అవుతుంది . కాబట్టి, నక్సలిజంపై డిబేట్‌లోకి వెళ్లకుండా వుండాలి . We will have debate on anti-Naxalism on some other ఛీడ అది ఇంకొక సారి పెట్టుకుందాము . తొందరగా పూర్తి చేసుకోగలిగితే బాగుంటుంది . తొందరగా పోవాలి .

శ్రీ కె . విజయరామారావు : నేను చెప్పదల్చుకున్నది ఒక్కటే . ముఖ్యమైన విషయం – మనం తప్పకుండా సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాము . దాని గురించి రెండవ వివాదం ఏమీ లేదు . అయితే, సంతాపాలతో ఉండకుండా ఈ వయలెన్సుకు కారణం అయిన విషయాలన్ని కూడా తెలుసుకుని ఈ అసెంబ్లి నుంచి ఒక స్ట్రాంగ్ మెస్సేజ్ పోవాలని అభిప్రాయంతో చెప్పుతున్నాను . పార్టీలకు అతీతంగా, వ్యక్తులకు అతీతంగా, ఈరోజు ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటన, దానికొరకు అపోజిషన్ లీడర్, శ్రీ వై . ఎస్ . రాజశేఖరరెడ్డిగారు చెప్పిన విషయాలు అందరి మనస్సుల్లో కూడా వున్నాయి . ఈ మైండ్‌లెస్ వయలెన్సును ఆపాలి . ప్రజాస్వామ్యంగా ఎన్నుకోబడిన ఈ అసెంబ్లి గట్టిగా ఖండిస్తుంది – దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఇక ముందు అసెంబ్లి సీట్లు ఖాళీ కాకుండా వుండడానికి ప్రజాప్రతినిధులు ఎవరూ చంపబడకుండా వుండేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఒక స్ట్రాంగ్ మెస్సేజ్ పోవాలని అనుకుని చెప్పుతూ, రాగ్యానాయక్‌గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

ఉ. 11.00

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్) : అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటనను ప్రభుత్వ పరంగా ఖండిస్తూ సంతాపతీర్మానాన్ని పెట్టడం జరిగింది. రాగ్యా నాయక్‌గారిని చంపిన విధానాన్ని నేను ఖండిస్తున్నాను. రాగ్యానాయక్ గారు చక్కటి చరిత్ర కలిగిన వ్యక్తి. అసెంబ్లీకి మొట్టమొదట వచ్చారేగాని, వారు ప్రజాసేవకు కొత్త కాదు. వారు ప్రజాసేవకులు, ప్రజలతో కలిసిమెలిసి వున్న వారు.

ఆయన గ్రామ సర్పంచ్‌గా రాజకీయ జీవితం మొదలుపెట్టి, సమితి ప్రెసిడెంట్‌గా, మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా, జిల్లా పరిషత్ అధ్యక్షునిగా వుండి, ఈ శాసనసభకు శాసనసభ్యునిగా ఎన్నిక కాబడ్డారు. నిజం చెప్పాలంటే 1978 తరువాత ఈ సారి ఎన్నికల్లోనే నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్స్ గెలవడం జరిగింది. రాగ్యానాయక్‌గారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా వుండగా ఈ రకంగా గెలవడం నిజంగా గర్వించదగ్గ విషయం . సందర్భాన్ని బట్టి ఏ ఫోరంలో అయినా సరే ఆయన బంజారాల హక్కులను గురించి , వారి కోర్కెలను గురించి నిర్మొహమాటంగా, ధైర్యంగా చెప్పేవారు. గత సమావేశాల్లో వారు బంజారాల యొక్క సమస్యలను గురించి శాసనసభలో మాట్లాడినప్పుడు, కొంతసేపు బంజారా భాషలో కూడా మాట్లాడి సభ్యులను సంతోషపెట్టారు. వారు ఆ ప్రాంతానికి వెడుతున్నట్లుగా కూడా హంతకులకు తెలుసో, లేదో నాకు తెలియదు. ఒక ఎంఎల్ఏ అక్కడికి వచ్చారన్న భావంతో, ఆయన ను అంత దారుణంగా చంపడం దురదృష్టకరం . దీన్ని ఎవరూ హర్షించరని బాధాతప్త హృదయంతో చెబుతున్నాను. మూడు రోజుల క్రితమే ఈ సభలో అన్ని పార్టీల వారు నక్సలిజంకు ఫుల్‌స్టాప్ పెట్టాలన్న వుద్దేశంతో ప్రభుత్వం ముందుకు వచ్చినప్పుడు, ప్రభుత్వం కూడా ఒక అడుగు ముందుకు వేసి, చర్చలు జరిపి ఈయొక్క మైండ్‌లెస్ వయొలెన్స్‌ను అంతం చేయడానికి పూనుకోవాలని అనుకోవడం జరిగింది. ప్రభుత్వ పరంగా విపక్షాలను కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని చర్య తీసుకుంటామని హోంశాఖ మంత్రిగారు చెప్పిన మూడు రోజులకే ఈ విధంగా జరగడం దురదృష్టకరం . రాగ్యానాయక్‌గారు కమిట్‌మెంట్ వున్న వ్యక్తి. వీకర్ సెక్షన్స్ అంటే యస్‌సి, యస్‌టిలు అనే కాదు, బలహీనవర్గాల వారి డెవలప్‌మెంట్ కొరకు ఆయన పాటుపడేవారు. వారి గురించి పాటుపడే వారిలో ఆయన మొదటి వాడిగా వుండేవాడు. నాకు బాగా జ్ఞాపకం . రాజశేఖరరెడ్డిగారు పిసిసి ప్రెసిడెంట్‌గా వుండగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎఐసిసి వారు రాష్ట్రాలవారీగా రిజర్వేషన్స్‌కు సంబంధించి అక్కడి సమస్యలను , పరిస్థితులను తెలియజేయండన్నప్పుడు, మన రాష్ట్రంలో 50 శాతం బలహీనవర్గాలకు రిజర్వేషన్స్ వుండాలని పిసిసి తరఫున చెప్పడం జరిగింది. అప్పుడు రాగ్యానాయక్ గారు జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా వున్నారు. అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని మా అధ్యక్షుడు రాజశేఖరరెడ్డిగారి ముందు పెట్టినప్పుడు, బలహీనవర్గాలకు సంబంధించి ఒక మంచి పని చేస్తున్నట్లుగా రాగ్యానాయక్‌గారు ప్రశంసించడమే కాకుండా, ఈ రకంగా చేయడంలో మేమంతా మీకు బాసటగా వుంటామని ధైర్యంగా ముందుకు వచ్చి చెప్పడం జరిగింది. ఆనాడు రాజశేఖరరెడ్డిగారు చాలా సంతోషపడ్డారు. కాన్‌స్టిట్యూషన్‌లో రిజర్వేషన్స్ గురించి చేర్పించి చరిత్ర సృష్టించాము. ఇందుకు రాగ్యానాయక్‌గారి కృషి కూడా దోహదకారిగా వుందని చెప్పడానికి గర్విస్తున్నాను. వారిని ఈ రకంగా చంపడం సరికాదు. సిద్ధాంతపరంగా చేయవలసిన పని కాదు. వారికి సరియగు సిద్ధాంతాలు లేనందుననే ఈ దుశ్చర్య జరిగిందనేది నిక్కచ్చిగా చెప్పవచ్చు. ఇటువంటివి జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన వుంది. ఈనాడు అన్ని పార్టీలు ఈ చర్య పట్ల స్పందించాయి . రాగ్యానాయక్ గారి స్థానంలో జరిగే బైఎలక్షన్ గురించి ప్రభుత్వం తీవ్రంగా స్పందించవలసిన అవసరం వుంది. ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ ప్రతి స్థాయిలో వున్నారు. అన్ని పార్టీలలో మంచి వారు, చెడువారు వున్నారు. ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ వీరి దుశ్చర్యలకు టార్గెట్ అవుతున్నారు. వీరి గురించి కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ , వారికి ఆత్మశాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (తుంగతుర్తి) : అధ్యక్షా, నల్గొండ జిల్లా, దామరచెర్ల మండలంలోని కొండాపూర్ గ్రామంలో రాగ్యానాయక్‌గారు జన్మించి, అంచెలంచెలుగా పైకి ఎదిగారు. మొదట గ్రామ సర్పంచ్‌గా వుండి, తరువాత సమితి ప్రెసిడెంట్‌గా , మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, డిసిసిబి డైరెక్టర్‌గా పనిచేసి, దేవరకొండ నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నిక కాబడ్డారు. ఆనాడు మాధవరెడ్డిగారు, ఈనాడు రాగ్యానాయక్ గారు నక్సలైట్స్ చేతిలో అమానుషంగా హత్యకావించబడ్డారు. ఈనాడు స్థానిక సంస్థలను మొదలుకొని, క్యాబినెట్ స్థాయి మంత్రుల వరకు వున్న ప్రజాప్రతినిధులను, మాజీ శాసనసభ్యులను ఎంతోమందిని మనం కోల్పోవడం జరిగింది. నక్సలైట్స్ ద్వారా హత్యకావించబడిన ప్రజాప్రతినిధుల కుటుంబాలకు ఊరట కల్పించే విధంగా ప్రభుత్వం కానివ్వండి, రాజశేఖరరెడ్డిగారు కానివ్వండి నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం . రాగ్యానాయక్‌గారు రేపటి నుండి శాసనసభకు రారు అనుకుంటే నమ్మశక్యంగా లేదు. నేను రెండు రోజుల క్రితమే వారితో మాట్లాడడం జరిగింది. ఆయన

కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. గోవర్థన్ (ఆర్మూరు) : అధ్యక్షా, ఈరోజు మన తోటి సహచర శాసనసభ్యుడు శ్రీ రాగ్యానాయక్ గారు మనకు యిక లేరు అనుకోవడానికి నా మనసు ఒప్పుకోవడం లేదు. నిన్నగాక మొన్నటి వరకు మనందరితో కలిసి వున్న వ్యక్తి, ఎప్పుడూ నవ్వుతూ కలుపుగోలుతనంగా వుండే వ్యక్తి, గిరిజన శాసనసభ్యుడు అయిన రాగ్యానాయక్‌గారిని ఎంతో అమానుషంగా నక్సలైట్స్ హత్య చేయడం జరిగింది. ఎంఎల్ఏ ఎవరు అని నక్సలైట్స్ అడిగినప్పుడు, ముకుళిత హస్తాలతో నమస్కారం చేస్తూ ఆయన ముందుకు వస్తే , దారుణంగా చంపడం జరిగింది. నేను ఎంతో బాధాతప్త హృదయంతో, ఆవేదనతో మాట్లాడుతున్నాను. చనిపోయిన శాసనసభ్యుని కుటుంబానికి కావలసిన సదుపాయాలను గురించి రాజశేఖరరెడ్డిగారు ప్రస్తావించినప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు స్పందించి వెంటనే అమలుచేస్తామని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారి మాటలు మా లాంటి బాధిత కుటుంబాలకు ఓదార్పుగా నేను భావిస్తున్నాను. మేము ప్రజా సేవ కొరకు బయటకు పోతూ వుంటే ఇంటిలోని మా తల్లిదండ్రులు, భార్యా పిల్లలు, కుటుంబ సభ్యులు బాధతో మమ్మల్ని చూస్తూ వుంటారు. ఇంటికి తిరిగివచ్చేదాకా క్షేమంగా వస్తారో, రారో అనే ఆవేదనతో చస్తూ, బ్రతుకుతూ వుంటారు. మేము ఇంటికి వెళ్లాక వారి మొహాల్లో చిరునవ్వు కనబడుతుంది. తెలంగాణా ఎంఎల్ఏలకు కానివ్వండి, మంత్రులకు కానివ్వండి , మేము రాత్రి నిద్ర పోతున్నా ఒక ఆలోచన మెదులుతూ వుంటుంది. మేము చనిపోతే మా కుటుంబం పరిస్థితి ఎమిటనేది ఆ ఆవేదన, ఆలోచన. ఈ ఆలోచన వల్ల మాకు ఆదమరపు నిద్ర కూడా పట్టదు. ఈ రోజు ముఖ్యమంత్రిగారి ప్రకటన వల్ల మాకు ఒక ధైర్యం వచ్చింది. '' మేము చనిపోయినా ఫరవాలేదు. ప్రభుత్వం, పార్టీ మా కుటుంబాలను ఆదుకుంటాయనే ఒక ధైర్యం ఈ శాసనసభ ద్వారా మాలో కలిగించినందుకు పదేపదే కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఒకవేళ వీళ్లు ఒక ఎంఎల్ఏను చంపినా, వారి కుటుంబంలోని ఎవరో ఒకరు ఎంఎల్ఏగా కొనసాగుతారు.
ఉ.11.10

నక్సలైట్స్ ప్రయత్నం విఫలం అయినట్లు భావించే తరుణం ఆసన్నమైనందుకు సంతోషపడుతున్నాను. ఈనాడు ఎంఎల్ఏలు, వారు హరిజనులు కావచ్చు, గిరిజనులు కావచ్చు, బలహీనవర్గాల వారు కావచ్చు, లేదా యితరులు కావచ్చు, నిద్ర లేచింది మొదలు రాత్రి విశ్రమించే వరకు ప్రజా సేవ కొరకు పాటుపడుతూ వుంటారు. ఎన్నో పాపాలు చేసినందుకే రాజకీయ నాయకులుగా కొనసాగుతున్నామని నాకు ఒక్కొక్కసారి అనిపిస్తూ వుంటుంది. బయటి వారు, ఆయనకేమి, ఆయన ఎంఎల్ఏ అని అనుకుంటూ వుంటారు. తెలంగాణా శాసనసభ్యులకు యిన్‌డైరెక్ట్‌గా జైల్లో వున్న పరిస్థితి వుంటుంది. మేము కూడా ప్రజల్లో స్వేచ్ఛ గా తిరగాలని అనుకుంటాము. ప్రతి గ్రామాన్ని సందర్శించాలని అనుకుంటాము. వ్యక్తులందరినీ కలవాలనే ఆశ మాలో వుంటుంది. మా ఆశలు ఎప్పుడు నెరవేరతాయో అర్థం కావడం లేదు. వ్యక్తులు అధికారంలో వుంటే వారిని వ్యతిరేకిస్తున్నారు. అధికారంలో లేకపోతే పట్టించుకోవడం లేదు. ఇది అందరికీ గుణపాఠం . అధికారంలో వున్నా, ప్రతిపక్షంలో వున్నా ఇటువంటి చర్యలను అందరూ ఖండించాలి. ప్రభుత్వానికి పూర్తి సహకారం అందరూ అందించాలని కోరుతున్నాను. రాగ్యానాయక్ కొడుకును నేను చూశాను. ఆయన మా నాయకుడి దగ్గర ఏడవడం నేను చూశాను. " I am the first enemy to those buggers" అని ఆయన అంటూ వుంటే నాకు కన్నీరు వచ్చాయి. ఒక వ్యక్తిగా నేను నక్సలిజాన్ని అణచివేస్తాను అని ఆయన ఎంతో ధైర్యంగా అనడం జరిగింది. నేను ఒక మాట చెప్పదలచుకున్నాను. మా నియోజకవర్గంలో 8 మంది గిరిజనులను వారు చంపివేశారు. వారి కుటుంబం బ్రతుకుతెరువు ఏమి కావాలి? ఈ హింస ఎప్పటికి ఆగుతుంది? దీన్ని అరికట్టవలసిన బాధ్యత అందరిపైన వుంది. నేను ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. రాగ్యానాయక్‌గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం . నర్సింహులు (ఆలేరు) : అధ్యక్షా, రాగ్యానాయక్ గారి మరణం చాలా బాధాకరమైన విషయం . నక్సలైట్స్ ఈ రకమైన దుశ్చర్యలకు పాల్పడడం ఏ రకంగా న్యాయమో ఆలోచించవలసిందిగా వారిని కోరుతున్నాను. ఈ సభలోని ప్రతి వ్యక్తి కార్చే కన్నీటి బొట్టును, అన్నలుగా పిలిపించుకునే నక్సలైట్ సోదరులు గమనించి మారు మనసు పొందాలని, దళిత శాసనసభ్యునిగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాగ్యానాయక్‌గారు ఏ రకంగాను వీరికి శత్రువు కాదు. సమాజంలోని అట్టడుగు వర్గాలకు సేవ చేయడం కోసం కంకణం కట్టుకొని ముందుకు సాగుతున్న ఒక గిరిజన నాయకుడు, ఈనాడు ఈరకంగా బలి కావడం ఎంతో బాధాకరమైన విషయంగా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నల్గొండ జిల్లాలో గత 15 సంవత్సరాలుగా నాకు తెలిసిన వ్యక్తి ఆయన. దళితవర్గంలో ఒక నాయకుడుగా ఎదిగిన వ్యక్తిని, ఎటువంటి సమస్యనైనా సమర్థవంతంగా ఎదుర్కొనే నాయకుడిని మనం పోగొట్టుకున్నామంటే భరించరాని బాధగా వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఏదిఏమయినా, ఈనాడు సమాజంలో కొన్ని లొసుగులు వున్నాయి. ఈ లొసుగులను సరిచేయవలసిన బాధ్యత అందరి పైన వుంది. ఈ రుగ్మతలను సరిచేసే సందర్భంలో రకరకాల ఉద్యమాలు వస్తున్నాయి. అందులో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు వస్తున్నాయి. నిన్న గాక మొన్న పున్నయ్య కమిషన్ వచ్చింది. హరిజనులతో కలిసి మెలిసి, సహపంక్తి భోజనం చేస్తూ కలిసిపోయే మంచి వాతావరణం వస్తూ వుంది. ఇటువంటి వాతావరణంలో యింకా ముందుకు సాగి సమాజాన్ని బాగు చేసుకోవలసిన అవసరం అందరిపైన వుంది. ఏదిఏమయినా, ఈనాడు పెద్దలు రాజశేఖరరెడ్డిగారు కూడా కన్నీరు కార్చడం జరిగింది. ముఖ్యమంత్రిగారు తమ బాధను వ్యక్తం చేసి, అవసరమైతే బై ఎలక్షన్‌లో పోటీ పెట్టము అన్నారు. శాసనసభ్యులందరూ బాధపడ్డారు. వారు చేసే పని ఎవరికి లాభమో ఆలోచించుకోవలసిందిగా నక్సలైట్స్‌ను కోరుతున్నాను. రాగ్యానాయక్ గారి మరణం అందరికీ బాధాకరమైన విషయం . ఒక దళిత శాసనసభ్యునిగా ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఆస్థానంలో పోటీ పెట్టము అని చెప్పడం, వారి కుటుంబానికి రు. 20 లక్షలు యిస్తామని చెప్పడం, కుటుంబంలోని ఒకరికి ఉద్యోగావకాశం కల్పిస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయం . రాజకీయాలకు అతీతంగా వారు తీసుకున్న నిర్ణయానికి గాను వారికి చేతులెత్తి మొక్కుతున్నాను. అంతేకాకుండా రాజశేఖరరెడ్డిగారు కూడా రు. 10 లక్షలు పార్టీపరంగా యిస్తామని చెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఏదిఏమయినా పేదవారి పట్ల అందరూ స్పందించి, సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి కంకణబద్ధులై ముందుకు సాగుతే తప్ప, హింస ద్వారా దీన్ని సాధించలేమని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాగ్యానాయక్ గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) : అధ్యక్షా, రాగ్యానాయక్‌గారు మనతోబాటు హౌస్‌లో లేని కొరతను మనం చూస్తున్నాము. రాగ్యానాయక్ గారిని పిడబ్ల్యుజి గ్రూప్ చంపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. తోటి శాసనసభ్యుడు, గిరిజన నాయకుడు, పేదవర్గాలకు చెందినవాడు, పేదవారి అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకొని పనిచేసే వారు అయిన రాగ్యానాయక్‌గారి మరణం పట్ల నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నాను. హౌస్‌లో ఎప్పుడు ఎదురయినా వారు నవ్వుతూ పలకరించేవారు. వారు ఎంతో ఆప్యాయంగా వుండేవారు. ఇంత మంచి మనిషిని హత్య చేయడం చాలా బాధాకరమైన విషయం .
ఉ 11.20

నిన్న ఈ విషయం తెలియగానే నల్గొండలో మా పార్టీ నాయకులకు ఫోన్ చేసి ఆయన గురించి అడిగాను. మా పార్టీ నాయకులు కూడా రాగ్యానాయక్ గారు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంట్‌గా, వారి పార్టీ జిల్లా ప్రెసిడెంట్‌గా ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలకు ఎదిగిన మంచి సభ్యుడని, ప్రజలతో సన్నిహితంగా ఉండేవారని మా వాళ్లు చెప్పారు. అటువంటి వారిని పీపుల్స్ వార్ గ్రూప్ వారు చంపడం చాలా దుర్మార్గమైన చర్య అని మా పార్టీ సభ్యులు కూడా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వ్యక్తులను చంపడం వల్ల విప్లవం తేవడం అన్నది మూర్ఖమైన చర్య. మనం ఎవరం కూడా రాగ్యానాయక్ గారు చనిపోతారు వారికి సంతాపం తెలియజేస్తాము అనుకోలేదు. వరంగల్‌లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్ గురించి ఈ రోజు ప్రస్తావించాలి అనుకున్నాను. కానీ

రాగ్యానాయక్ గారి మరణం గురించి సంతాపం తెలియజేసే పరిస్థితి వచ్చింది. పీపుల్స్ వార్ ఒకపక్క, పోలీసులు ఒకపక్క, వివిధ పద్ధతులలో వ్యక్తులను హత్య చేస్తూ పోతుంటే ఈ వ్యవస్థకే నష్టం. ఈ వ్యవస్థ మారాలి. నక్సలిజం నిర్మూలన పేరుతో నక్సలైట్లు, పోలీసులు ఇలా చంపుకుంటూ పోతుంటే మనకే నష్టం జరుగుతుంది. ఈ పద్ధతి ఇరువైపుల నుంచి మానుకోవాలి. మంచి వైపు ప్రయాణం చేయాలి. చంపడం వల్ల నక్సలిజం ఆపలేరు. వ్యక్తులను చంపి విప్లవం తేలేరు. ప్రజలలో మార్పు రావాలి. ప్రజలలో మార్పు తీసుకు వచ్చే పరిస్థితి ఉండాలి. అలా కాకుండా ఈ రకంగా హత్యలు చేస్తుంటే ఎవరికి రక్షణ ఉంది, ఎవరికి రక్షణ లేదు అనేది ఒక సమస్యగా ఉంది. ముఖ్యమంత్రి గారు ఈ సంతాప తీర్మానం ప్రవేశ పెట్టి ఒక మంచి విషయం కూడా చెప్పారు. వారికి ధన సహాయం చేయడం లో కాని, ఆ కాన్స్టిట్యుయన్సీలో టిడిపి నుంచి పోటీ లేకుండా ఆ స్థానాన్ని భర్తీ చేయాలన్న వారి ఆలోచనను నేను బలపరుస్తున్నాను. రాగ్యానాయక్ గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి నా సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రాములు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన ప్రతిపాదనను బలపరుస్తున్నాను. రాగ్యానాయక్ గారికి నాకు చాలా సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వారి నియోజక వర్గం, నా నియోజక వర్గం పక్కపక్కనే. నేను అచ్చంపేట వెళ్లాలి అంటే దిండి మండలం ద్వారా వెళ్లాలి. ఎప్పుడూ కలుసుకునే వారం. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో ఇతర కార్యక్రమాల్లో కలసి ఎన్నోసార్లు పని చేశాము. ఈనాడు ఇటువంటి విచారకరమైన సమయం వస్తుందని కలలో కూడా అనుకోలేదు. ఈనాడు జరిగిన సంఘటన విన్న తరువాత ఎంతో బాధ పడ్డాను. నేను భద్రాచలంలో ట్రైబల్ ఏరియాలో మీటింగ్‌లో ఉండగా వార్త తెలిసింది. ముఖ్యమంత్రి గారిని సంప్రదించేంత వరకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి. మా నియోజక వర్గం మద్దిమడుగు లో ట్రైబల్ ఏరియాలో ఆంజనేయ స్వామి గుడి ఉంది. వేలాది మంది భక్తులు వస్తారు. పూజలు జరుగుతాయి. ఆ కార్యక్రమంలో వారు అక్కడ ఉండడం అక్కడే హత్య గావింపబడడం చాలా దురదృష్టకరం. రాజకీయాలలో దళితులకు రిజర్వేషన్ అవకాశం కల్పించినందున తద్వారా రాజకీయాలలోకి వచ్చి ఎమ్ఎల్ఏగా అయ్యి ఆ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ, ప్రజలకు సన్నిహితంగా ఉంటున్న సమయంలో వారు ఈ రకంగా హత్యకు గురి కావడం చాలా శోచనీయం. మేము అందరమూ అంగరక్షకుల రక్షణలోనే ప్రజలకు సేవ చేయాలంటే సాధ్యం కాని పని. ఈ విషయం గురించి ఆలోచన చేయాలి. ముఖ్యమంత్రి గారు సానుభూతితో ఆలోచించి నూతన సంప్రదాయాన్ని నెలకొల్పినందుకు వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో నాదో విజ్ఞప్తి. రాగ్యానాయక్ గారికి చాలా కాలం నుంచి ఒక కోరిక ఉంది. దిండి ప్రాజెక్టు దగ్గర హై లెవల్ బ్రిడ్జి కావాలని అడుగుతుండే వారు. ముఖ్యమంత్రి గారు సానుభూతితో బ్రిడ్జి నిర్మాణం గురించి ఆలోచన చేయాలని కోరుతున్నాను. రాగ్యా నాయక్ గారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. ఇంద్రకిరణ్ రెడ్డి (నిర్మల్) :- అధ్యక్షా, దేవర కొండ శాసన సభ్యులు శ్రీ రాగ్యానాయక్ గారిని హత్య చేయడం చాలా దురదృష్టకరం. నేను ఆ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను. రాగ్యానాయక్ గారు నల్గొండ జిల్లాలో సామాన్య బంజారా కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. గ్రామ సర్పంచ్‌గా, మార్కెట్ కమిటీ అధ్యక్షులుగా, సమితి అధ్యక్షులుగా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ప్రజలకు సన్నిహితంగా ఉంటూ మొన్న జరిగిన ఎన్నికలలో శాసన సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ శాసన సభలో ఎంతో హుందాతనంతో అందరితో కలివిడిగా మాట్లాడుతూ మంచి సంప్రదాయంగా ఆయన ఉండడం జరిగింది. 25 వ తేదీన మిర్యాలగూడ వెళ్లినప్పుడు క్రిస్టమస్ వేడుకలలో అంతా కలసి గడిపాము. ప్రజలకు సన్నిహితంగా ఉన్న వ్యక్తి. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని హత్య చేయడం చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని ప్రార్థిస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారు ప్రతిపాదించిన ప్రతిపాదనను గౌరవ ముఖ్యమంత్రి గారు ఆమోదించినందుకు వారికి సభా ముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, సహచర శాసన సభ్యులు శ్రీ రాగ్యానాయక్ గారి మృతి పట్ల నా తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతి పాదించిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ముఖ్యమంత్రి గారు వారి కుటుంబానికి ప్రకటించిన రాయితీలు, రేపు జరగబోయే ఉప ఎన్నికలలో ఆ కుటుంబ సభ్యులు ఎవరు నిలబడినా పోటీ లేకుండా పార్టీ పరంగా తమ మద్దతు తెలియజేస్తామన్నారు. ఒక మంచి సందేశాన్ని పంపించారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. గౌరవనీయలు రాజశేఖర రెడ్డి గారు, గౌరవనీయులు చంద్ర బాబు నాయుడు గారు ఇరువురూ రాజకీయాలకు అతీతంగా కొన్ని విషయాలు చెప్పారు. అయితే ఇక్కడ ప్రధానంగా ఎక్స్ట్రీమిస్టుల కార్యకలాపాలకు సంబంధించి ఒకటి, రెండు విషయాలు చెప్పదలచుకున్నాను. రాజశేఖర రెడ్డి గారు ఇతర విషాయాలకు పోకుండా కేవలం సంతాపం తెలియజేసే విషయాలకు మాత్రమే పరిమితం కావాలన్నారు. అందుకని ఒకటి, రెండు విషయాలు మాత్రం చెప్పదలచుకున్నాను.
ఉ.11.30

1969-70 లో నేను వరంగల్ ఆర్ట్స్ కాలేజ్‌లో విద్యార్థిగా ఉన్నప్పుడు అప్పుడప్పుడే కొత్తగా మా ప్రాంతంలో ఈ నక్సలిజం ప్రవేశించింది. ఆ తరుణంలో అప్పుడు ఉన్న సామాజిక స్థితిగతులను బట్టి ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను బట్టి ఈ ప్రాంతంలో నెలకొని ఉన్న పెత్తందారి పోకడలకు వ్యతిరేకంగా పేద, సామాన్య కుటుంబాలకు అండగా నిలవడానికి ఈ ఉద్యమం వస్తున్నది అనే భావన వారు కల్పించడం జరిగింది. ఆ సందర్భంగా అందరూ అటు వైపు మొగ్గు చూపడం జరిగింది. తరువాత ఉద్యమం మూల మూలకి, గూడెంలకు, గిరిజన తండాలకు, దళిత వాడలకు పాకింది. వారు షెల్టర్స్ ఇవ్వడం, వారికి భోజనం పెట్టడం, పోలీసుల నుండి వారిని రక్షించే స్థాయి వరకు ప్రయత్నం చేయడం జరిగిందని ఈసందర్భంగా మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. అయితే, ఏ గ్రామీణులయితే వీరికి షెల్టర్ ఇచ్చారో, ఎవరయితే వారికి అన్ని రకాలుగా రక్షణగా నిలబడ్డారో ఆ వర్గాలనే కాటు వేయడానికి ప్రయత్నం చేస్తున్న సమయంలో ఈ పేద వర్గాల వారి నుండి దూరం కావడం జరిగింది. రాజ్యాంగ 73,74 సవరణల మూలంగా స్థానిక సంస్థల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించడంతో, పేద కుటుంబాలకు, సామాన్య కుంటుంబాలకు చెందిన వారు, దళిత, గిరిజన కులలాకు చెందిన వారు అనేకమంది రాజకీయ నాయకులుగా ఎదిగారు. మహిళలకు కూడ అవకాశం వచ్చింది. ఈ కులాల నుండి నాయకులుగా ఎదిగి, రాజకీయంగా నాయకత్వం వహించడానికి ప్రయత్నం చేస్తున్న తరుణంలో నక్సలైట్లు వారి పైన స్పందించిన తీరు చూస్తే చాల ఆశ్చర్యంగా ఉంటుంది. మీరు ఎందుకు రాజకీయాల్లోకి వచ్చారు, ఒక వైపు పేద వాళ్లమని చెప్పుకుంటూ మరో వైపు రాజకీయాల్లోకి ఎందుకు వచ్చారు, మీరు రాజకీయం చేయవలసిన అవసరం ఏమి వచ్చింది, మీరు రాజకీయాల నుండి విరమించుకోవాలి, మీరు మీ పదవులకు రాజీనామ చేయాలి అని తీవ్రమైన ఒత్తిడి తీసుకొని రావడం జరిగింది. అయితే నేను వారిని సూటిగా అడిగాను ఈ రాజకీయ వ్యవస్థ కొందరి చేతుల్లోనే ఉండాలని కోరుకుంటున్నారా, లేదూ, గతంలో ఉన్న మాదిరిగా పెత్తందార్ల చేతుల్లోనే ఉండాలనుకొంటున్నారా? లేకపోతే పేద వర్గాలకు కూడ రాజకీయ వ్యవస్థలో అవకాశం కల్పించుకోవాలనుకొంటున్నారా లేదా, వారిలో కూడ నాయకత్వం ఎదగాలని కోరుకుంటున్నారా అని. అప్పటి నుండి పేద వర్గాల్లో విభజన తీసుకొని రావడం జరిగింది. నేను 1994 లో శాసనసభ్యుడిగా ఎన్నికై, మంత్రిగా కాగానే, ఆనాడు ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉండగా, పీపుల్స్‌వార్ మీద ఉన్న నిషేధాన్ని కొనసాగించాలా వద్దా అనే విషయం ప్రభుత్వం ముందుకు వచ్చినపుడు, వరంగల్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న నేను, స్వర్గీయ ప్రణయ్ భాస్కర్‌గారు నిషేధం ఏత్తివేయాలని కోరాం . ఎందుకంటే ఎప్పుడో ఒక రోజు వాళ్లు కూడ జనజీవన స్రవంతిలోకి వస్తారు, ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవిస్తారు, ఏదో ఒక రోజు వాళ్లకు కూడ జ్ఞానోదయం కల్గుతుంది అనే ఉద్దేశ్యంతో , సమాజంలో శాంతి రావడానికి మేము ఆ విధంగా ప్రయత్నం చేయడం జరిగింది. ఆ రకంగా మేము ఒక వైపు పేద వర్గాల నుండి, సామాన్య కుటుంబాల నుండి వచ్చిన వారి నాయకత్వాన్ని సమర్థిస్తున్న తరుణంలో మమ్మల్ని వర్గ శత్రువులుగా చూశారు. అయితే ఇందాక గుమ్మడి నర్సయ్యగారు చెప్పారు వర్గ శత్రువు నిర్మూలన గురించి. అసలు వర్గ శత్రువులెవరు? ఈ రోజున

రాగ్యా నాయక్‌కు నక్సలైట్లకు ఉన్న వర్గ శత్రుత్వం ఏమిటి? అయితే ఈనాడు ఈ వర్గ శత్రువు అనే పదానికి నిర్వచనం, అర్థం లేకుండా పోయింది.

1969-70 లో ఈ ఉద్యమం ప్రారంభమైనప్పుడు ఆనాడు కాకతీయ విశ్వవిద్యాలయం నుండి, కాకతీయ మెడికల్ కాలేజ్ నుండి, రీజనల్ ఇంజనీరింగ్ కాలేజ్ నుండి పోస్టు గ్రాడ్యుయేషన్ చేసిన వాళ్లు ఈ ఉద్యమంలో చేరితే, ఆనాటి ఉద్యమ ఐడియాలజీ, ఆ కమిట్‌మెంట్, ఆ ఆలోచన గాని ఆ వివేకం గాని లేకపోవడంతో , వాళ్లెవరూ ఈనాడు ఆ ఉద్యమంలో లేరని చెప్పడానికి నాకేలాంటి సందేహం లేదు. గతంలో ఈ ఉద్యమాన్ని సమర్థించిన వారు, ఈనాడు వెనుకంజ వేస్తున్నారు. కారణం ఏమిటంటే, ఉద్యమం ప్రక్కదారి పడుతున్నది, విచక్షణారహితంగా వర్గ శత్రువు నిర్మూలన జరుగుతున్నది, ఎక్కడకు ఈ ఉద్యమం దారి తీస్తున్నది, ఎవరి కోసం ఈ ఉద్యమం, ఒక ఆలోచన , ఒక గమ్యం లేకుండా పోతున్నదని భావించి చాల మంది మేధావులు ఈ రోజు వెనుకడుగు, వెనుకంజ వేస్తున్నారు అని నేను సవినయంగా తెలియచేసుకుంటున్నాను.

ఒక నిరుపేద కుటుంబం నుండి, ఒక గిరిజన కుటుంబం నుండి వచ్చిన రాగ్యా నాయక్‌ను చంపవలసిన అవసరం ఎందుకు వచ్చింది? గతంలో ఇదే శాసనసభలో వరంగల్ జిల్లాలో జరిగిన హత్యల గురించి చర్చ జరిగినపుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖర్‌రెడ్డిగారు ఒక మాట అన్నప్పుడు నేను తీవ్రంగా స్పందించడం జరిగింది. ఆ నాటి పరిస్థితి రాజశేఖర్‌రెడ్డిగారికి అర్థం కాలేదు. కాని ఈ రోజున వారికి అర్థం అవుతున్నది. మొన్న ఆరు మాసాల క్రితం నా వరంగల్ జిల్లాలో ఆరుగురిని చంపారు. ధనంజయ్య అనే డిసిసిబి డైరక్టర్, రాజిరెడ్డి అనే ఒక సర్పంచ్, బి.సి. కి చెందిన రాములు, ఆయన భార్య జెడ్‌పిటిసి మెంబర్, ఆ తరువాత ఆమెను కూడ హత్య చేశారు, కూస్లా యాదయ్య, మండల పార్టీ అధ్యక్షుడు, సురేందర్ రెడ్డి అనే అతను మా చిట్యాల మండలం నుండి ఎం .పి.పి. గా ఎన్నికయ్యారు, ఆయన చాల మంచివారు, వీరందరినీ కూడ చంపారు. మొన్నటికి మొన్న ఖానాపూర్‌లో గౌడ కులానికి చెందిన ఎం.పి.పి. నాయకుడిని చంపారు. ఈ ఆరుగురిని చంపారు. వీరందరినీ ఎందుకు చంపారో అర్థం కాని విషయం . ఈ రకంగా పేద కుటుంబాలకు చెందిన వారిని సామాన్య కుటుంబాలకు చెందిన వారిని, ఏ రకమైన అవినీతి, అక్రమాలకు, దౌర్జన్యాలకు, గుండాయిజానికి పాల్పడని వారిని , రౌడీయిజంతో సంబంధం లే ని వారిని , ఏ రకమైన ఆరోపణలు లేని వారిని ఈ రకంగా బలితీసుకోవడం ఏ ఉద్యమ ఆశయమని నేను ప్రశ్నిస్తున్నాను.

కాబట్టి దీనిని మనం రాజకీయాలకతీతంగా ఖండించవలసిన అవసరం ఉంది. ఈనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ప్రభుత్వంలో ఉండి ఏదయితే చెప్పారో దానిని సరైనది కాదని ఈనాడు కొంత మంది చెపుతున్నారు. గతంలో చంద్రశేఖర్‌రావుగారు నాతోబాటు మంత్రిగా ఉన్నారు. ఆనాడు మేమందరం కలిసి ఈ ఉద్యమం వల్ల మన ప్రాంతానికి ఏ విధంగా అన్యాయం జరుగుతున్నది, దానిని ఏ రకంగా పరిష్కరించాలి అని ఆలోచించి అనేక సూచనలు చేశాం . ఈ రోజున ఆయన దానికి భిన్నంగా మాట్లాడారు. అయితే ఇక్కడ ఒకటి ఆలోచించాలి. చర్చలకు పిలవాలి. చర్చలతోనే శాంతిని సాధించడానికి అవకాశం ఉందని మేము గట్టిగా నమ్ముతున్నాం . ఈనాడు ఛీఫ్ మినిస్టర్‌గారు కూడ చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి, ఒక అవగాహనకు రావాలని, ఆ అజెండా ప్రకారం చర్చలకు పిలవాలని కూడ చెప్పడం జరిగింది. పి.సి.సి. ప్రెసిడెంట్ సత్యనారాయణరావుగారు కూడ వారిని చర్చలకు పిలవాలని కోరారు. చర్చలకు పిలుద్దామని ప్రభుత్వం అనుకొంటున్న నేపథ్యంలో , అన్ని రాజకీయ పార్టీలు దీనికి ఒక పరిష్కారం కనుగొందామని అనుకొంటున్న నేపథ్యంలో రాగ్యా నాయక్‌ను చంపడం, ఏ రకంగా వారు చర్చలకు సంసిద్ధత తెలుపుతున్నారో తెలియచేయవలసిందిగా వారిని కోరుతున్నాను. అంతమాత్రం చేత చర్చలు వద్దని అనడం లేదు. చర్చలకు తప్పనిసరిగా పిలవాలి. దీనికి ఒక పరిష్కార మార్గం కనుగొనాలి. అయితే ఇక్కడ గౌ.ముఖ్యమంత్రి గారికి నాదొక చిన్న సూచన ఉంది. అప్పుడప్పుడు పోలీసులు కూడ అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం వల్ల మనం చేసే మంచి పనులకు నష్టం కల్గుతున్నది. కాబట్టి ఆ రకంగా తొందరపడి అమాయకుల్ని చిత్రహింసలకు ఎవరయితే గురి చేస్తున్నారో పరిశీలించి, వారి పైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విధమైన వాతావరణం ఏర్పడినపుడే మనం సన్నిహితంగా

మాట్లాడుకోవడానికి, చర్చల ద్వారా పరిష్కారం కనుగొనడానికి వీలవుతుందని తెలుపుతూ, ఈ విషయంలో రాజకీయాలకతీతంగా అందరం కలిసి రావాలని నేను మన:స్ఫూర్తిగా కోరుకొంటున్నాను. పేద కుటుంబాలకు, సామాన్య కుటుంబాలకు, దళిత వర్గాలకు చెందిన వారిని చంపడం ద్వారా వారు కోరుకున్న సమ సమాజం, వారు కోరుకున్న నవ్య సమాజం ఏ రకంగా వస్తుందో నక్సలైట్లు తెలపలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను.

గౌరవ సహచర శాసనసభ్యులు రాగ్యానాయక్‌గారి మరణం పట్ల నా తీవ్ర సంతాపం , సానుభూతి తెలియచేస్తున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు (మంథని) : అధ్యక్షా, మొన్నటి వరకు మన మధ్యన ఉన్న పెద్దలు రాగ్యా నాయక్‌గారు ఈ రోజున లేకపోవడం చాలా బాధాకరం . Madam , the killing of Sri Ragya Naik is a brutal incident and should be condemned by one and all.
ఉ. 11.40

We are participating in this Condolence Motion and are expressing our deepfelt agony and grief and also expressing sorrow to his family and brethern. అధ్యక్షా, ఈరోజు నేను కూడా ఈ ప్రాబ్లెంకు గురై, ఎన్నిక కాబడినవాడిని. ఈ విధమైన పరిణామాలు మరి ఇక ఏ కుటుం బానికి జరగకూడదనే ఆలోచన చేసుకోవడం జరిగింది. ఇప్పటి వరకూ పెద్దలు మాధవరెడ్డి గారిని, రాగ్యానాయక్ గారిని కోల్పోవడం జరిగింది. ఈ ఇజం ఒక్క తెలంగాణాకే పరిమితం కాకుండా , మనం ఈ సభ అనంతరం బయటకు పోయి, రేపు ఎవరు అని అనుకుంటూ పోవడం జరుగుతోంది. వీటిని అరికట్టడానికి cutting across political parties , we have all come here to discuss about this incident. నేను కూడా లేటు శ్రీపాదరావు గారి తనయునిగా రాగ్యానాయక్ గారి కుటుంబ సభ్యులు ఏ విధంగా బాధపడుతున్నారో అర్థం చేసుకోగలను. శోకార్తులైన హృదయాలతో, we are all sharing their grief and concern. I would like to sincerely thank the Hon'ble Chief Minister for deeply expressing his anguish and grief and also announcing an aid package to the poor family of late Sri Ragya Naik. Our leader Sri Rajasekhar Reddy Garu had initiated this idea, cutting across political lines and angles, and the Hon'ble Chief Minister had favourably responded to the same. ఒక చిన్న విషయం. ఒక గిరిజన కుటుంబానికి, ఒక వెనుకబడిన కుటుంబానికి చెందిన వ్యక్తి ఒక నాయకునిగా ఈ సమాజంలో పైకి రావాలంటే ఎంత కష్టం? ఈ రోజు పాలిటిక్సులో ప్రత్యేకంగా వెనుక బడిన తరగతులకు, దళితులకు చెందిన నాయకులు ముందుకు వచ్చి ఒక స్థాయికి రావాలంటే ఎంతకష్టతరమైన విషయం? ఒక పబ్లిక్ రిప్రజెంటేటివ్‌గా రాజకీయ నాయకునిగా గుర్తింపు వచ్చి, పొలిటికల్ హై రార్కీలో ఒక స్థాయికి రావడం చాలా కష్టతరమైన విషయం . రెండు జనరేషన్సు కష్టపడితే గాని ఈ స్థాయికి రావడం కష్టం. I appeal to all the Members to raise in one voice, through this House, to the extremists, to shun violence and come into the mainstream. Madam, this is democracy and violence would never be an answer to all our problems. ఇప్పటివరకూ ప్రాణాలు కోల్పోయిన శాసనసభ్యులు పురుషోత్తమరావు గారు, వెంకట్రావు గారు, మాధవరెడ్డి గారు, మా తండ్రి శ్రీపాదరావు గారు చాలా పాపులర్ లీడర్సు. ఇలా వీరిని కోల్పోవడం వల్ల ప్రజాస్వామ్యానికి నష్టమే తప్ప, ఇతరులకు నష్టం లేదు. ఈ విధంగా ఆలోచించాలి. మరొకసారి జనజీవనస్రవంతి లోకి కలవడానికి వారు రావాలని, ఈ విధంగా ఆలోచించాలని కోరుతున్నాను. అన్ని పార్టీల తరపున, ప్రతిపక్షాలు గౌ. రాజశేఖరరెడ్డి గారు, గౌ.ముఖ్యమంత్రి గారు మనస్ఫూర్తిగా స్పందించారు. మన మధ్యలో నిన్నటి వరకూ ఉన్న రాగ్యానాయక్ గారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ... I would like to say that we as a whole, cherish his ideals, his dreams and we hope to carry on his tradition of serving the downtrodden.

Madam Speaker, I once again thank you for giving me this opportunity.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) :- అధ్యక్షా, ఈరోజు జరిగిన సంఘటన రాష్ట్ర శాసనసభనే కాకుండా రాష్ట్రం మొత్తాన్ని కుంగదీసిన సంఘటన. రాగ్యానాయక్ గారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో, ముఖ్యంగా ఈ తెలంగాణా ప్రాంతంలో జరుగుతున్న ఈ హింస, ప్రతి హింస అనే ఈ రెండు కోణాల్లో ఆలోచించాలి. కొద్ది మంది మాట్లాడుతూ, అన్యథా భావించవద్దు, వర్గ శత్రువుల నిర్మూలన అనే ఆలోచనతో మాట్లాడుతున్నారు. హింస ఎవరి పట్ల జరిగినా, ఎవరు భరించినా, రాజ్యాంగబద్ధంగా అది తప్పు అని భావించాలి. దీనిని అందరూ ఖండించాల్సిన అవసరం ఉంది. ఎవరి ప్రాణం అని కాదు. అందరి ప్రాణాలూ ఒకటే. అందరు ప్రజా ప్రతినిధులూ ప్రజల మన్నన పొందే ఈ రాష్ట్ర శాసనసభకు వచ్చాము. ప్రజల విశ్వాసం ఉంటేనే ఇక్కడకు వచ్చాము. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో వచ్చినవారమని గమనించాలి. తీవ్రవాదం దృష్ట్యా తెలంగాణా జిల్లాల్లో చూస్తే, శాసనసభ్యులుగా మేము ప్రభుత్వ కార్యకలాపాలు గ్రామాలలోకి తీసుకువెళ్లాలంటే, గ్రామాల లోనికి వెళ్లలేని పరిస్థితి.

అధ్యక్షా, గ్రామాలకు మేము వెళ్లాలంటే, ఎన్నో ఇబ్బందులున్నాయి. బస్సులలోనే వెళ్లాలి. ఇంకో రకంగా వెళ్లే స్తోమతు ఉండదు. అసలు తీవ్రవాదుల విధానం ఏమిటి? ఆలోచించాలి. ప్రభుత్వం, ప్రధాన రాజకీయ పక్షం ఉన్నాయి. అందరూ కలిసి ఈ తీవ్రవాదం సమస్య, ఏమిటి, దీనిని ఎలా పరిష్కరించాలి, దీనికి అంతం ఎప్పుడు అనేది ఆలోచన చేయాలి. గత 30 సంవత్సరాలుగా కొనసాగుతోంది ఈ సమస్య. ఒకటి రెండు సంవత్సరాలలో అయిపోయేది కాదు. ఎంతో ఆవేదనతో చెబుతున్నాను. ఈ హింస, ప్రతి హింసల వల్ల అనేక వందల మంది చనిపోతున్నారు. దీనికి ఏ విధంగా పరిష్కారం దొరుకుతుంది? ఏ విధంగా చేసుకోవాలి? మేధావులు ముందుకు రండి.

ప్రజల విశ్వాసం పొందిన ప్రజాప్రతినిధులను చంపడం వారు మానుకోవాలి. ఇదే తీవ్రవాదం అనుకుంటే అది సరైనది కాదని అది గమనించాలని తీవ్రవాదులను మీ ద్వారా కోరుతున్నాను. ప్రజాప్రతినిధులను చంపి, వారిని అంతం చేయాలని, అపుడే విప్లవం వస్తుందని అనుకుంటే అది జరిగేపని కాదు. తెలంగాణా ప్రాంతంలో ఉన్న శాసనసభ్యులకు భద్రత కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. గ్రామాలకు పోవాలన్నా, ప్రభుత్వ కార్యక్రమాలు చెప్పాలన్నా, ఈ తీవ్రవాదుల సమస్యల వల్ల వారు వెళ్లలేకపోతున్నారు. ఈ పరిస్థితులను గమనించి, ఈనాడు జరుగుతున్న సంఘటనలు రేపు జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం, బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

కొందరు రాగ్యానాయక్ పోలీసులకు చెప్పి వెళ్లలేదని చెబుతున్నారు. ఒక విషయం చెబుతున్నాను. ఇది కంప్లయింట్ కాదు. నేను, శ్రీధర్‌బాబుగారు భూపాలపల్లిలో ఒక కార్యక్రమానికి వెళ్లాము. పోలీసులకు కూడా చెప్పాము. ప్రైవేటు ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వెడుతున్నామని. కాని అక్కడ ఒక ఎస్ఐ గాని, సిఐ గాని లేరు. నేను కాదనడం లేదు, పోలీసు ఆఫీసర్సు కష్టపడి, ప్రాణాలకు తెగించి పని చేస్తున్నారు.
ఉ 11 50

శాసనసభ్యులు వస్తున్నప్పుడు భద్రత ఏర్పాట్లు చేసుకోవలసిన అధికారులు ఏమాత్రం చేసుకోలేని పరిస్థితిలో ఏ మయినా జరిగితే తీవ్రమైన పరిణామం ఉంటుంది కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆదేశాలు ఇవ్వాలి . తెలంగాణా ప్రాంత శాసనసభ్యులు ఎక్కడకు వెళితే అక్కడ భద్రతాచర్యలు తప్పకుండా తీసుకోవాలని కోరుతున్నాను . తీవ్రవాదంపై ముఖ్యమంత్రిగారు, రాజశేఖర రెడ్డిగారు స్పందించి మా తెలంగాణా ప్రాంతానికి రావాలి . అక్కడ తీవ్రవాదం జరుగుతున్న తీరును పరిశీలించాలి . ఈ విషయంలో అందరి సూచనలు తీసుకోండి, మేధావులను పిలవండి వారితో కూడా చర్చించండి . అందరూ స్వేచ్ఛగా బ్రతకడానికి అందరం కలిసి తిరిగి అసెంబ్లీకి వచ్చే వాతావరణం కల్పించాలని ఇరుపక్షాలను

కోరుకుంటూ రాగ్యానాయక్‌గారి కుటుంబానికి నా సానుభూతిని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : మేడమ్ స్పీకర్, ఇంతకుముందు ప్రతిపక్షనాయకులు రాజశేఖర రెడ్డిగారు ఇలాంటి సందర్భాలలో ఎవరూ చనిపోయినా పోటీ పెట్టకుండా ఉంటే బాగుంటుందని చెప్పడం జరిగింది . తీవ్రవాదులు కావాలని ప్రజా ప్రతినిధులను చంపితే, ఆ ఫ్యామిలీ మెంబర్ అక్కడ కంటెస్ట్ చేస్తుంటే, అక్కడ టిడిపి పోటీకి నిలబడకుండా సహకరిస్తుంది . ఇది రైట్ సిగ్నల్ . దీనిని మేము కూడా సమర్థిస్తూ, ప్రతిపక్ష నాయకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను . సర్పంచి నుండి ఆ ఎలక్టెడ్ పోస్టులకు ఇదేవిధానం వర్తిస్తుంది . అదేవిధంగా ప్రతిపక్షనాయకులు, మిగిలినవాళ్లు మాట్లాడినప్పుడు చాలామంది నుండి కంప్లయింట్ వచ్చింది . మీరు గన్‌మ్యాన్‌లను ఇస్తున్నారు . మేము పోలేకపోతున్నాము . పక్కన గన్‌మ్యాన్‌ను తీసుకుని వెళ్లాలంటే సమస్య వస్తున్నది . వెహికిల్ కావాలంటే ఇద్దరు ముగ్గురు కార్యకర్తలు పక్కన ఉన్నప్పుడు గన్‌మ్యాన్‌లను వెంట తీసుకుని వెళ్లడం ఇబ్బంది అవుతున్నదని అంటున్నారు . ఇది ఒక కారణం కావచ్చు . ఒకసారి మనలను ఏమి చేస్తారు అనే కారణం కావచ్చు . ఇది ఏదో ఒక ప్రాంతం అని కాకుండా అన్ని ప్రాంతాలకు రామకృష్ణా రెడ్డిగారు చెప్పినట్లు ఒక ప్రాంతం కాకుండా ఉంది . కాబట్టి ఎడిషనల్‌గా అందరు ఎంఎల్ఏ లకు కారు పెట్టుకోడానికి ఎంత ఖర్చవు తుందో అది ప్రభుత్వం భరిస్తుంది అని తెలియజేస్తున్నాను . ఇది జనవరి 1 వ తేది నూతన సంవత్సరం నుండి కారు ఖర్చు ఎంతయితే అంత భరిస్తామని తెలియజేస్తున్నాను . దీనివలన కొంత జాగ్రత్త తీసుకోడానికి అవకాశం ఉంటుంది .

ఈరోజు అక్కడ కు వెళుతున్నాము . గోవర్ధన రెడ్డిగారు మిగిలిన సభ్యులు మాట్లాడుతూ వారిని గుర్తు పెట్టుకునే విధంగా ఏదయినా చేస్తే బాగుంటుంది అని చెప్పారు . దేవరకొండలో వారి విగ్రహాన్ని పెట్టి వారిపేరు చిరస్థాయిగా ఉండేవిధంగా చేస్తే బాగుంటుంది . మీరు కూడా ఆలోచించండి . మిర్యాలగూడెం వెళ్లినపుడు వారితో సంప్రదించి అది కూడా చేస్తానని తెలియజేస్తున్నాను . దిండి ప్రాజెక్టుకు బ్రిడ్జి కావాలని రాములుగారు చెప్పారు . అది కూడా శాంక్షన్ చేసి ఇమీడియట్‌గా కట్టిస్తాము . దీనిని గురించి నాకు సరిగా అవగాహన లేదుగానీ ఇది పెద్దది అయితే వారి పేరు పెట్టడానికి సుముఖంగా ఉన్నాము . డబ్బులు వారే ఖర్చు పెట్టిస్తున్నారు కాబట్టి వారి స్ఫూర్తితో చేస్తున్నాము కాబట్టి అది కూడా చేస్తాము . ఈ రోజు చాలామంది సభ్యులు మాట్లాడారు . ఇంద్రసేనా రెడ్డిగారు ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడారు . ఇంటెలిజెన్స్ కొంతవరకే సమాచారం వస్తుంది తప్ప పూర్తిగా రావడంలేదు . ఈరోజు జరిగిన సం ఘటన చూస్తే రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ – వంశీకృష్ణ అనే మా క్యాండిడేట్ ఫోన్ చేశారు . డెడ్‌బాడీ తేవాలంటే పోలీసులు ఆలోచిస్తున్నారు . స్పాట్ ఇక్కడకు 45 కిలోమీటర్ల దూరంలో ఉంది . ఇందులో 10, 15 కిలోమీటర్లు కచ్చారోడ్డు ఉంది పోవాలంటే ఎక్కడయినా ట్రాప్ చేస్తారని ఆలోచిస్తున్నారని చెబితే వెంటనే వెళ్లాలని చెప్పాను . అన్ని ప్రాంతాలలో ఇటువంటి సమస్యలు ఉన్నాయి, మనం ప్రికాషన్స్ తీసుకోవలసిన అవసరం ఉందని గౌరవ శాసనసభ్యులను కోరుతున్నాను . ఈరోజు సంఘటన చూచిన తరువాత వారికి టార్గెట్‌గానీ, టార్గెట్ కాలేదని గాని లేదు . హిట్ లిస్ట్ ఇవన్నీ లేవు . ఇప్పుడు మనం మంథని ఎంఎల్ఏ మాట్లాడారు, శ్రీపాద రావుగారికి చాలా నమ్మకం, నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అని, అజాతశత్రువునని ధైర్యంగా పోయి వస్తుండే ఆయనను చంపారు . పురుషోత్తమ రావుగారు కూడా ప్రజాదర్బారు పెట్టుకుని నన్ను ఎవరూ ఏమీ చేయలేరని అనేవారు, ఎప్పుడు ఈ ఇస్యూ వచ్చినా, సోషియో ఎకనామిక్ కండిషన్ గురించి చెప్పారు తప్ప ఎప్పుడూ ఖండించిన పాపాన పోలేదు . ప్రజల విన్నపాలు వింటుంటే వచ్చి చంపివేశారు . వారికి కావలసింది సెన్సేషన్ తప్ప మరొకటి కాదు . మోడ్ ఆఫ్ ఆపరేషన్ చూస్తే ఒకే గన్‌మ్యాన్ ఉన్నారు కాబట్టి ఇమీడియట్‌గా అయనను చంపారు . మాధవరెడ్డిగారి కారు గుర్తు పెట్టుకుని ఎప్పుడో రోడ్ మీద పెట్టుకున్న మైన్ బ్లాస్ట్ చేసి ఆయనను చంపారు . డిఫరెంట్ పర్సన్స్‌ను ఏ విధంగా చంపుతున్నారో మనం చూస్తున్నాము . ఇంతకుముందు హోంమంత్రిగారు రిక్వెస్ట్ చేశారు, నేను

మిమ్ములను అందరినీ కోరుతున్నాను . బయటకు వెళ్లేప్పుడు మినిమం ప్రికాషన్స్ తీసుకుని, గన్‌మ్యాన్‌ను పెట్టుకోవాలని కోరుతున్నాను . ఈరోజు శ్రీహరిగారు ఒక మాట చెప్పారు . ఆరోజు ఎన్ టి రామారావుగారి హయాంలో జరిగినవి చెప్పారు . జనార్ధన రెడ్డిగారు బ్యాన్ పెట్టారు . ఇది చరిత్ర . ఎవరూ మార్చలేరు . చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్యాన్ లిఫ్ట్ చేశారు . దానిపై అపవాదు వచ్చింది . ఫ్రీగా వదిలిపెట్టారు కాబట్టి బలపడ్డారు . తిరిగి జనార్ధన రెడ్డిగారు బ్యాన్ పెట్టారు . కొంచెం కంట్రోల్ అయింది . మళ్లీ ఎన్ టి రామారావుగారు వచ్చిన తరువాత ఇది చర్చకు రావడం, శ్రీహరిగారు లాంటి కొంతమంది ఆరోజు ముఖ్యమంత్రిగారితో చెప్పారు . బ్యాన్ తీసివేయండి వారు జనజీవన స్రవంతిలో కి వస్తారు అని చెప్పడంతో మళ్లీ ఎన్‌టి రామారావుగారు బ్యాన్ లిఫ్ట్ చేశారు . ఆ విధంగా చేసిన తరువాత బాగా డబ్బులు ఫ్రీగా దొరుకుతుంటే క్యాడర్ బిల్డప్ చేశారు . మళ్లీ నేను బ్యాన్ పెట్టవలసిన పరిస్థితి వచ్చింది . ఏ పార్టీ వారు మాట్లాడినా గాని చాలా సజెషన్స్ వచ్చాయి . హైలెవెల్ కమిటీ వేసి డిస్కస్ చేద్దామని అన్నారు . ఈ సమస్య పరిష్కారం చేయడానికి ఏ విధంగా ముందుకు పోవాలో చాలామంది చెప్పారు . రాంగ్ సిగ్నల్స్ పోకుండా అందరం కలిసి తీవ్రవాద సమస్య అరికట్టవలసిన అవసరం ఉంది . ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే మనమంతా ఏకం కావలసిన అవసరం ఉంది . అందుకనే మొన్న కూడా హోంమినిస్టరు గారు చెప్పినట్లు చర్చకు పిలుద్దామంటే ఒప్పుకోవడం జరిగింది . కావాలంటే అన్నిపార్టీలు మాట్లాడుకుని, వారి సిద్ధాంతాలు , ఆలోచనలు ఏమిటి ? ఏ విధంగా చేస్తే రాష్ట్రంలో హింస కంట్రోల్ చేయగలుగుతామో ఆలోచించాలి . ఆర్మూర్ ఎంఎల్ఏ చాలా స్పష్టంగాచెప్పారు . టిడిపి, కాంగ్రెస్, బిజెపి మిగిలిన అన్నిపార్టీలు ఈరోజు వాళ్ల వలన నష్టపోయిన వ్యక్తులు చాలామంది ఉన్నారు . కొంతమందిపై ఫిజికల్ అసాల్ట్ జరిగింది . మొన్న అరిగెల నాగేశ్వర రావు అని మా ఆదిలాబాద్ జిల్లా పార్టీ ప్రెసెడెంట్ ఆయన ఇంట్లో ఉంటే సర్వెంట్ అడ్డంపోతే ఆయనను చంపి తిరిగి ఇతనిపై కాల్పులు జరిపితే స్పృ హ తప్పితే హైదరాబాదుకు చేర్చారు . మొన్న నా దగ్గరకు వచ్చి ఒక పాకెట్‌లోని పెద్ద బుల్లెట్ చూపించి నిన్న తసివేశారు . ఇంకా బాడీలో రెండు మూడు ఉన్నాయి . అంటే ఒక భయం కలుగుతుంది . ఇంకా కొంతమంది నా మీద చేసిన కాల్పులలో మూడు నాలుగు బుల్లెట్లు తీశారు, ఇంకా రెండు మూడు ఉన్నాయని ఈ విధంగా చాలామంది బాధపడుతున్నారు అని మీకు తెలియజేస్తున్నాను . మ.12.00

కాబట్టి మనమందరమూ ఏ విధంగా చేయాలనేది ఆలోచించుకోవాలి. అవసరమైతే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టుకుని డిస్కస్ చేద్దాము. ఒకటి మాత్రం గుర్తు పెట్టుకోవాలి. మనం అందరమూ క్షణికం. నిన్న జరిగిన సంఘటనను చూస్తే, నిన్నటి వరకు మన మధ్య వున్న రాగ్యనాయక్ గారు ఈనాడు మన మధ్య లేరు. శాస్వతంగా ఆంధ్ర రాష్ట్రంలో శాంతిని, భద్రతను ఏ విధంగా నెలకొల్పాలి అనేది ఆలోచించుకుని మనం అందరమూ ముందుకు వెళ్లాలి. అటువంటి పరిణామాల కోసం, ఒక మంచి వాతావరణంలో మాట్లాడుకుందాము. ఈ సమస్య మీద క్షుణ్ణంగా చర్చించి అటువంటి వాతావరణాన్ని నెలకొల్పేందుకు సహకరించవలసిందిగా మరొక్క సారి గౌరవ సభ్యులందరినీ కోరుకొంటున్నాను.

ఈ హౌజ్‌లో ఈ రోజు జరిగిన చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులు ప్రతి ఒక్కరినీ నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. మీ అందరి అనుభవాలను చెప్పగలిగారు. ఇది మనకు ఒక డైరక్షన్ అవుతుంది. ఈ డైరక్షన్‌లో మనం అందరమూ ముందుకు పోదామని తెలియజేసుకుంటూ, శోకార్తులైన రాగ్యనాయక్ గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసుకుంటూ, రాగ్యనాయక్ గారి ఆత్మకు శాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్ ః '' ఆంధ్ర ప్రదేశ్ శాసన సభా సభ్యులు శ్రీ డి.రాగ్యా నాయక్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

1950 ఏప్రిల్ 4వ తేదీన నల్గొండ జిల్లా కొండ్రోపల గ్రామంలో శ్రీ రాగ్యానాయక్ గారు జన్మించారు.

శ్రీ డి.రాగ్యానాయక్ గారు 1999లో జరిగిన సాధారణ ఎన్నికలలో నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజక వర్గం నుండి మొట్టమొదటి సారిగా శాసన సభ్యునిగా ఎన్నుకయ్యారు. ఆయనకు క్రీడల పట్ల ఆసక్తి వుండేది. ఆయన వృత్తి రీత్యా వ్యవసాయ దారులు. షెడ్యూల్డు జాతులు, ఇతర వెనుకబడిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అవిరళ కృషి చేసారు. ప్రజాహిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు.

ఒక సర్పంచుగా, సమితి అధ్యక్షులుగా, సింగిల్ విండో ఛైర్మన్‌గా, నల్గొండ జిల్లా సహకార బ్యాంకు డైరక్టరుగా, దేవరకొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా అనేక పదవులను నిర్వహించారు.

ఆయన ఏ పదవిలో వున్నా గిరిజనులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారు. వారి సమస్యల పరిష్కారం కోసం శాసన సభ్యునిగా ఎనలేని సేవ చేసారు.

అట్టడుగు స్థాయి నుండి శాసన సభ్యునిగా ఎదిగిన శ్రీ రాగ్యానాయక్ గారిని 2001 డిసెంబర్ 29న మహబూబ్‌నగర్ జిల్లా మద్దిమడుగు గ్రామంలో నక్సలైట్లు దారుణంగా బలిగొన్నారు.

తీవ్రవాదుల అమానుష చర్యకు బలైన శ్రీ డి.రాగ్యానాయక్ గారికి భార్య, ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నాయ.

వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తున్నాను. రెండు నిమిషాలు మౌనం పాటించాల్సిందిగా సభ్యులను కోరుచున్నాను.

Now the question is:

"That this House places on record its deep sense of sorrow on the demise of Sri D.Raghya Naik, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

[Pause]

The motion was adopted *nem con* all members standing

## ప్రకటన

## ఉపసభపతి ఎన్నిక గురించి

**MADAM SPEAKER:** I am to announce to the House that under Rule 8 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the election of the Deputy Speaker will be held at 11.00 a.m., on Monday, the 31st December, 2001.

The nomination paper for the election of Deputy Speaker shall be delivered to the Secretary at any time before 5.00 p.m., today the 30th December, 2001 either by the Proposer or by the Candidate nominated. The nomination papers are available with the Secretary, Legislature.

Now, the House is adjourned to meet again at 8.30 a.m., tomorrow the 31st December, 2001.

(Then the House adjourned at 12.04 p.m., to meet again at 8.30 a.m., Monday, the 31st December, 2001.)

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : మేడమ్ స్పీకర్, ఇంతకుముందు ప్రతిపక్షనాయకులు రాజశేఖర రెడ్డిగారు ఇలాంటి సందర్భాలలో ఎవరూ చనిపోయినా పోటీ పెట్టకుండా ఉంటే బాగుంటుందని చెప్పడం జరిగింది . తీవ్రవాదులు కావాలని ప్రజా ప్రతినిధులను చంపితే, ఆ ఫ్యామిలీ మెంబర్ అక్కడ కంటెస్ట్ చేస్తుంటే, అక్కడ టిడిపి పోటీకి నిలబడకుండా సహకరిస్తుంది . ఇది రైట్ సిగ్నల్ . దీనిని మేము కూడా సమర్థిస్తూ, ప్రతిపక్ష నాయకులను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను . సర్పంచి నుండి ఆ ఎలక్టెడ్ పోస్టులకు ఇదేవిధానం వర్తిస్తుంది . అదేవిధంగా ప్రతిపక్షనాయకులు, మిగిలినవాళ్లు మాట్లాడినప్పుడు చాలామంది నుండి కంప్లయింట్ వచ్చింది . మీరు గన్‌మ్యాన్‌లను ఇస్తున్నారు . మేము పోలేకపోతున్నాము . పక్కన గన్‌మ్యాన్‌ను తీసుకుని వెళ్లాలంటే సమస్య వస్తున్నది . వెహికిల్ కావాలంటే ఇద్దరు ముగ్గురు కార్యకర్తలు పక్కన ఉన్నప్పుడు గన్‌మ్యాన్‌లను వెంట తీసుకుని వెళ్లడం ఇబ్బంది అవుతున్నదని అంటున్నారు . ఇది ఒక కారణం కావచ్చు .

ఒకసారి మనలను ఏమి చేస్తారు అనే కారణం కావచ్చు . ఇది ఏదో ఒక ప్రాంతం అని కాకుండా అన్ని ప్రాంతాలకు రామకృష్ణారెడ్డిగారు చెప్పినట్లు ఒక ప్రాంతం కాకుండా ఉంది . కాబట్టి ఎడిషనల్‌గా అందరు ఎంఎల్ఏ లకు కారు పెట్టుకోడానికి ఎంత ఖర్చవుతుందో అది ప్రభుత్వం భరిస్తుంది అని తెలియజేస్తున్నాను . ఇది జనవరి 1 వ తేది నూతన సంవత్సరం నుండి కారు ఖర్చు ఎంతయితే అంత భరిస్తామని తెలియజేస్తున్నాను . దీనివలన కొంత జాగ్రత్త తీసుకోడానికి అవకాశం ఉంటుంది .

ఈరోజు అక్కడ కు వెళుతున్నాము . గోవర్ధన రెడ్డిగారు మిగిలిన సభ్యులు మాట్లాడుతూ వారిని గుర్తు పెట్టుకునే విధంగా ఏదయినా చేస్తే బాగుంటుంది అని చెప్పారు . దేవరకొండలో వారి విగ్రహాన్ని పెట్టి వారిపేరు చిరస్థాయిగా ఉండేవిధంగా చేస్తే బాగుంటుంది . మీరు కూడా ఆలోచించండి . మిర్యాలగూడెం వెళ్లినపుడు వారితో సంప్రదించి అది కూడా చేస్తానని తెలియజేస్తున్నాను . దిండి ప్రాజెక్టుకు బ్రిడ్జి కావాలని రాములుగారు చెప్పారు . అది కూడా శాంక్షన్ చేసి ఇమీడియట్‌గా కట్టిస్తాము . దీనిని గురించి నాకు సరిగా అవగాహన లేదుగానీ ఇది పెద్దది అయితే వారి పేరు పెట్టడానికి సుముఖంగా ఉన్నాము . డబ్బులు వారే ఖర్చు పెట్టిస్తున్నారు కాబట్టి వారి స్ఫూర్తితో చేస్తున్నాము కాబట్టి అది కూడా చేస్తాము . ఈ రోజు చాలామంది సభ్యులు మాట్లాడారు . ఇంద్రసేనా రెడ్డిగారు ఇంటెలిజెన్స్ గురించి మాట్లాడారు . ఇంటెలిజెన్స్ కొంతవరకే సమాచారం వస్తుంది తప్ప పూర్తిగా రావడంలేదు . ఈరోజు జరిగిన సం ఘటన చూస్తే రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ – వంశీకృష్ణ అనే మా క్యాండిడేట్ ఫోన్ చేశారు . డెడ్‌బాడీ తేవాలంటే పోలీసులు ఆలోచిస్తున్నారు . స్పాట్ ఇక్కడకు 45 కిలోమీటర్ల దూరంలో ఉంది . ఇందులో 10, 15 కిలోమీటర్లు కచ్చారోడ్డు ఉంది పోవాలంటే ఎక్కడయినా ట్రాప్ చేస్తారని ఆలోచిస్తున్నారని చెబితే వెంటనే వెళ్లాలని చెప్పాను . అన్ని ప్రాంతాలలో ఇటువంటి సమస్యలు ఉన్నాయి, మనం ప్రికాషన్స్ తీసుకోవలసిన అవసరం ఉందని గౌరవ శాసనసభ్యులను కోరుతున్నాను . ఈరోజు సంఘటన చూచిన తరువాత వారికి టార్గెట్‌గానీ, టార్గెట్ కాలేదని గాని లేదు . హిట్ లిస్ట్ ఇవన్నీ లేవు . ఇప్పుడు మనం మంథని ఎంఎల్ఏ మాట్లాడారు, శ్రీపాద రావుగారికి చాలా నమ్మకం, నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అని, అజాతశత్రువునని ధైర్యంగా పోయి వస్తుండే ఆయనను చంపారు . పురుషోత్తమ రావుగారు కూడా ప్రజాదర్బారు పెట్టుకుని నన్ను ఎవరూ ఏమీ చేయలేరని అనేవారు, ఎప్పుడు ఈ ఇష్యూ వచ్చినా, సోషియో ఎకనామిక్ కండిషన్ గురించి చెప్పారు తప్ప ఎప్పుడూ ఖండించిన పాపాన పోలేదు . ప్రజల విన్నపాలు వింటుంటే వచ్చి చంపివేశారు . వారికి కావలసింది సెన్సేషన్ తప్ప మరొకటి కాదు . మోడ్ ఆఫ్ ఆపరేషన్ చూస్తే ఒకే గన్‌మ్యాన్ ఉన్నారు కాబట్టి ఇమీడియట్‌గా అయనను చంపారు . మాధవరెడ్డిగారి కారు గుర్తు పెట్టుకుని ఎప్పుడో రోడ్ మీద పెట్టుకున్న మైన్ బ్లాస్ట్ చేసి ఆయనను చంపారు . డిఫరెంట్ పర్సన్స్‌ను ఏ విధంగా చంపుతున్నారో మనం చూస్తున్నాము . ఇంతకుముందు హోంమంత్రిగారు రిక్వెస్ట్ చేశారు, నేను మిమ్ములను అందరినీ కోరుతున్నాను . బయటకు వెళ్లేప్పుడు మినిమం ప్రికాషన్స్ తీసుకుని, గన్‌మ్యాన్‌ను పెట్టుకోవాలని కోరుతున్నాను . ఈరోజు శ్రీహరిగారు ఒక మాట చెప్పారు . ఆరోజు ఎన్ టి రామారావుగారి హయాంలో జరిగినవి చెప్పారు . జనార్ధన రెడ్డిగారు బ్యాన్ పెట్టారు . ఇది చరిత్ర . ఎవరూ మార్చలేరు . చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్యాన్ లిఫ్ట్ చేశారు . దానిపై అపవాదు వచ్చింది . ఫ్రీగా వదిలిపెట్టారు కాబట్టి బలపడ్డారు . తిరిగి జనార్ధన రెడ్డిగారు బ్యాన్ పెట్టారు . కొంచెం కంట్రోల్ అయింది . మళ్లీ ఎన్ టి రామారావుగారు వచ్చిన తరువాత ఇది చర్చకు రావడం, శ్రీహరిగారు లాంటి కొంతమంది ఆరోజు ముఖ్యమంత్రిగారితో చెప్పారు . బ్యాన్ తీసివేయండి వారు జనజీవన స్రవంతిలో కి వస్తారు అని చెప్పడంతో మళ్లీ ఎన్‌టి రామారావుగారు బ్యాన్ లిఫ్ట్ చేశారు . ఆ విధంగా చేసిన తరువాత బాగా డబ్బులు ఫ్రీగా దొరుకుతుంటే క్యాడర్ బిల్డప్ చేశారు . మళ్లీ నేను బ్యాన్ పెట్టవలసిన పరిస్థితి వచ్చింది . ఏ పార్టీ వారు మాట్లాడినా గాని చాలా సజెషన్స్ వచ్చాయి . హైలెవెల్ కమిటీ వేసి డిస్కస్ చేద్దామని అన్నారు . ఈ సమస్య పరిష్కారం చేయడానికి ఏ విధంగా ముందుకు పోవాలో చాలామంది చెప్పారు . రాంగ్ సిగ్నల్స్ పోకుండా అందరం కలిసి తీవ్రవాద సమస్య అరికట్టవలసిన అవసరం ఉంది . ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే మనమంతా ఏకం కావలసిన అవసరం ఉంది .

అందుకనే మొన్న కూడా హోంమినిస్టరు గారు చెప్పినట్లు చర్చకు పిలుద్దామంటే ఒప్పుకోవడం జరిగింది . కావాలంటే అన్నిపార్టీలు మాట్లాడుకుని, వారి సిద్ధాంతాలు , ఆలోచనలు ఏమిటి ? ఏ విధంగా చేస్తే రాష్ట్రంలో హింస కంట్రోల్ చేయగలుగుతామో ఆలోచించాలి . ఆర్మూర్ ఎంఎల్ఏ చాలా స్పష్టంగాచెప్పారు . టిడిపి, కాంగ్రెస్, బిజెపి మిగిలిన అన్నిపార్టీలు ఈరోజు వాళ్ల వలన నష్టపోయిన వ్యక్తులు చాలామంది ఉన్నారు . కొంతమందిపై ఫిజికల్ అసాల్ట్ జరిగింది . మొన్న అరిగెల నాగేశ్వర రావు అని మా ఆదిలాబాద్ జిల్లా పార్టీ ప్రెసిడెంట్ ఆయన ఇంట్లో ఉంటే సర్వెంట్ అడ్డంపోతే ఆయనను చంపి తిరిగి ఇతనిపై కాల్పులు జరిపితే స్పృహ తప్పితే హైదరాబాదుకు చేర్చారు . మొన్న నా దగ్గరకు వచ్చి ఒక పాకెట్‌లోని పెద్ద బుల్లెట్ చూపించి నిన్న తసివేశారు . ఇంకా బాడీలో రెండు మూడు ఉన్నాయి . అంటే ఒక భయం కలుగుతుంది . ఇంకా కొంతమంది నా మీద చేసిన కాల్పులలో మూడు నాలుగు బుల్లెట్లు తీశారు, ఇంకా రెండు మూడు ఉన్నాయని ఈ విధంగా చాలామంది బాధపడుతున్నారు అని మీకు తెలియజేస్తున్నాను . మ.12.00

కాబట్టి మనమందరమూ ఏ విధంగా చేయాలనేది ఆలోచించుకోవాలి. అవసరమైతే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టుకుని డిస్కస్ చేద్దాము. ఒకటి మాత్రం గుర్తు పెట్టుకోవాలి. మనం అందరమూ క్షణికం. నిన్న జరిగిన సంఘటనను చూస్తే, నిన్నటి వరకు మన మధ్య వున్న రాగ్యానాయక్ గారు ఈనాడు మన మధ్య లేరు. శాశ్వతంగా ఆంధ్ర రాష్ట్రంలో శాంతిని, భద్రతను ఏ విధంగా నెలకొల్పాలి అనేది ఆలోచించుకుని మనం అందరమూ ముందుకు వెళ్లాలి. అటువంటి పరిణామాల కోసం, ఒక మంచి వాతావరణంలో మాట్లాడుకుందాము. ఈ సమస్య మీద క్షుణ్ణంగా చర్చించి అటువంటి వాతావరణాన్ని నెలకొల్పేందుకు సహకరించవలసిందిగా మరొక్క సారి గౌరవ సభ్యులందరినీ కోరుకొంటున్నాను.

ఈ హౌజ్‌లో ఈ రోజు జరిగిన చర్చలో పాల్గొన్న గౌరవ సభ్యులు ప్రతి ఒక్కరినీ నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మీ అందరి అనుభవాలను చెప్పగలిగారు. ఇది మనకు ఒక డైరక్షన్ అవుతుంది. ఈ డైరక్షన్‌లో మనం అందరమూ ముందుకు పోదామని తెలియజేసుకుంటూ, శోకార్తులైన రాగ్యానాయక్ గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేసుకుంటూ, రాగ్యానాయక్ గారి ఆత్మకు శాంతిని చేకూర్చమని భగవంతుని ప్రార్థిస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్ : '' ఆంధ్ర ప్రదేశ్ శాసన సభా సభ్యులు శ్రీ డి.రాగ్యా నాయక్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది''.

1950 ఏప్రిల్ 4వ తేదీన నల్గొండ జిల్లా కొండ్రోపల గ్రామంలో శ్రీ రాగ్యానాయక్ గారు జన్మించారు.

శ్రీ డి.రాగ్యానాయక్ గారు 1999లో జరిగిన సాధారణ ఎన్నికలలో నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజక వర్గం నుండి మొట్టమొదటి సారిగా శాసన సభ్యునిగా ఎన్నకయ్యారు. ఆయనకు క్రీడల పట్ల ఆసక్తి వుండేది. ఆయన వృత్తి రీత్యా వ్యవసాయ దారులు. షెడ్యూల్డు జాతులు, ఇతర వెనుకబడిన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అవిరళ కృషి చేసారు. ప్రజాహిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు.

ఒక సర్పంచుగా, సమితి అధ్యక్షులుగా, సింగిల్ విండో ఛైర్మన్‌గా, నల్గొండ జిల్లా సహకార బ్యాంకు డైరక్టరుగా, దేవరకొండ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా అనేక పదవులను నిర్వహించారు.

ఆయన ఏ పదవిలో వున్నా గిరిజనులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారు. వారి సమస్యల పరిష్కారం కోసం శాసన సభ్యునిగా ఎనలేని సేవ చేసారు.

అట్టడుగు స్థాయి నుండి శాసన సభ్యునిగా ఎదిగిన శ్రీ రాగ్యానాయక్ గారిని 2001 డిసెంబర్ 29న మహబూబ్‌నగర్ జిల్లా మద్దిమడుగు గ్రామంలో నక్సలైట్లు దారుణంగా బలిగొన్నారు.

తీవ్రవాదుల అమానుష చర్యకు బలైన శ్రీ డి.రాగ్యానాయక్ గారికి భార్య, ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నాయ.

వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని మనసారా ప్రార్థిస్తున్నాను. రెండు నిమిషాలు మౌనం పాటించాల్సిందిగా సభ్యులను కోరుచున్నాను.

Now the question is:

"That this House places on record its deep sense of sorrow on the demise of Sri D.Raghya Naik, Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

[Pause]

The motion was adopted *nem con* all members standing